ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -183 | పేజీలు - 12 | వెల - 03/- | శనివారం11 అక్టోబర్ 2025




విశాఖను ముంబై తరహాలో ఐటీ హబ్‌గా తీర్చిదిద్దాలని నిర్ణయం

గూగుల్, టీసీఎస్ వంటి సంస్థల రాకతో మారనున్న విశాఖ స్వరూపం

అమరావతిలో రూ. 212 కోట్లతో రాజ్‌భవన్ నిర్మాణానికి పరిపాలన అనుమతులు

పెట్టుబడులు క్షేత్రస్థాయిలో అమలు చేయాలని మంత్రులకు సీఎం చంద్రబాబు ఆదేశం

ఉద్యోగుల డీఏ, భూ కేటాయింపుల అంశాలపై కూడా కేబినెట్‌లో చర్చ



# పెట్టుబడులకు గ్రీన్ సిగ్నల్...!

**విశాఖ ఇక మినీ ముంబై...**

**ఏపీ కేబినెట్ లో కీలక నిర్ణయాలు**

**రూ. 1.17 లక్షల కోట్ల భారీ పెట్టుబడులకు ఆమోదం!**

విజయవాడ, **అక్టోబర్, 10,(రిపబ్లిక్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక, అభివృద్ధి ప్రస్థానంలో రాష్ట్ర ప్రభుత్వం ఒక చారిత్రాత్మక ముందడుగు వేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన శుక్రవారం జరిగిన కేబినెట్ సమావేశంలో రాష్ట్రానికి రూ. 1.17 లక్షల కోట్ల విలువైన భారీ పెట్టుబడుల ప్రతిపాదనలకు ఆమోదముద్ర వేసినట్టు తెలుస్తోంది. ఈ నిర్ణయం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊతాన్ని ఇవ్వడంతో పాటు, వేలాది ఉద్యోగాల కల్పనకు మార్గం సుగమం చేస్తుందని ప్రభుత్వం విశ్వాసం వ్యక్తం చేస్తోంది. రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తీసుకున్న ఈ నిర్ణయాలు పారిశ్రామిక రంగంలో ఏపీని అగ్రస్థానంలో నిలబెడతాయని భావిస్తున్నారు.

మిగతా 2లో.

# ఆఫ్ఘనిస్థాన్‌లో ఉగ్రవాదాన్ని పూర్తిగా తుడిచిపెట్టాం

**భారత గడ్డపై నుంచి పాకిస్థాన్ కు ఆఫ్ఘనిస్థాన్ వార్నింగ్... ఇండియాపై ప్రశంసలు**

**తమ బాటలోనే నడవాలంటూ పాకిస్థాన్‌కు ఆఫ్ఘన్ మంత్రి హితవు**

**తమ ధైర్యాన్ని పరీక్షించవద్దంటూ పాకిస్థాన్‌కు గట్టి హెచ్చరిక**

భారత పర్యటనకు వచ్చిన ఆఫ్ఘనిస్థాన్ విదేశాంగ మంత్రి అమీర్ ఖాన్ ముత్తాఖీ, పొరుగు దేశం పాకిస్థాన్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తమ దేశంలో ఉగ్రవాదాన్ని పూర్తిగా తుడిచిపెట్టామని స్పష్టం చేసిన ఆయన, శాంతి స్థాపన కోసం పాకిస్థాన్ కూడా తమ మార్గాన్ని అనుసరించాలని హితవు పలికారు. అంతేకాకుండా, కాబూల్‌పై జరిగిన వైమానిక దాడుల వెనుక పాకిస్థాన్ హస్తం ఉందని సంచలన ఆరోపణలు చేశారు. ఈరోజు భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్‌తో సమావేశమైన అనంతరం ముత్తఖీ విలేకరులతో మాట్లాడారు. "గత నాలుగేళ్లలో లష్కరే తోయిబా, జైషే మహ్మద్ వంటి ఉగ్రవాద సంస్థలను ఆఫ్ఘన్ గడ్డపై

మిగతా 2లో.



# ప్రపంచంలోనే 3వ అతిపెద్ద ఫిన్ టెక్ వ్యవస్థగా భారత్

ఫిన్‌టెక్ స్టార్టప్ ల నిధుల సేకరణలో భారత్‌కు మూడో స్థానం

ఈ ఏడాది తొలి 9 నెలల్లో 1.6 బిలియన్ డాలర్ల పెట్టుబడులు

తొలి దశ స్టార్టప్‌లకు పెరిగిన నిధులు..

ఫిన్‌టెక్ పెట్టుబడులకు కేంద్రంగా నిలిచిన బెంగళూరు




2లో.

# మానసిక ఆరోగ్య సమాజాన్ని నిర్మిద్దాం..

**సమష్టి భాగస్వామ్యంతో ఆరోగ్య ఆంధ్ర దిశగా అడుగులేద్దాం**

**టెలీ మానస్ ద్వారా అత్యంత నాణ్యమైన మానసిక ఆరోగ్య సేవలు**

**మానసిక ఆరోగ్య రంగంలో ఇండ్లాస్ సేవలు ప్రశంససనీయం**

**రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్**

విజయవాడ, **అక్టోబర్, 10,(రిపబ్లిక్ న్యూస్):** మానసికంగా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి సమష్టిగా కృషిచేద్దామని.. దేశంలో ఎక్కడాలేని విధంగా కేంద్రం సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రజల మానసిక ఆరోగ్యానికి భరోసా కల్పించే వివిధ కార్యక్రమాలతో పాటు వైద్య సేవలు అందిస్తోందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్ అన్నారు. ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా

మిగతా 2లో.






# ఎద్దులతో విద్యుత్ ఉత్పత్తి...

నెల్లూరు ప్రాజెక్ట్‌పై సీఎం చంద్రబాబు ఆశ్చర్యం!

2లో.

నెల్లూరు జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటన

విశ్వసముద్ర గ్రూప్ ప్రాజెక్టులను ప్రారంభించిన సీఎం

'నందగోకులం - సేవ్ ది బుల్' కార్యక్రమానికి శ్రీకారం

నందగోకులం లైఫ్ స్కూల్‌కు ప్రారంభోత్సవం

ధాన్యం నూకలతో ఇథనాల్ ఉత్పత్తి చేసే బయో ఎనర్జీ ప్లాంట్‌కు శంకుస్థాపన

# వెనిజులా పోరాటయోధురాలు మచాడో కు నోబెల్ శాంతి పురస్కారం

నోబెల్ శాంతి బహుమతి ట్రంప్‌కు అంకితం

తమ పోరాటానికి దన్నుగా నిలబడ్డందుకు కృతజ్ఞతలు

నోబెల్ పురస్కారం పొందిన వెనిజులా నాయిక మరియా కొరీనా మచాడో



2లో.

# ఆరోగ్యశ్రీపై కుట్ర

పాత విధానంలోనే కొనసాగించాలి: షర్మిల

ఆరోగ్యశ్రీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు ప్రభుత్వం యత్నిస్తోందన్న షర్మిల

ప్రైవేట్ బీమా ముసుగులో పథకాన్ని నీరుగార్చుతున్నారని విమర్శలు

నెట్‌వర్క్ ఆసుపత్రులకు రూ.2700 కోట్ల బకాయిలు చెల్లించాలని డిమాండ్



2లో.

# హైడ్రా తో ఆక్రమణదారుల్లో దడ

**మంచి ఫలితాలు ఇస్తోందన్న డిప్యూటి సిఎం**

**హైటెక్స్ ప్రాపర్టీ షో ప్రారంభించిన భట్టి విక్రమార్క**

హైదరాబాద్, **అక్టోబర్, 10,(రిపబ్లిక్ న్యూస్):** హైడ్రాతో కొంత భయం ఏర్పడినా ఫలితాలు కనిపిస్తున్నాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు. ఆక్రమణకు గురైన ప్రభుత్వ స్థలాలు, చెరువులను హైడ్రా కాపాడుతోందని వివరించారు. దీంతో ఆక్రమణదారుల్లో భయం పెరిగిందని, ప్రభుత్వ భూములకు భరోసా దక్కిందని అన్నారు.

మిగతా 2లో.




# సంక్షేమ హాస్టళ్లలో సమస్యలకు తక్షణం చెక్

**రూ. 60 కోట్ల ఎమర్జెన్సీ ఫండ్స్ విడుదల**

**సిఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం**

హైదరాబాద్, **అక్టోబర్, 10,(రిపబ్లిక్ న్యూస్):** సంక్షేమ హాస్టళ్లలో తరచూ వస్తున్న సమస్యలకు తక్షణం చెక్ పెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే రెసిడెన్షియల్ స్కూళ్లు, కాలేజీల్లో తరచూ ఏదో ఒక సమస్య ఉత్పన్నమవుతుంది. ఈ నేపథ్యంలో వాటికి చెక్ పెట్టేందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం కీలక నిర్ణయం తీసుకున్నారు

మిగతా 2లో.



## వెనిజులా పోరాటయోధురాలు
# మచాడో కు నోబెల్ పురస్కారం

న్యూఢిల్లీ, **అక్టోబర్, 10,(రిపబ్లిక్ న్యూస్):** ప్రతిష్ఠాత్మక నోబెల్ శాంతి బహుమతినిఅమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు అంకితం ఇస్తున్నట్లు వెనిజులా పోరాటయోధురాలు మరియా కొరీనా మచాడో ప్రకటించారు. ట్రంప్ తీవ్ర ప్రయత్నాలు చేసినప్పటికీ.. చివరకు వెనెజువెలా హక్కుల కార్యకర్త మరియా కొరీనా మచాడోను ఈ పురస్కారం వరించింది. దీనిపై తాజాగా మచాడో తన సోషల్ మీడియా ఖాతాలో స్పందిస్తూ.. ట్రంప్‌పై ప్రశంసలు కురిపించారు. ఈ పురస్కారాన్ని వెనెజువెలా ప్రజలతోపాటు తమ ఉద్యమానికి మద్దతుగా నిలుస్తోన్న డొనాల్డ్ ట్రంప్‌నకు అంకితం ఇస్తున్నానని చెప్పారు. వెనెజువెలా ప్రజలు పడుతున్న కష్టాలను గుర్తించడం మా పోరాటం ముగింపునకు ఊతమిస్తుంది. స్వేచ్ఛ పొందేందుకు దోహదపడుతుంది. విజయానికి దగ్గరలో ఉన్నాం. గతంలో లేనంతగా అధ్యక్షుడు ట్రంప్, అమెరికా, లాటిన్ అమెరికా ప్రజలపై ఆధారపడతాం. ప్రపంచంలోని ప్రజాస్వామ్య దేశాలు మాకు ప్రధాన మిత్రులు. ఈ పురస్కారాన్ని కష్టాల్లో ఉన్న వెనెజువెలా ప్రజలతోపాటు మా పోరాటానికి నిర్ణయాత్మక మద్దతు ఇస్తున్న అధ్యక్షుడు ట్రంప్‌నకు అంకితం చేస్తున్నా అని మరియా పేర్కొన్నారు. అంతకుముందు నార్వే నోబెల్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ క్రిస్టియన్ బ్రెగ్ హార్ప్‌క్విన్‌తో ఫోన్‌లో మాట్లాడుతూ తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. శాంతి పురస్కారాన్ని ఇవ్వనున్న విషయాన్ని ఆమెకు ముందుగానే తెలియజేశారు. నాకు ఈ పురస్కారం రావడం నమ్మలేకపోతున్నా. మాటలు రావట్లేదు. వెనెజువెలా ప్రజల తరఫున ధన్యవాదాలు. మేము సాధించాల్సింది ఇంకా ఎంతో ఉంది. ఇందుకోసం తీవ్రంగా కృషి చేస్తున్నాం. తప్పకుండా విజయం సాధిస్తాం. ఇదో ఉద్యమం అని మీరు అర్థం చేసుకున్నారని భావిస్తున్నా. అయితే, ఇది నా ఒక్కరి గెలుపు కాదు. వ్యక్తిగతంగా నేను దీనికి అర్హురాలిని కాదని అనుకుంటున్నా. ఇది సమాజం మొత్తం సాధించిన విజయం. మా ప్రజలకు లభించిన అతిపెద్ద గుర్తింపు అని మరియా కొరీనా పేర్కొన్నారు. వెనెజువెలా ప్రజల హక్కుల కోసం అవిశ్రాంత పోరాటం చేసినందుకు గాను మరియా కొరీనాకు ఈ పురస్కారం ఇస్తున్నట్లు నార్వే నోబెల్ కమిటీ వెల్లడించింది. నియంతృత్వం నుంచి ప్రజాస్వామ్య సాధన కోసం శాంతి మార్గంలో ఆమె విశేష కృషి చేశారని తెలిపింది. ఈ క్రమంలో ఆమె ఎన్నో బెదిరింపులు ఎదుర్కొన్నారని.. ఏడాది కాలంగా అజ్ఞాతంలో ఉండాల్సి వచ్చిందని పేర్కొంది.

## ఆఫ్ఘనిస్థాన్‌లో ఉగ్రవాదాన్ని పూర్తిగా తుడిచిపెట్టాం

(మొదటి పేజీ తరువాయి)

నుంచి పూర్తిగా ఏరివేశాం. ప్రస్తుతం దేశంలో ఒక్క ఉగ్రవాది కూడా లేడు. అంగుళం భూమి కూడా వారి ఆధీనంలో లేదు" అని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పాకిస్థాన్‌ను ఉద్దేశించి, "శాంతి కోసం మేం చేసినట్లుగానే ఇతర దేశాలు కూడా ఉగ్రవాద సంస్థలపై చర్యలు తీసుకోవాలి" అని సూచించారు.కాబూల్ పేలుళ్ల గురించి మాట్లాడుతూ... "ఇలాంటి చర్యల ద్వారా సమస్యలు పరిష్కారం కావు. చర్చలకు మేం సిద్ధంగా ఉన్నాం. వాళ్ల సమస్యలను వాళ్లే పరిష్కరించుకోవాలి. 40 ఏళ్ల తర్వాత ఆఫ్ఘనిస్థాన్‌లో శాంతి నెలకొంది. దీనితో ఎవరికీ ఇబ్బంది ఉండకూడదు" అని ముత్తాఖీ అన్నారు. ఆఫ్ఘన్ల ధైర్యాన్ని పరీక్షించాలని ఎవరూ ప్రయత్నించవద్దని, అలా చేయాలనుకుంటే సోవియట్ యూనియన్, అమెరికా, నాటోలను అడిగి తెలుసుకోవాలని గట్టిగా హెచ్చరించారు.మరోవైపు, భారత్‌తో సంబంధాలపై ముత్తాఖీ ప్రశంసలు కురిపించారు. ఆఫ్ఘనిస్థాన్‌తో పూర్తిస్థాయి దౌత్య సంబంధాలను పునరుద్ధరించాలని భారత్ నిర్ణయించడంపై హర్షం వ్యక్తం చేశారు. కాబూల్‌లోని భారత టెక్నికల్ మిషన్‌ను పూర్తిస్థాయి రాయబార కార్యాలయంగా అప్‌గ్రేడ్ చేస్తామని జైశంకర్ హామీ ఇచ్చారని తెలిపారు. భూకంపం సంభవించినప్పుడు మొదటగా స్పందించి ఆదుకున్నది భారతేనని గుర్తుచేసుకున్నారు. పరస్పర గౌరవం, వాణిజ్యం ఆధారంగా భారత్‌తో బలమైన స్నేహాన్ని కోరుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు.

## హైడ్రా తో ఆక్రమణదారుల్లో దడ

(మొదటి పేజీ తరువాయి)

ఇకపోతే హైదరాబాద్ అభివృద్ధికి ఏటా రూ.10 వేల కోట్లు కేటాయిస్తున్నట్లు తెలిపారు. గత రెండేళ్లలో రూ.20 వేల కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పారు. మూసీ నది సుందరీకరణకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని పేర్కొన్నారు. రీజినల్ రింగ్ రోడ్డుతో నగర ముఖ చిత్రం మార్చబోతున్నట్లు వివరించారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను కలిసేలా దీని నిర్మాణం ఉంటుందన్నారు. తెలంగాణ రాష్ట్ర వనరులు, అవకాశాలపై ప్రచారం బాధ్యత నరెడ్కోపై ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. అన్నివైపులా హైదరాబాద్ అభివృద్ధి చెందేలా ప్రభుత్వం ప్రణాళికలు చేస్తోందని చెప్పారు. నరెడ్కో ఆధ్వర్యంలో హైటెక్స్‌లో ప్రాపర్టీ షో నిర్వహిస్తున్నారు. కార్యక్రమాన్ని మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి భట్టి విక్రమార్క శుక్రవారం ప్రారంభించారు. నరెడ్కో బ్రౌచర్‌ను వారు ఆవిష్కరించారు. మూడు రోజుల పాటు ప్రాపర్టీ షో కొనసాగనుంది. ఇందులో పలు స్థిరాస్తి సంస్థల స్టాళ్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ రంగం పడిపోయిందని ప్రచారం చేశారు. రాయదుర్గంలో ఎకరా రూ.177 కోట్ల ధర పలకడంతో నగర అభివృద్ధి ఎలా దూసుకుపోతుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. పర్యావరణ పరిరక్షణ కోసం హైదరాబాద్‌లో ఎలక్ట్రిక్ బస్సులను నడిపిస్తున్నాం. భవిష్యత్తులో అన్నీ ఇవే ఉంటాయి. వీటికి పన్ను మినహాయింపులు కూడా ఇచ్చాం. మురుగునీటిని శుద్ధి చేయడానికి రూ.4 వేల కోట్ల వ్యయంతో ఎస్టీపీలను నిర్మించబోతున్నాం. నగరం నలువైపులా మెట్రోను విస్తరిస్తున్నాం. విద్య, వైద్య రంగంపై మరింత దృష్టిసారిస్తున్నాం. అంతర్జాతీయ విద్యా ప్రమాణాలతో 100 స్కూళ్లను నిర్మించబోతున్నాం. ఇప్పటికే ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు నిర్మాణంలో ఉన్నాయి. నరెడ్కో ప్రతినిధులు సీఎస్ఆర్ నిధులను విద్య, వైద్య రంగంపై పెద్దమొత్తంలో ఖర్చు చేయండి. విల్లాలు, హై రైజ్ బిల్డింగులకే పరిమితం కావొద్దు. మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి వర్గాలను దృష్టిలో పెట్టుకొని నిర్మాణాలు చేయండి. సంపద సృష్టికర్తలుగా రియల్టర్లు, బిల్డర్లను రాష్ట్ర ప్రభుత్వం గౌరవిస్తుంది. మీ సమస్యలను పరిష్కరించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందనిభట్టి విక్రమార్క తెలిపారు.

## సంక్షేమ హాస్టళ్లలో సమస్యలకు తక్షణం చెక్

(మొదటి పేజీ తరువాయి)

. అందులో భాగంగా ప్రభుత్వ వెల్ఫేర్ సొసైటీ స్థాయి హాస్టల్స్‌లోని సమస్యలను పరిష్కరించేందుకుగాను రూ. 60 కోట్ల ఎమర్జెన్సీ ఫండ్స్‌ను ఆయన విడుదల చేశారు. ఒక్కో ఎస్సీ, బీసీ సొసైటీకి రూ. 20 కోట్లు.. అలాగే ఎస్టీ, మైనార్టీ సొసైటీలకు రూ. 10 కోట్ల చొప్పున ఫండ్స్ రిలీజ్ చేశారు. ఈ ఎమర్జెన్సీ ఫండ్స్ వినియోగించే అధికారాన్ని సొసైటీ సెక్రటరీకి దాఖలు పడేలా జారీ చేసిన ఆదేశాల్లో స్పష్టం చేశారు. హాస్టల్స్‌లోని సమస్యల సత్వర పరిష్కారం కోసం ఈ తరహా ప్రత్యేక ఫండ్స్‌ను సీఎం రేవంత్ రెడ్డి విడుదల చేశారు. అయితే రాష్ట్ర వ్యాప్తంగా వివిధ గురుకులాలు, హాస్టళ్లలో తరచూ సమస్యలు వెలుగులోకి వస్తున్నాయి. అవి మీడియా, సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. దీంతో ప్రతిపక్షాలు స్పందించి.. నిధుల లేమి వల్లే ఈ తరహా ఘటనలు చోటు చేసుకుంటున్నాయంటూ ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్నాయి. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఈ నిర్ణయం తీసుకున్నారు. అంటే ఫిజికల్ ఇన్‌ఫ్రాస్టేక్చర్, ఫుడ్, హెల్త్, టీచింగ్ తదితర సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం వైపు నుంచి నిధులు కోసం ఎదురు చూడకుండా ఉండేందుకు సీఎం రేవంత్ రెడ్డి ఈ వినూత్న ఆలోచన చేసినట్లు తెలుస్తుంది.

# ఆరోగ్యశ్రీపై కుట్ర

విజయవాడ, **అక్టోబర్, 10,(రిపబ్లిక్ న్యూస్):** రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కూటమి ప్రభుత్వం భారీ కుట్రకు పాల్పడుతోందని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రైవేట్ ఆరోగ్య బీమాను ప్రవేశపెట్టడం వెనుక, పేదలకు సంజీవనిలాంటి ఆరోగ్యశ్రీ పథకాన్ని పూర్తిగా చంపేసే దురుద్దేశం దాగి ఉందని ఆమె ఆరోపించారు. ఈ మేరకు సోషల్ మీడియాలో ప్రభుత్వ తీరుపై తీవ్ర విమర్శలు గుప్పించారు.దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి పేదల కోసం ఆరోగ్యశ్రీని ఒక దైవవరంగా తీసుకొస్తే, ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు దానిని నిర్వీర్యం చేస్తూ రాక్షసుడిలా వ్యవహరిస్తున్నారని షర్మిల విమర్శించారు. నెట్‌వర్క్ ఆసుపత్రులకు రూ.2,700 కోట్ల బకాయిలు పేరుకుపోవడం వల్లే, ఆయా ఆసుపత్రులు సమ్మెకు దిగాయని, నెల రోజులుగా ఓపీ సేవలు నిలిచిపోయినా ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమని అన్నారు. ఇది ప్రజారోగ్యంపై ప్రభుత్వానికున్న నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆమె పేర్కొన్నారు.ఎన్నికల సమయంలో ప్రతి కుటుంబానికి రూ.25 లక్షల ఆరోగ్య బీమా ఇస్తామని హామీ ఇచ్చిన చంద్రబాబు, ఇప్పుడు దానిని కేవలం 10 శాతానికి కుదించి రూ.2.5 లక్షల ప్రైవేట్ బీమాతో సరిపెట్టడం మోసగించడమేనని షర్మిల ఆరోపించారు. "రూ.2.5 లక్షలు దాటితే మళ్లీ ఆరోగ్యశ్రీ కింద ఇస్తామనడంలో ఆంతర్యం ఏమిటి? ప్రైవేట్ కంపెనీలకు లాభం చేకూర్చేందుకే ప్రభుత్వ పథకాన్ని బలి చేస్తున్నారా?" అని ఆమె ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. ఆరోగ్యశ్రీ కోసం ఏటా రూ.4 వేల కోట్లు కేటాయించడానికి వెనుకాడే ప్రభుత్వం, ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు వేల కోట్లు ఎలా దోచిపెడుతుందని నిలదీశారు.దేశంలో ప్రైవేట్ బీమాను అమలు చేసిన 18 రాష్ట్రాల్లో 16 రాష్ట్రాలు తిరిగి ప్రభుత్వ ట్రస్ట్ విధానానికే మళ్లాయని షర్మిల గుర్తుచేశారు. ప్రైవేట్ బీమా వల్ల ప్రజలపై భారం తప్ప ప్రయోజనం లేదని ఆ రాష్ట్రాలు గ్రహించాయని తెలిపారు

# ఎద్దులతో విద్యుత్ ఉత్పత్తి...

### నెల్లూరు ప్రాజెక్ట్‌పై సీఎం చంద్రబాబు ఆశ్చర్యం!

నెల్లూరు, **అక్టోబర్, 10,(రిపబ్లిక్ న్యూస్):**
సాంకేతికత కొత్త పుంతలు తొక్కుతున్న ఈ రోజుల్లో ఎద్దుల శక్తితో విద్యుత్తును ఉత్పత్తి చేయడం తనను ఎంతగానో ఆశ్చర్యపరిచిందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. బొగ్గు, నీరు, సౌర, పవన విద్యుత్ గురించి విన్నాం కానీ, ఎద్దులతో విద్యుత్ ఉత్పత్తి చేయడం దేశంలోనే ఇది మొదటిసారని ఆయన ప్రశంసించారు. శుక్రవారం నెల్లూరు జిల్లాలో పర్యటించిన ఆయన, విశ్వసముద్ర గ్రూప్ చేపట్టిన పలు వినూత్న ప్రాజెక్టులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం మాట్లాడారు.

విశ్వసముద్ర గ్రూప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'నందగోకులం – సేవ్ ది బుల్' కార్యక్రమం చాలా విశిష్టమైనదని చంద్రబాబు కొనియాడారు. ఒకప్పుడు మన రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచిన ఒంగోలు జాతి గిత్తలు ఇప్పుడు అంతరించిపోయే దశకు చేరుకోవడం బాధాకరమని అన్నారు. "మన దగ్గర కనుమరుగవుతున్న ఒంగోలు జాతిని బ్రెజిల్ దేశం పరిరక్షించి, ప్రపంచానికి అందిస్తుండటం మనం ఆలోచించాల్సిన విషయం. ఈ నేపథ్యంలో ఒంగోలు జాతి పరిరక్షణకు 'సేవ్ ది బుల్'



నినాదంతో ముందుకు రావడం అభినందనీయం" అని చంద్రబాబు పేర్కొన్నారు. ఎద్దుల శక్తితో 5 యూనిట్ల విద్యుత్తును ఉత్పత్తి చేస్తూ 'పవర్ ఆఫ్ బుల్స్' అంటే ఏమిటో చాటిచెప్పారని ఆయన హర్షం వ్యక్తం చేశారు.

ఈ పర్యటనలో భాగంగా, పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించే లక్ష్యంతో ఏర్పాటు చేసిన నందగోకులం లైఫ్ స్కూల్‌ను చంద్రబాబు ప్రారంభించారు. సాధారణ విద్యార్థులను అసాధారణ వ్యక్తులుగా తీర్చిదిద్దే ఈ ప్రయత్నం గొప్పదని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "సమాజం మనకు ఎంతో ఇస్తుంది. సమాజం సహకారంతో పైకి వచ్చిన ప్రతి ఒక్కరూ తిరిగి సమాజానికి సేవ చేయాలి. డబ్బు ఇవ్వడం మాత్రమే కాదు, ఇలాంటి మంచి పనుల ద్వారా భావితరాలకు ఉత్తమ పౌరులను అందించాలి" అని పిలుపునిచ్చారు. చింతా శశిధర్ ఫౌండేషన్ పీ4 మోడల్‌లో ఈ స్కూల్‌ను అద్భుతంగా నడుపుతోందని ప్రశంసించారు.

అనంతరం, రైతుల ఆదాయాన్ని పెంచే లక్ష్యంతో ఏర్పాటు చేస్తున్న విశ్వసముద్ర బయో ఎనర్జీ ఇథనాల్ ప్లాంట్‌కు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. సుమారు 15,000 టన్నుల ధాన్యం నూకలతో ఇథనాల్ తయారు చేయడం వల్ల రైతులకు అదనపు ఆదాయం లభిస్తుందని, పర్యావరణ పరిరక్షణకు ఇది దోహదపడుతుందని వివరించారు. రాష్ట్రంలో పెట్టుబడులకు అనుకూల వాతావరణం ఉందని, దగదర్తిలో విమానాశ్రయం, కృష్ణపట్నం పోర్టు, జాతీయ రహదారి, రైల్వే కనెక్టివిటీ వంటి మౌలిక సదుపాయాలు అభివృద్ధికి బాటలు వేస్తాయని భరోసా ఇచ్చారు.

"2047 నాటికి భారతదేశం ప్రపంచంలోనే అగ్రగామిగా నిలుస్తుంది. అందులో ఆంధ్రప్రదేశ్‌ను నంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం. విశాఖలో రూ.87 వేల కోట్లతో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సెంటర్ రాబోతోంది. పేదరికాన్ని నిర్మూలించే బాధ్యతను అందరూ తీసుకోవాలి" అని చంద్రబాబు అన్నారు

# మానసిక ఆరోగ్య సమాజాన్ని నిర్మిద్దాం..

(మొదటి పేజీ తరువాయి)

శుక్రవారం నగరంలో ఇండ్లాస్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) హాలులో 'అత్యవసర పరిస్థితుల్లో మానసిక ఆరోగ్య సంరక్షణ' అంశంపై ఏర్పాటుచేసిన అవగాహన సదస్సుకు మంత్రి సత్యకుమార్ యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తొలుత మంత్రి, కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, డా. ఇండ్ల రామసుబ్బారెడ్డి తదితరులతో కలిసి 'మెంటల్ హెల్త్ వాక్‌ను జెండా ఊపి ప్రారంభించారు. 'అత్యవసర పరిస్థితుల్లో మానసిక ఆరోగ్య సంరక్షణకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ రోజువారీ జీవితంలో ఎదురయ్యే ఒత్తిళ్లతో ప్రజల్లో మానసిక ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయని.. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) నివేదిక ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 97 కోట్ల మంది వివిధ రకాల మానసిక రుగ్మతలకు గురైనట్లు వెల్లడించారు. మానసిక ఆరోగ్య సమస్యల వల్ల ప్రపంచ ఆరోగ్య వ్యవస్థకు ఏటా ట్రిలియన్ డాలర్లు మేర నష్టం వాటిల్లుతోందన్నారు. ధనిక, పేద అనే తారతమ్యం లేకుండా ప్రజలు మానసిక ఆరోగ్య సమస్యల బారినపడుతున్నారని.. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో 14-24 శాతం మంది గురవుతున్నట్లు తెలిపారు. మానసిక రుగ్మతలు, ఒత్తిళ్ల వల్ల ఆత్మహత్యలు కూడా పెరుగుతున్నాయన్నారు. సమాజానికి వెలకట్టలేని వైద్యసేవలందిస్తున్న మానసిక వైద్యులు, క్లినికల్ సైకాలజిస్టుల కొరత వుందని, ఆ కొరత తీర్చేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోందని.. ఇండ్లాస్ హాస్పిటల్‌లో క్లినికల్ సైకాలజీ కోర్సులు ప్రారంభమైనట్లు మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు.

రాష్ట్రంలో లేని విధంగా కేంద్ర ప్రభుత్వం సహకారంతో రాష్ట్రంలో టెలీ మానస్ ద్వారా మానసిక ఆరోగ్య సేవలు అందిస్తున్నట్లు మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ప్రతి జిల్లాలోనూ మెంటల్ హెల్త్ కేంద్రాలు ఏర్పాటుచేశామన్నారు. దేశ వ్యాప్తంగా 27 సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కేంద్రాలు ఇస్తే మన రాష్ట్రానికి ఒక కేంద్రం వచ్చిందని, విశాఖపట్నంలోని ప్రభుత్వ మానసిక వైద్యశాల సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా అప్‌గ్రేడ్ అయిందన్నారు. మానసిక ఆరోగ్య రంగంలో నిపుణుల కొరత తీర్చేందుకు కోర్సులు, ప్రవేశాలపై చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సకాలంలో మానసిక రుగ్మతలను గుర్తించి.. సరైన చికిత్స అందించడం ముఖ్యమని, ఈ దిశగా సమష్టి కృషి, భాగస్వామ్యం అవసరమని, మానసిక వైద్య రంగంలో డా. ఇండ్ల రామసుబ్బారెడ్డి చేస్తున్న కృషిని అభినందిస్తున్నామని, ఆయన అనుభవాన్ని, సేవలను ప్రభుత్వం ఉపయోగించుకుంటుందని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. ఉిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మాట్లాడుతూ.. స్వర్ణాంధ్ర సాకారానికి ఆరోగ్యాంధ్ర కీలకమని, ప్రజలు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యంగా ఉన్నప్పుడే అన్ని రంగాల్లోనూ సమగ్రాభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. ప్రజలు మానసికంగా ఆరోగ్యంగా ఉండేందుకు దోహదపడే యోగాపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం యోగాంధ్ర మాసోత్సవాలు నిర్వహించిందని తెలిపారు. సదస్సుకు అధ్యక్షత వహించిన డా. ఇండ్ల రామసుబ్బారెడ్డి, ఇండ్లాస్ డైరెక్టర్ డా. విశాల్.. ప్రజల్లో మానసిక సమస్యలు పెరుగుతుండటానికి కారణాలు, వాటిని ఎదుర్కొంటూ ఆరోగ్యకర జీవితాన్ని సొంతం చేసుకునేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు చేశారు. ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ తాము ఈ రంగంలో ప్రామాణిక వైద్య సేవలు అందించే దిశగా ముందడుగు వేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో డా. ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డా. వి.రాధికారెడ్డి, ఏపీ మెడికల్ కౌన్సిల్ ఛైర్మన్ డా. శ్రీహరిరావు, లండన్‌కు చెందిన ప్రముఖ ఈఎన్‌టీ సర్జన్ డా. కృష్ణారెడ్డి, కంటి వైద్య నిపుణులు డా. ఇండ్ల స్వప్న, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, ఐఎంఏ - విజయవాడ అధ్యక్షులు డా. హనుమయ్య, పలువురు వైద్యులు, వైద్య విద్యార్థులు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.

# పెట్టుబడులకు గ్రీన్ సిగ్నల్...!

(మొదటి పేజీ తరువాయి)

ఈ కేబినెట్ సమావేశంలో విశాఖపట్నం అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. విశాఖను దేశ ఆర్థిక రాజధాని ముంబై తరహాలో ఒక శక్తివంతమైన ఆర్థిక, సాంకేతిక కేంద్రంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించారు. ఇప్పటికే గూగుల్, టీసీఎస్ వంటి ప్రపంచ ప్రఖ్యాత టెక్ దిగ్గజాలు విశాఖకు వస్తున్నాయని, నగరాన్ని ఒక అంతర్జాతీయ ఐటీ హబ్‌గా మార్చడమే లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ పెట్టుబడులతో విశాఖ స్వరూపం పూర్తిగా మారిపోనుందని, మౌలిక సదుపాయాలు మెరుగుపడి ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయని ఆయన పేర్కొన్నారు.రాజధాని అమరావతి నిర్మాణ పనులను వేగవంతం చేసే దిశగా కూడా కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. అమరావతిలో రూ. 212 కోట్ల అంచనా వ్యయంతో నూతన రాజ్‌భవన్ నిర్మాణానికి పరిపాలన అనుమతులు మంజూరు చేసింది. దీంతో పాటు, రాజధాని పరిధిలోని మంగళగిరి, తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్లలో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటుకు అవసరమైన నిధులలో 25% సీఆర్డీఏ (%జ=ణూ%) ద్వారా కేటాయించాలని నిర్ణయించారు. ఈ చర్యలతో రాజధాని ప్రాంతంలో మౌలిక వసతుల కల్పన మరింత ముందుకు సాగనుంది. వీటితో పాటు పలు సంస్థలకు అవసరమైన భూ కేటాయింపులు, ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన కరువు భత్యం (డీఏ) వంటి అంశాలపై కూడా సమావేశంలో విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా మంత్రులను ఉద్దేశించి ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, కేవలం పెట్టుబడులకు ఆమోదం తెలపడమే కాకుండా, ఆయా సంస్థలు క్షేత్రస్థాయిలో తమ కార్యకలాపాలను వేగంగా ప్రారంభించేలా చూడాల్సిన బాధ్యత సంబంధిత శాఖల మంత్రులపై ఉందని స్పష్టం చేశారు. "రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడానికి ఎంతో కష్టపడుతున్నాం. ఈ ప్రణాళికల ఫలాలు ప్రజలకు చేరేలా, వాటి ప్రాముఖ్యతను వారికి అర్థమయ్యేలా వివరించాలి," అని ఆయన దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించడంలో మంత్రులు చురుకైన పాత్ర పోషించాలని ఆయన సూచించారు.

# ప్రపంచంలోనే 3వ అతిపెద్ద ఫిన్ టెక్ వ్యవస్థగా భారత్

**ఫిన్‌టెక్ స్టార్టప్ ల నిధుల సేకరణలో భారత్‌కు మూడో స్థానం**

**ఈ ఏడాది తొలి 9 నెలల్లో 1.6 బిలియన్ డాలర్ల పెట్టుబడులు**

**తొలి దశ స్టార్టప్‌లకు పెరిగిన నిధులు..**

**ఫిన్‌టెక్ పెట్టుబడులకు కేంద్రంగా నిలిచిన బెంగళూరు**

**కొత్తగా రెండు యూనికార్న్‌ల ఆవిర్భావం.. 23 టేకోవర్లు నమోదు**

న్యూఢిల్లీ, **అక్టోబర్, 10,(రిపబ్లిక్ న్యూస్):** (
భారత ఫిన్‌టెక్ రంగం ప్రపంచ వేదికపై తన బలాన్ని చాటుకుంటోంది. స్టార్టప్‌లకు నిధుల సమీకరణలో అమెరికా, యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే) తర్వాత ప్రపంచంలోనే మూడో అతిపెద్ద దేశంగా భారత్ అవతరించింది. 2025 మొదటి తొమ్మిది నెలల్లో మన దేశంలోని ఫిన్‌టెక్ స్టార్టప్‌లు ఏకంగా 1.6 బిలియన్ డాలర్ల (సుమారు రూ. 13,300 కోట్లు) నిధులను సమీకరించాయి. ఈ విషయాన్ని ప్రముఖ ప్రైవేట్ మార్కెట్



ఇంటెలిజెన్స్ ప్లాట్‌ఫామ్ 'ట్రాక్సన్' శుక్రవారం విడుదల చేసిన ఒక నివేదికలో వెల్లడించింది.

నివేదిక ప్రకారం, ఈ ఏడాది తొలి దశ (ఎర్లీ-స్టేజ్) స్టార్టప్‌లకు నిధులు పెరగడం విశేషం. 2024లో ఇదే సమయానికి 555 మిలియన్ డాలర్లుగా ఉన్న పెట్టుబడులు, ఈ ఏడాది 598 మిలియన్ డాలర్లకు పెరిగాయి. ఇది వర్ధమాన కంపెనీలపై పెట్టుబడిదారులకు ఉన్న విశ్వాసాన్ని సూచిస్తోంది. అయితే, చివరి దశ (లేట్-స్టేజ్) స్టార్టప్‌ల నిధులు మాత్రం 1.2 బిలియన్ డాలర్ల నుంచి 863 మిలియన్ డాలర్లకు తగ్గాయి. సీడ్-స్టేజ్ ఫండింగ్ కూడా 129 మిలియన్ డాలర్లకు తగ్గింది.

ఈ కాలంలో రెండు అతిపెద్ద ఫండింగ్ రౌండ్లు జరిగాయి. గ్రో (%+తీశీష%) సంస్థ సిరీస్ %ఖీ% రౌండ్‌లో 202 మిలియన్ డాలర్లు, వీవర్ సర్వీసెస్ 170 మిలియన్ డాలర్ల నిధులను సమీకరించాయి. ఇదే సమయంలో మొత్తం 23 కంపెనీల టేకోవర్లు జరిగాయి. వీటిలో రిజల్టిక్స్‌ను డిజినెక్స్ సంస్థ 2 బిలియన్ డాలర్లకు కొనుగోలు చేయడం అతిపెద్ద ఒప్పందంగా నిలిచింది. అంతేకాకుండా, శేషాసాయి అనే సంస్థ ఐపీవోకి రాగా, కొత్తగా రెండు యూనికార్న్‌లు కూడా ఆవిర్భవించాయి.

దేశంలో ఫిన్‌టెక్ పెట్టుబడులకు కర్ణాటక రాజధాని బెంగళూరు ప్రధాన కేంద్రంగా కొనసాగుతోంది. మొత్తం నిధులలో 52 శాతం వాటాతో బెంగళూరు అగ్రస్థానంలో ఉండగా, 22 శాతం వాటాతో ముంబై రెండో స్థానంలో నిలిచింది.ఈ నివేదికపై ట్రాక్సన్ సహ వ్యవస్థాపకురాలు నేహా సింగ్ మాట్లాడుతూ, "నిధుల సమీకరణలో కొంత మందగమనం ఉన్నప్పటికీ భారత ఫిన్‌టెక్ రంగం ఎంతో పటిష్టంగా ఉంది. తొలి దశ స్టార్టప్‌లపై పెట్టుబడిదారుల విశ్వాసం తగ్గలేదనడానికి కొత్త యూనికార్న్‌ల ఆవిర్భావమే నిదర్శనం," అని తెలిపారు. "బెంగళూరు, ముంబై వంటి నగరాలు ఆవిష్కరణలకు కేంద్రంగా ఉండటం భారత స్టార్టప్ వ్యవస్థ పరిణతికి సంకేతం. భవిష్యత్తులో ఈ రంగంలో సాంకేతిక ఆవిష్కరణలు మరింత పెరిగి, దేశీయ, అంతర్జాతీయ పెట్టుబడులు పెరుగుతాయని ఆశిస్తున్నాము," అని ఆమె వివరించారు.

# మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ

## -గోడపత్రికలు విడుదల - వైసిపీ ఇంచార్జి బుట్టా రేణుక






**ఎమ్మిగనూరు, అక్టోబర్, 10,(రిపబ్లిక్ న్యూస్):** రాష్ట్ర మాజీ సి ఎం ఆదేశాల మేరకు వైసిపీ కార్యాలయంలో ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ బుట్టా రేణుక ఆధ్వర్యంలో పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ లు రాష్ట్ర పార్టీ పార్లమెంట్ సెక్రటరీ ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి, కెఆర్ మురహరి రెడ్డి , మండల అధ్యక్షులు బిఆర్ బసి రెడ్డి లు పార్టీ నాయకులతో కలసి"మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్సార్ సీపీ కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమం పోస్టర్" ను ఆవిష్కరించారు.ఇంచార్జి మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రయివేటీకరణను విరమించుకునేంత వరకు పేద ప్రజల తరపున వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని,మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో 17 ప్రభుత్వ వైద్య కళాశాలలను తీసుకొస్తే వాటిని ప్రైవేటీకరణ చేసేందుకు కూటమి సర్కార్ కుట్రలు చేస్తోందన్నారు. పీపీపీ విధానం పేరిట దాదాపు రూ. లక్ష కోట్లు విలువ చేసే ప్రభుత్వ వైద్య కళాశాలలు, వేలాది ఎకరాల భూములను తన వాళ్లకు కట్టబెట్టేందుకు చంద్రబాబు చేస్తున్న చీకటి బాగోతాన్ని నిలదీస్తామన్నారు. ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు ఈనెల అక్టోబర్ 10 నుంచి వచ్చే నెల నవంబర్ 22వ తేదీ వరకు కోటి సంతకాల సేకరణ,28వ తేదీ న నియోజకవర్గంలో ర్యాలీలు, నిరసనలు,ధర్నాలు చేపట్టి వినతిపత్రాలను సంబంధిత ఆర్డీవోలు,తహసీల్దార్లకు అందజేస్తామన్నారు. వచ్చే నెల నవంబర్12వ తేదీన జిల్లా కేంద్రంలో అన్ని నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ రాష్ట్ర స్థాయి నాయకులు, సమన్వయకర్తలు కలిసి ర్యాలీ నిర్వహించి జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేస్తామన్నారు. నవంబర్ 23వ తేదీన అన్ని నియోజకవర్గాలకు సంబంధించిన కోటి సంతకాల సేకరణను పూర్తి చేసి 24వ తేదీన పార్టీ కేంద్ర కార్యాలయానికి పంపుతామన్నారు. 26వ తేదీన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో పార్టీ నాయకులతో కలిసి రాష్ట్ర గవర్నర్ కు అందజేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల పట్టణ అనుబంధ కమిటీల అధ్యక్షులు నాయకులు, మండలాల పట్టణ అధ్యక్షులు,జెడ్పిటిసిలు, ఎంపీపీలు,వైస్ చైర్మన్, కౌన్సిలర్లు,వార్డ్ ఇంచార్జ్ లు, సర్పంచులు,ఎంపీటీసీలు, పట్టణ మండల అనుబంధ కమిటీలు అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సీఐ చిరంజీవికి కలసిన గురు రాజ్ దేశాయ్



**ఎమ్మిగనూరు, అక్టోబర్, 10,(రిపబ్లిక్ న్యూస్):** గ్రామీణ నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన చిరంజీవిని, దేశాయ్ నెట్వర్క్ అధినేత, బీజేపీ నాయకులు గురురాజ్ దేశాయ్ శుక్రవారం సన్మానించారు. ఈ సందర్భంగా, గ్రామీణ, సామాన్య ప్రజలకు న్యాయం జరిగేలా చూడాలని గురురాజ్ దేశాయ్ సీఐ చిరంజీవిని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామన్న గౌడు, బీజేపీ నాయకులు కె. శివ, దానియల్, సోషల్ మీడియా కన్వీనర్ దండు వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## డిపో మేనేజర్ ను సస్పెండ్ చేయాలని దున్నపోతుకు వినతి పత్రం




**ఎమ్మిగనూరు, అక్టోబర్, 10,(రిపబ్లిక్ న్యూస్):** ఎమ్మిగనూరు డిపో మేనేజర్ను సస్పెండ్ చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు వీరేశ్ దున్నపోతుకు వినతిపత్రం ఇచ్చారు. పల్లెపాడు, చింతకుంట గ్రామాలకు చెందిన విద్యార్థులకు సరైన బస్సు సౌకర్యం లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఇదే విషయమై రెండు రోజుల క్రితం డిపో మేనేజర్కు వినతి పత్రం ఇచ్చామన్నారు. అయినా బస్సు సౌకర్యం ఏర్పాటు చేయకపోవడంతో విద్యార్థులు రాత్రివేళ ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.

## టీచర్ ను కొట్టిన విద్యార్థి తండ్రి



**ఎమ్మిగనూరు, అక్టోబర్, 10 ,(రిపబ్లిక్ న్యూస్):** గోనెగండ్ల మండలంలోని గాజులదిన్నె ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల టీచర్ బసవరాజుపై విద్యార్థి తండ్రి మీసాల రంగస్వామి దాడికి పాల్పడ్డాడు. ఉపాధ్యా యుడికి గాయాలు కావడంతో స్థానికులు ఎమ్మిగనూరు ఆసుపత్రికి తరలించారు. దాడి విషయాన్ని బాధిత టీచర్ పోలీసుల దృష్టికి తీసుకెళ్లారు. పిల్లలకు చదువు సరిగా చెప్పకపోవడం, కుమారుడు హర్షవర్ధను మందలించారన్న కారణంతో దాడిచేసినట్లు టీచర్ తెలిపారు. నాలుగవ తరగతి చదువుతున్న హర్షవర్ధన్ స్కూల్ సరిగా రాకపోవడంతో మందలించినట్లు తెలిపారు. స్కూలుకు ఉదయం వస్తున్న టీచర్ని తండ్రి దాడి చేసినట్లు టీచర్ బసవరాజు తెలిపారు. టీచర్ పై దాడి బాధాకరమని ఎంఈఓ అన్నారు.

## పీరుసాబుపేట నుండి మిడుతూరు వరకు రహదారి నిర్మాణం



**మిడుతూరు ప్రతినిధి, అక్టోబర్ 10, (రిపబ్లిక్ న్యూస్)** శుక్రవారంమిడుతూరుమండలంపీరుసాబుపేట గ్రామం నుండి మిడ్తూరు గ్రామం వరకు రహదారి నిర్మాణానికి గ్రామ ప్రజలు మరియు తెలుగు దేశం పార్టీ నాయకులు అందించిన సహకారం పట్ల పీరుసాబుపేట గ్రామ ప్రజలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నారు.ఈ రహదారి నిర్మాణం గ్రామ అభివృద్ధికి ఎంతోఉపయోగపడుతుంది. భవిష్యత్తులో కూడా గ్రామ అభివృద్ధి కార్యక్రమాలకు గ్రామ ప్రజల సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందాలని కోరుకుంటూఅభినందనలతో, గ్రామ ప్రజలు దేరెడ్డి వెంకటేశ్వరరెడ్డిపీరుసాబుపేట గ్రామం

## రుద్రవరం గ్రామాన్ని పరిశీలించిన జిల్లా మలేరియా సహాయ అధికారి-కె.సత్యనారాయణ.



**పాములపాడు అక్టోబర్ 10 రిపబ్లిక్ న్యూస్:-** పాములపాడు మండలంలోని, రుద్రవరం గ్రామాన్ని నంద్యాల జిల్లా మలేరియా సహాయ అధికారి-కే.సత్యనారాయణ, వైద్య సిబ్బందితో కలిసి కలుషితమున్న వీధులను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా మలేరియా కె.సత్యనారాయణ గ్రామంలో దోమలు వ్యాప్తి చెందకుండా, చెత్త చెదారాన్ని పరిశుభ్రం చేయాలని, మురికి నీళ్లు నిలువ ఉండకుండా చూడాలని, ఆ ప్రదేశాలలో బ్రిచింగ్ పౌడర్, వేస్ట్ ఆయిల్ చల్లాలని, నీళ్ల ట్యాంకులను, బావులను క్లోరినైజేషన్ చేయాలని పంచాయతి కార్యదర్శి-జిలాని భాష, సర్పంచ్ వి.రామస్వామి లకు సూచనలు చేయడం జరిగింది. ఆయన గ్రామంలోని అంగన్వాడి సెంటర్ ని కూడా పరిశీలించడం జరిగింది. అనంతరం వైద్య సిబ్బందితో సమావేశం నిర్వహించి సామాన్యంగా మనకు వచ్చే జ్వరాలలో వైరస్ వలన, బ్యాక్టీరియా వలన, పరాన్న జీవుల వలన, వివిధ రకాల దోమల వలన వస్తాయని, వీటి గురించి మనము ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. మలేరియా వ్యాధి ఇన్ఫెక్టు అయినా ఆడ అనాఫలి స్ దోమకాటు ద్వారా వ్యాపిస్తుందన్నారు. మలేరియా అంటే చలి, వణుకు, ఒళ్ళు నొప్పులతో కూడిన విపరీతమైన జ్వరము రోజు మార్చి రోజు వస్తుందన్నారు. వైద్య సిబ్బంది గ్రామంలో మలేరియా వంటి వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్తగా అప్రవంతంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ ఎం.మద్దయ్య, వైద్య సిబ్బంది రాము నాయక్, పుల్లయ్య, ఎంఎల్ హెచ్పి-మమత, సచివాలయ ఏఎన్ఎం-కృష్ణవేణి, ఆశ వర్కర్లు-ముద్రగడ.లక్ష్మీదేవి, ఏ.సుధారాణి, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు శనగ విత్తనాలపంపిణీ





**ఓర్వకల్ ప్రతినిధి, అక్టోబర్ 10, (రిపబ్లిక్ న్యూస్)** శుక్రవారం ఓర్వకల్లు మండలం, కేంద్రంలో ఎంపిడిఓ కార్యాలయం నందు ఏపీ ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రాయితీపై శనగ విత్తనాల పంపిణీ"కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న పాణ్య%శీ% ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి, ఈసందర్భంగాఎమ్మెల్యేమాట్లాడుతూ..రైతుల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ,సింగిల్ విండో ప్రెసిడెంట్ లు సుధాకరయ్య,పాలకోలను సుధాకర్ రెడ్డి, స్టేట్ ఎడ్యుకేషన్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డైరెక్టర్ జి నాగముని,మండల అధ్యక్షుడు గోవింద్ రెడ్డి, వాణిజ్య విభాగం అధ్యక్షుడు బ్రాహ్మణ పల్లె నాగిరెడ్డి, వ్యవసాయ అధికారిని మధుమతి మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావైద్యశాల మల్లికార్జునకు సన్మానం



**ఓర్వకల్లు ప్రతినిధి, అక్టోబర్ 10,(రిపబ్లిక్ న్యూస్)** ఏపి బెస్త సంక్షేమం అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ గా ప్రజావైద్యశాల బెస్త మల్లిఖార్జున నియమితులైన సందర్భంగాశుక్రవారంపాణ్యం నియోజకవర్గ కల్లూరుమండలంవాకిటి మాదేశ్ క్లస్టర్ ఇంచార్జ్ గూడూరు శేఖర్ చౌదరి, స్టేట్ మీడియా బెస్త వినోద్ కుమార్ గారు, సీనియర్ నాయకులు బోయ శ్రీనివాసులు నాయకల్లు గ్రామ అధ్యక్షులు మంగలి శ్రీరాములు టిడిపి నాయకులతో కలిసి ప్రజావైద్యశాల మల్లికార్జున ని శాలువా, పులమాతో సన్మానించారు.

## నన్నూరు బైరెడ్డి కాలనీ ఎస్సీ ఏరియాలో పాత కరెంటు పోల్ ను తొలగించి కొత్త ఫోల్ ను నిర్మించాలి



**ఓర్వకల్ ప్రతినిధి, అక్టోబర్ 10, (రిపబ్లిక్ న్యూస్)** శుక్రవారం ఓర్వకల్ మండలం నన్నూరు గ్రామంలో12 వ వార్డు ఎస్సీ ఏరియాలో ప్రజలకు ఇబ్బందిగా మారిన కరెంటు పోల్ ఉన్న ప్రాంతాన్ని సిపిఎం పార్టీ బృందం పరిశీలించింది ఈ సందర్భంగా సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శి ఎస్ మధుసూదన్ పార్టీ సభ్యులు ఆర్ మహేష్ ఎస్ మాసుం భాష పాల్గొన్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరెంటు ఫోల్ తగ్గులో ఉందని అది కూడా వంకరగా ఉండడంతో రోడ్డు మీద వెళ్లే వాహనదారులకు ప్రజలకు పక్కలో ఉన్నా ఇండ్లకు ఇబ్బందికరంగా మారిందని పొరపాటున పనులకు వెళ్లే కార్మికులు రైతులు ఉక్కు పరికరాలు కరెంటు తీగలకు తగిలి జరగరానిది ఏదైనా జరిగితే వారి కుటుంబాలు రోడ్డున పడతాయని ఆవేదన వ్యక్తం చేశారు అనేకసార్లు కరెంటు అధికారుల దృష్టికి తీసుకుపోయినప్పటికీ ఇదిగో అదిగో అంటూ కాలయాపన చేస్తున్నారని విమర్శించారు, ఇప్పటికైనా తక్షణమే పాత కరెంటు పోల్ ను తొలగించి కొత్త ఫోల్ ను నిర్మించాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జగన్నాథం హుస్సేన్ జయరాముడు మరియమ్మ హరి తదితరులు పాల్గొన్నారు

## బైరెడ్డి అభిమాని మృతికి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి నివాళులు



**ఓర్వకల్ ప్రతినిధి, అక్టోబర్ 10, (రిపబ్లిక్ న్యూస్)** శుక్రవారం నాడు ఓర్వకల్లు మండలం ఉయ్యాలవాడ గ్రామానికి చెందిన బైరెడ్డి రాజశేఖరరెడ్డి వీరభిమాని, తెలుగుదేశం పార్టీ ముఖ్య కార్యకర్త ఎం.మురలీధర్ రెడ్డి శుక్రవారం తెల్లవారుజామున గుండెపోటుతో మరణించడంతో ఊట ఉటిన ఉయ్యాలవాడకు వెళ్లి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మురలీధర్ రెడ్డి మృత దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, ఇది చాలా బాధాకరమని, కుటుంబ సభ్యులను పరామర్శించి ఎంపీ ప్రగాఢ సంతాపం తెలిపి, సానుభూతిని తెలియజేశారు.

## గోస్పాడు మౌలాలి స్వామి తిరునాలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.



**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 10,(రిపబ్లిక్ న్యూస్):** నంద్యాల జిల్లా మండల కేంద్రమైన గోస్పాడులో శుక్రవారం ఘనంగా జరిగిన మౌలాలి స్వామి తిరునాలలో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పాల్గొన్నారు. టీడీపీ సీనియర్ నాయకులు ద్వారం వీరారెడ్డి ఆహ్వానం మేరకు గోస్పాడు మౌలాలి స్వామి తిరునాలలో ఎంపీ శబరి పాల్గొని టీడీపీ, బిజెపి, జనసేన నాయకులను కలుసుకొని మీది మాది, మనందరి మంచి ప్రభుత్వం ఉమ్మడి ప్రభుత్వం అని, అర్హులైన వారికీ సంక్షేమ పథకాలు అందిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభివృద్ధి, సంక్షేమానికి పెద్ద పీఠ వేస్తున్నారని, ఉమ్మడి మంచి ప్రభుత్వంను ప్రజలు దీవించాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు.

**బైరెడ్డి అభిమాని మృతికి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి నివాళులు.**

నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గం ఓర్వకల్లు మండలం ఉయ్యాలవాడ గ్రామానికి చెందిన బైరెడ్డి రాజశేఖరరెడ్డి వీరభిమాని, తెలుగుదేశం పార్టీ ముఖ్య కార్యకర్త ఎం.మురలీధర్ రెడ్డి శుక్రవారం తెల్లవారుజామున గుండెపోటుతో మరణించడంతో ఊట ఉటిన ఉయ్యాలవాడకు వెళ్లి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మురలీధర్ రెడ్డి మృత దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, ఇది చాలా బాధాకరమని, కుటుంబ సభ్యులను పరామర్శించి ఎంపీ ప్రగాఢ సంతాపం తెలిపి, సానుభూతిని తెలియజేశారు.

# మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణతో పేద విద్యార్థులకు వైద్యం దూరం

## “ప్రజా ఉద్యమం” పోస్టర్లు ఆవిష్కరణ - జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి





**అనంతపురం క్లాక్ టవర్, అక్టోబర్ 10,(రిపబ్లిక్ న్యూస్):** ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన కోటి సంతకాల ‘ ప్రజా ఉద్యమం’పోస్టర్లను నగరంలోని వైసీపీ జిల్లా కార్యాలయంలో ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అనంత మాట్లాడుతూ రాష్ట్రంలో 2019కి ముందు 11 ప్రభుత్వ మెడికల్ కళాశాలల మాత్రమే ఉన్నాయన్నారు. వైఎస్ జగన్ సీఎం అయ్యాక వైద్య విద్యతో పాటు వైద్యాన్ని ప్రజలకు చేరువ చేయడం కోసం ప్రభుత్వ ఆధ్వర్యంలో రూ.8300 కోట్లతో 17 మెడికల్ కళాశాలల నిర్మాణాలకు శ్రీకారం చుట్టారన్నారు.కోవిడ్ తర్వాత ప్రారంభించి రెండేళ్లలోనే 7 మెడికల్ కళాశాలలు పూర్తి చేశారు. 2023%-%2024లో ఐదు కళాశాలల్లో తరగతులు ప్రారంభం అయ్యారు. మరో రెండు కళాశాలల గత ఏడాది ప్రారంభించాల్సి ఉందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక పీపీపీ పేరుతో తన బంధువులు, తన వర్గాలకు ఆదాయం సమకూర్చడం కోసం కళాశాలలను చంద్రబాబు ధారాదత్తం చేస్తున్నారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసీపీ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కోసం ప్రజా ఉద్యమం చేపట్టనున్నట్లు తెలిపారు. నవంబర్ 22వ తేదీ వరకు సంతకాల సేకరణ కొనసాగుతుంది. ఆ తర్వాత నియోజకవర్గ కేంద్రాలు, జిల్లా కేంద్రంలో ర్యాలీ చేపడతామని పేర్కొన్నారు.వైఎస్ జగన్ హయాంలో మెడికల్ కళాశాలల నిర్మాణాలు మాత్రమే కాకుండా రూ.3850 కోట్లతో ఆస్పత్రుల ఆధునీకరణ చేశాం. 700 కోట్లతో విలేజ్ క్లినిక్‌లు అందుబాటులోకి తెచ్చాం. అర్బన్ హెల్త్ సెంటర్లు ఏర్పాటు చేశాం. ప్రతి ఆస్పత్రిలో జీరో వేకెన్సీ విధానంతో పోస్టులు భర్తీ చేసిన ఘనత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఈ రోజు అర్బన్ హెల్త్ సెంటర్లలో మందులు ఉండదం లేదు. పీహెచ్‌సీలు నిర్వీర్యం అయ్యాయని మండిపడ్డారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలు వస్తే అనుబంధంగా బోధనాస్పత్రులు వస్తాయి. సూపర్ స్పెషాలిటీ వైద్యసేవలు పేదలకు అందుతాయి. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం తన నిర్ణయాన్ని సమీక్షించుకుని ప్రైవేటీకరణకు ఉపసంహరించుకోవాలన్నారు.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన కోటి సంతకాల ‘ప్రజా ఉద్యమం’లో మేధావులు, ప్రజా సంఘాలు, వామపక్షాలు భాగసామ్యం కావాలని కోరుతున్నాం.

# శక్తి యాప్, సైబర్ క్రైమ్, ఫోక్సో చట్టాలు మొదలగు వాటిపై అవగాహన

### అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే వీడియో కాల్స్ పై అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక - ఇన్స్పెక్టర్ జయరాం






**నంద్యాల క్రైం, అక్టోబర్ 10, (రిపబ్లిక్ న్యూస్):** నెరవాడ నందు గల కేశవరెడ్డి స్కూల్ నందు 8,9,10వ తరగతి అమ్మాయిలకు మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జయరాం ఆధ్వర్యంలో శుక్రవారం శక్తి టీం బృందం శక్తి యాప్ పై, సైబర్ నేరాలపై చైల్డ్ మ్యారేజెస్, ఈవ్ టీచింగ్, ర్యాగింగ్ ,ఫోక్సో చట్టాలపై , లోన్ యాప్ లపై, ఏదైనా దూర ప్రాంతాలకు వెళ్లినప్పుడు వన్ స్టాప్ సెంటర్ షెల్టర్ లను ఉపయోగించుకోవాలని సైబర్ నేరాలు జరిగినప్పుడు 1930 అత్యవసర పోలీస్ సేవల కొరకు 112 కాల్ కు హెల్ప్ లైన్ ద్వారా పోలీసుల సహాయం కోరవచ్చునునని అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఏదైనా అపరిచిత వీడియో కాల్స్ వచ్చినప్పుడు అప్రమత్తంగా ఉండాలని సదరు కాల్స్ పై ఎలా స్పందించాలని విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగినది. మహిళా పోలీస్ సిబ్బంది అక్కడ చదువుతున్న అమ్మాయిలకు సెల్ఫ్ డిఫెన్స్ నందు కూడా శిక్షణ ఇస్తామని వారికి తెలియజేయడం జరిగినది. 10వ తరగతి పిల్లలకు శక్తి వారియర్స్ గ్రూప్ చేయడమైనది.

## భ్రమరాంభ గెస్ట్ హౌస్‌ను పరిశీలించిన జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్



**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 10, (రిపబ్లిక్ న్యూస్):**భారత ప్రధానమంత్రి ఈనెల 16న శ్రీశైలం పుణ్యక్షేత్రానికి పర్యటనకు రానున్న నేపథ్యంలో, జాయింట్ కలెక్టర్ శ్రీ సి. విష్ణు చరణ్ ఆదివారం భ్రమరాంభ గెస్ట్ హౌస్‌ను సందర్శించి అక్కడి ఏర్పాట్లు, వసతులను సమీక్షించారు. పర్యటన సందర్భంగా ఆయన గెస్ట్ హౌస్‌లో ఉన్న వసతి సదుపాయాలు, గదుల శుభ్రత, ఆహార వసతులు, మరియు నిర్వాహణ విధానాలను పరిశీలించి సంబంధిత అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. గెస్ట్ హౌస్ ప్రాంగణంలోని పారిశుద్ధ్యం, భద్రతా ఏర్పాట్లు, సిబ్బంది డ్యూటీలు వంటి అంశాలను పరిశీలించి తగిన సూచనలు చేశారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ మాట్లాడుతూ, “ప్రధానమంత్రి గారి శ్రీశైలం పర్యటన సందర్భంగా గెస్ట్ హౌస్‌లో వసతులను మెరుగుపరచడం అత్యంత ప్రాధాన్యంగా పరిగణిస్తున్నామన్నారు. సౌకర్యవంతమైన వసతి, పరిశుభ్రమైన వాతావరణం, మరియు సమర్థవంతమైన సేవలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గెస్ట్ హౌస్‌లో ఉన్న సదుపాయాలను ఆధునికంగా తీర్చిదిద్దే దిశగా మరమ్మతులు, అభివృద్ధి పనులు వెంటనే పూర్తిచేయాలని సూచించారు. విశిష్ట అతిథులకు సౌకర్యవంతంగా ఉండేలా విద్యుత్, నీటి సరఫరా, భద్రతా పర్యవేక్షణ వ్యవస్థలపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. ఆత్మకూరు ఆర్డీవో నాగజ్యోతి, దేవస్థాన అధికారులు జేసీ వెంట ఉన్నారు.

## గుర్తు తెలియని శవం లభ్యం --యస్ ఐ, నరేంద్ర కుమార్ రెడ్డి



**పాణ్యం ప్రతినిధి అక్టోబర్ 10,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)** మండలం పరిధిలోని తోగార్చేడు గ్రామ శివార్లలోని కుందూ నది బ్రిడ్జి వద్ద ఒక గుర్తు తెలియని మగ శవం నీళ్ళలో కొట్టుకుని రావడమైనది.సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు.శవం మగ వ్యక్తిగా మరియు వయస్సు సుమారు 35 నుండి 45 వరకు ఉండచ్చు. శవం కుందూ నదినీళ్ళలో పడి సుమారు 3 నుండి 5 రోజులు ఉండవచ్చు. శవం ఎత్తు సుమారు 5.5 అడుగులు ఉండచ్చు. శవం శరీరం పై నీలం రంగు ఆఫ్ టీ షర్ట్ తెల్లని కట్ బనియన్ దాని మీద లక్స్ అని రెడ్ అక్షరములు, దానికింద వీనస్ అని నీలం రంగు అక్షరములు, నలుపు రంగు ప్యాంటు, నీలం రంగు కడ్రాయర్ దాని మీద’ నవీన్, అను అక్షరములు కలవు. శవం శరీరం అంతా పాలిపోయి తెల్లగా ఉన్నది. సదరు వ్యక్తి గురుంచి ఎలాంటి సమాచారం తెలిసిన పాణ్యం ఎస్సై నరేంద్ర కుమార్ రెడ్డి నెంబర్ 9121101096 కి సమాచారం తెలపవలెను.

# మానసిక ఆరోగ్యం అవగాహన కీలకం

## ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ శ్రీ




**అనంతపురం వైద్యం, అక్టోబర్ 10, (రిపబ్లిక్ న్యూస్):** మనిషి మానసికంగా ఆరోగ్యంగా ఉన్నప్పుడే దేన్నైనా సాధించగలడు. ఇప్పుడున్న సమాజంలో చాలామందికి ఆరోగ్యంపై అవగాహన లేదు. ముఖ్యంగా యువత చెడు వ్యసనాలకు బానిసై నిండు నూరేళ్ల జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారు. ఇంకొందరు దారితప్పి జీవన ప్రయాణంలో ఒత్తిళ్లకు గురై ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. మానసిక ఆరోగ్యం కోసం వ్యాయామాలతో పాటు మానసిక వికాసానికి ఆరోగ్యం కీలకం. నేడు ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవ సందర్భంగా... నగరంలోని ప్రభుత్వ వైద్యకళాశాలలో ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం 2025 పురస్కరించుకుని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం ఇతివృత్తం “ సేవలకు ప్రాధాన్యత - విపత్తులు, అత్యవసర పరిస్థితుల్లో మానసిక ఆరోగ్యం “. ప్రకృతి వైపరీత్యాలు, అత్యవసర పరిస్థితులు వంటి సంక్షోభాల సమయంలో మానసిక ఆరోగ్య మద్దతును బలోపేతం చేయడం ముఖ్య ఉద్దేశమన్నారు. ప్రధానంగా మానసికంగా ఆరోగ్య సమస్యలున్నబాధితులకు మెరుగైన సేవలు కల్పించడానికి, మానసిక ఆరోగ్య సమస్యలు, వాటి నివారణలు, వారికి మద్దతు ఇవ్వడం, అవగాహన కల్పించడానికి ఈ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నమని ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ శ్రీ సూచించారు. ఈ సందర్భంగా మానసిక వైద్య విభాగ అధిపతి డాక్టర్ శారద మాట్లాడుతూ మానసిక అనారోగ్యాల హెచ్చరిక సంకేతాలు అయిన నిద్ర, తినే విధానాలలో మార్పులు, నిరంతర విచారం, సంఘవిద్రోహ ప్రవర్తన, మానసిక స్థితి మార్పులు ఇటువంటి లక్షణాలున్న వారికి తక్షణమే మానసిక ఆరోగ్యనిపుణులతో సహాయం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అధారిటీ సెక్రటరీ రాజశేఖర్ హాజరయ్యి మాట్లాడుతూ మానసిక ఆరోగ్యనికి సంబంధించిన చట్టపరమైన విషయాలపై అవగాహన కల్పించారు.మీ కుటుంబం మీ మానసిక శ్రేయస్సును మెరుగుపరచడానికి సరైన ఆరోగ్యకరమైన జీవనశైలిని నేర్చుకోవడం,మానసిక ఆరోగ్య సమస్యల పట్ల విశాల దృక్పథం కలిగి ఉండాలని ఇంచార్జి సూపరింటెండ్ డాక్టర్ శౌరీ సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శంకర్, మధు, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సుమన గోపీచంద్, మానసిక వైద్య విభాగం నుండి డాక్టర్ రవి కుమార్ , డాక్టర్ వరదరాజులు, పీజీ విద్యార్థులు డాక్టర్ కల్యాణ్, లక్ష్మి ప్రసన్న, యశ్వంత్, సోనాలి, మెడికల్ కాలేజ్ డాక్టర్లు , వైద్య విద్యార్థులు,నర్సింగ్ కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు.

# తుమ్మలూరు గ్రామంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం ఏర్పాటు

### :-వెటర్నరీ డాక్టర్- పి.భాస్కర్

### పాడి రైతుల ఆదాయం రెండింతలు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

### :- తుమ్మలూరు గ్రామ సర్పంచ్ వి.ప్రసాదరావు




**పాములపాడు అక్టోబర్-10 రిపబ్లిక్ న్యూస్:-** ఈ రోజు రాష్ట్రీయ గోకుల మిషన్ పథకంలో భాగంగా పాములపాడు మండలంలోని, తుమ్మలూరు గ్రామంలో పాములపాడు పశువైద్యశాల డాక్టర్ పి.భాస్కర్ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించడమైనది. 50 మంది రైతులకు చెందిన 9 ఆవులు, 47 గేదెలకు పరీక్షించడం జరిగింది,70 దూడలకు నట్టల నివారణ మందులు త్రాపడం జరిగింది, మరియు37 సాధారణ కేసులకు చికిత్స అందించడమైనది .పెయ్యదూడలు మాత్రం పొందేందుకు సెక్స్ సార్టెడ్ సెమెన్,కోళ్లకు ప్రతి గురువారం కొక్కెర తెగులు, వ్యాధి నిరోధక టీకాలు , జూనోటిక్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించడం జరిగింది.పశువులలో వచ్చే నట్టల నివారణ, వ్యాక్సినేషన్ ప్రాముఖ్యత ,మినీ గోకులాలు, ఉపాధి హామీ పథకం ద్వారా పశు గ్రాస పెంపకం, కేసిసి లోన్స్ పై అవగాహన కల్పించడం జరిగింది.అనంతరం వెటర్నరీ డాక్టర్ రవి శంకర్, డాక్టర్ సాయిలీల, డాక్టర్ అశోక్ లు పశువులను పరీక్షించి, చికిత్స చేసి మందులు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ప్రసాదరావు, వెటర్నరీ అసిస్టెంట్ శ్వేత, ఏహెచ్ఏ లు కవిత ,తిరుమలేష్, ప్రసన్న ,చాందిని,శ్వేత, పూజిత,గోపాల మిత్ర లు మున్వర్ భాష, భాస్కర్, వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ మరియు నాయకులు వెంకటేశ్వర రెడ్డి, సత్తిరెడ్డి, రైతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కౌమార దశలో ప్రత్యేక జాగ్రత్తలు తప్పనిసరి

## ఎమ్మెల్యే పరిటాల సునీత



**అనంతపురం చెన్నేకొత్తపల్లి, అక్టోబర్ 10,(రిపబ్లిక్ న్యూస్):** అమ్మాయిలు ఎందులోనూ తక్కువ కాదని.. ఎవరో ఏదో అనుకుంటారని మీరు రాజీ పడవద్దని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. చెన్నేకొత్తపల్లి మండల కేంద్రంలోని మోడల్ పాఠశాలలోఅంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం ఆర్డిఓ మహేష్, సిఐ శ్రీధర్ ఇతర అధికారులు పాల్గొన్నారు. విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ బాలికలకు అంతర్జాతీయ బాలికా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అమ్మాయిలు చదువుకునే సమయంలోనే ఒక ఉన్నతమైన లక్ష్యాన్ని పెట్టుకుని ముందుకు వెళ్లాలన్నారు. ఎవరో ఏదో అనుకుంటారని ఆగిపోవద్దని... అబ్బాయిల కంటే అమ్మాయిలు ఎందులోనూ తక్కువ కాదన్నారు. ఒకప్పుడు తాను వంటింటికి మాత్రమే పరిమితమని.. అనుకోకుండా తన భర్త మరణంతో రాజకీయాల్లోకి రావాల్సి వచ్చిందన్నారు. నామినేషన్ వేసేందుకు వెళ్లే సమయంలో ఏడు మంది చనిపోయారన్నారు. ఆ రక్తపు మడుగులోనే తాను వెళ్లి నామినేషన్ వేశానన్నారు. నాకు రాజకీయాలు వద్దు అనుకుంటున్న సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, తన కుటుంబ సభ్యుల సహకారంతో ముందుకు వెళ్లానని ఎమ్మెల్యే సునీత అన్నారు. అందుకే ఈరోజు ఈ స్థాయిలో ఉన్నట్లు చెప్పారు. తన కూతురు కూడా డాక్టర్ కావాలని పరిటాల రవి కోరుకున్నారని ఆ విధంగానే ఇప్పుడు గైనకాలజిస్ట్ అయ్యారన్నారు. ఒకప్పుడు తనకు చదువుకునేందుకు అవకాశాలు లేక మధ్యలోనే ఆగిపోయానన్నారు. కానీ ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదన్నారు. ప్రభుత్వం అన్ని విధాలుగా అమ్మాయిలు చదువును ప్రోత్సహిస్తోందన్నారు. దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని ముందుకు వెళ్లాలని సూచించారు. చిన్నవయసులో కొందరి మాటలు విని పక్కదారి పట్టే అవకాశం ఉంటుందని.. ఇలాంటి వాటి విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. తల్లిదండ్రులు మీపై ఎన్నో ఆశలు పెట్టుకొని చదివిస్తుంటారని.. ఆ ఆశల్ని వమ్ము చేయకుండా ఉన్నత శిఖరాలకు వెళ్లారని సూచించారు. ఇటీవల నిర్వహించిన డీఎస్సీలో ఎక్కువమంది మహిళలు ఉపాధ్యాయులుగా వచ్చారన్నారు. ఇలాంటి వారిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకెళ్లాలన్నారు. పాఠశాలల్లో కొన్ని అసౌకర్యాలు గమనించామని కచ్చితంగా ఆ సమస్యలు తీరుస్తామని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు వచ్చిన తర్వాత ఎన్నో పరిశ్రమలు వస్తున్నాయని ఇందులో మహిళలకు ఎక్కువగా అవకాశాలు ఉంటున్నాయన్నారు. మీరు కష్టపడి చదివి మంచి ఉద్యోగాల్లో స్థిరపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం అనంతరం స్థానికంగా ఉన్న కస్తూరిబా బాలికల పాఠశాలలో రూ.2.25 కోట్ల నిధులతో నిర్మిస్తున్న ఇంటర్మీడియట్ అదనపు భవనాల నిర్మాణాల పనులను ఎమ్మెల్యే సునీత, ఆర్డీవో పరిశీలించారు. భవనాల నిర్మాణం నాన్యతగా ఉండాలని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.

# ఉచిత మెగా వైద్య శిబిరం మీ ఆరోగ్యానికి మా సేవ

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ అక్టోబర్ 10 (రిపబ్లిక్ న్యూస్)**

తేదీ: ఈ నెల 11వ తేదీ, శనివారం సమయం: ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు స్థలం: వివిఎంసి కళ్యాణమండపం, కేదారేశ్వరపేట పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయము ఆధ్వర్యంలో,సుజనా ఫౌండేషన్, అను మై బేబీ హాస్పిటల్స్, ఆంధ్ర హాస్పిటల్స్, బెస్ట్ హాస్పిటల్స్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఉచిత మెగా వైద్య శిబిరం!ఈ శిబిరంలో క్రింది విభాగాలలో నిపుణులైన వైద్యుల సేవలు లభిస్తాయి:స్త్రీల ఆరోగ్య సమస్యలు ఆర్థోపెడిక్డెంటల్కంటి సంబంధిత పరీక్షలుజనరల్ ఫిజీషియన్ సేవలుగుండె సంబంధిత సమస్యలుశ్వాసకోశ సమస్యలుప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మేము కోరుతున్నాము.మీ ఆరోగ్యం మాకు ముఖ్యమైనది.

# నూతన జేసిగా అపూర్వ భరత్.

**కాకినాడ అక్టోబర్ 10 (రిపబ్లిక్ న్యూస్):**



కాకినాడ జిల్లా నూతన జాయింట్ కలెక్టర్ గా అపూర్వ భరత్ ఐఏఎస్ నియమితులయ్యారు. ప్రస్తుతం కాకినాడ జిల్లా జేసీగా ఉన్న రాహుల్ మీనా రాజమహేంద్రవరం మున్సిపల్ కమిషనర్ గా బదిలీ అయ్యారు.ఈ స్థానంలో ప్రస్తుతం ఎటపాక సబ్ కలెక్టర్ గా ఉన్న అపూర్వ భరత్ ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.అపూర్వ భరత్ త్వరలో బాధ్యతలు స్వీకరించనున్నారు.

# నందిగామ: వివాహ వేడుకకు హాజరైన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ అక్టోబర్ 10 (రిపబ్లిక్ న్యూస్)**

నందిగామ పట్టణానికి సమీపంలోని అనాసాగరం గ్రామంలో శుక్రవారం నాడు బలతోటి దేవదత్తం కుమార్తె పూజిత వివాహ వేడుకఘనంగా జరిగింది. ఈ సందర్భంగా, ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మున్సిపల్ చైర్పర్సన్ మండవ కృష్ణకుమారి మరియు కూటమి నేతలతో కలిసి ఈ వేడుకలో పాల్గొన్నారు.వారి కుటుంబ సభ్యులతో కలిసి నూతన వధువు పూజితకు అక్షింతలు వేసి, ఆశీర్వదించి, హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం అందరిని ఆకట్టుకుంది.

# మాజీ సర్పంచ్ కోట మరియమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ అక్టోబర్ 10 (రిపబ్లిక్ న్యూస్)**

చందర్లపాడు మండలం, తోటరావులపాడు గ్రామంలో మృతిచెందిన తోటరావులపాడు గ్రామ మాజీ సర్పంచ్ కోట మరియమ్మ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య శుక్రవారం నాడు ఆమె నివాసానికి చేరుకొని ఆమె పార్థివదేహాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా కూటమి నేతలతో కలిసి పూలమాల వేసి ఆమెకు నివాళులు అర్పించిన ఆమె, కోట మరియమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

# మన్నే కళావతి దేవస్థానం పాలక మండలి సభ్యురాలిగా నియామకం - శుభాకాంక్షలు తెలిపిన దేవినేని ఉమా



**ఎన్టీఆర్ జిల్లా గొల్లపూడి, అక్టోబర్ 10, (రిపబ్లిక్ న్యూస్)**

శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం పాలక మండలిలో సభ్యురాలిగా మన్నే కళావతి నియమితులయ్యారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ఆమెకు శుభాకాంక్షలుతెలిపారు.

శుక్రవారం నాడు విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలో నితన కార్యాలయంలో దేవినేని ఉమా, కళావతి ను దుశ్శాలువా తో సత్కరించారు. దేవస్థానం సేవలలో ఆమె మరింత కృషి చేసి భక్తుల సేవలో ఆమెను అంకితం చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో నందిగామ మండల %ఐణూ% అధ్యక్షుడు వీరంకి వీరాస్వామి, ప్రధాన కార్యదర్శి తోట నాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# నందిగామ హనుమంతుపాలెం లో ఆయుష్ హాస్పిటల్‌కి స్థల పరిశీలన





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ, అక్టోబర్ 10: (రిపబ్లిక్ న్యూస్)** నందిగామ నియోజకవర్గంలోని హనుమంతుపాలెం గ్రామంలో ఆయుష్ హాస్పిటల్ నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని శుక్రవారం నాడు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పరిశీలించారు. టిడ్కో ఇళ్ల సమీపంలోని స్థలాన్ని అధికారులతో కలిసి పరిశీలించిన ఆమె, ఆరోగ్య రంగ అభివృద్ధిలో ఇది కీలకమైన ముందడుగు అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "గత పాలనలో నిర్లక్ష్యం పాలైన ఈ ప్రాంతాన్ని పునరుత్థానానికి ఈ హాస్పిటల్ నిర్మాణం ఓ ప్రారంభం అవుతుంది. త్వరలో నిర్మాణ పనులు ప్రారంభమవుతాయి" అని హామీ ఇచ్చారు.ఈ పరిశీలనలో మున్సిపల్ చైర్పర్సన్ మండవ కృష్ణ కుమారి, ఆర్డీఓ, మున్సిపల్ కమిషనర్, అధికారులు, కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# నందిగామలో "సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్" ఎగ్జిబిషన్ ఘనంగా ప్రారంభం

**ఎలక్ట్రానిక్ వస్తువులపై భారీ డిస్కౌంట్లు %-% ప్రజలతో మమేకమైన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ, అక్టోబర్ 10: (రిపబ్లిక్ న్యూస్)** నందిగామ పట్టణంలోని గాంధీ సెంటర్లో శుక్రవారం నాడు "సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్" కార్యక్రమం అంతర్భాగంగా ఎలక్ట్రానిక్ వస్తువుల ఎగ్జిబిషన్ విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ప్రజలతో ఆప్యాయంగామమేకమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ %-%"సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్ పథకం సామాన్య ప్రజలకు పెద్ద ఊరట. దీని ద్వారా మధ్యతరగతి, తక్కువ ఆదాయ వర్గాల ప్రజలకు ఎలక్ట్రానిక్ వస్తువులు తక్కువ ధరలో లభిస్తున్నాయి. ఇది ప్రజల ఆర్థిక భారం తగ్గించడమే కాకుండా, స్థానిక వ్యాపార రంగానికి ఉత్తేజాన్ని ఇస్తోంది" అని అన్నారు. అలాగే ఈ తరహా కార్యక్రమాలు ప్రభుత్వ సంకల్పాన్ని ప్రతిబింబిస్తున్నాయని, ప్రజల సంక్షేమమే తమ ప్రభుత్వ ప్రాధాన్యత అని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్పర్సన్ మండవ కృష్ణకుమారి, కూటమి నేతలు, సిటీఓ, ఆర్డీఓ, మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ అధికారులు, వ్యాపార ప్రతినిధులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ం

# గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి కేడీసీసీ బ్యాంక్ ప్రతిష్టాత్మక చర్యలు - నెట్టెం రఘురామ్





**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట అక్టోబర్ 10 (రిపబ్లిక్ న్యూస్)**కృష్ణా జిల్లా జగ్గయ్యపేటలో కేడీసీసీ బ్యాంక్ ఆధ్వర్యంలో జరిగిన సమీక్షా సమావేశంలో బ్యాంకు అధ్యక్షులు, మాజీ మంత్రి నెట్టెం శ్రీరఘురాం మాట్లాడుతూ %-% గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. వ్యవసాయం, %మీవీజు%, సొసైటీ అభివృద్ధి, రుణాల విస్తరణ, సూర్యఘర్ పథకం, ఆధునిక వ్యవసాయ పద్ధతుల అమలు లో బ్యాంక్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.బ్యాంకు సేవలను గ్రామాల నాటివరకు విస్తరించి, రైతులు, యువత, వ్యాపారులకు అవసరమైన ఆర్థిక మద్దతు అందించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రారంభించినట్లు వెల్లడించారు.

# గూడపాటి సరోజిని దేవి కి దేవస్థాన పాలక మండలి సభ్యురాలిగా నియామకం

**శుభాకాంక్షలు తెలిపిన టిడిపి సీనియర్ నేత దేవినేని ఉమా**





**ఎన్టీఆర్ జిల్లా గొల్లపూడి, అక్టోబర్ 10, (రిపబ్లిక్ న్యూస్)** శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థాన పాలక మండలిలో సభ్యురాలిగా గూడపాటి సరోజిని దేవి నియమితులయ్యారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు శుభాకాంక్షలు తెలిపారు.శుక్రవారం నాడు విజయవాడ రూరల్ మండలం గొల్లపూడి సాయిపురం కాలనీలో గూడపాటి పద్మశేఖర్, సరోజిని దేవి దంపతులను వారి నివాసంలో కలుసుకున్న దేవినేని ఉమా, వారిని సత్కరించారు. ఈ సందర్భంగా దుశ్శాలువలతో సత్కరించి, దేవస్థానం సేవలలో మరింత కృషి చేసి భక్తుల సంక్షేమానికి పాటుపడాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

# "బాధితుడికి భరోసా -జనసేన నేతలు పరామర్శ"



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట అక్టోబర్ 10 (రిపబ్లిక్ న్యూస్)**

"జగ్గయ్యపేట పట్టణంలోని చెరువు బజారుకు చెందిన కన్నా వెంకటేశ్వర్లు ఇటీవల అక్కడ జరిగిన దాడిలో గాయపడ్డారు. ఈ విషయం తెలిసిన అనంతరం, ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను మరియు ఆయన తనయుడు, యువ నాయకుడు సామినేని వెంకటకృష్ణ ప్రసాద్, వెంకటేశ్వర్లు ని వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు."

**"ఒక కుటుంబం - ఒక వ్యవస్థాపకుడు" నినాదంతో**

# జీవనోపాధి యూనిట్ల బ్రోచర్లు పంపిణీ





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ అక్టోబర్ 10 (రిపబ్లిక్ న్యూస్)**

నందిగామలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు "ఒక కుటుంబం – ఒక వ్యవస్థాపకుడు" నినాదాన్ని ముందుకు తీసుకుంటూ, నందిగామ పురపాలక సంఘ కార్యాలయం లో మెప్మా విభాగం ఆధ్వర్యంలో జీవనోపాధి యూనిట్ల బ్రోచర్లను పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ జి. లోవరాజు ముఖ్య అతిథిగా పాల్గొని, అర్హత కలిగిన అభ్యర్థు లకు బ్రోచర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, "ప్రతి అర్హుడైన దరఖాస్తుదారుడికి జీవనోపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం కొనసాగుతోంది" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో మెప్మా విభాగానికి చెందిన సిబ్బంది సైతం పాల్గొన్నారు.

# "మానసిక ఆరోగ్యమే సమాజ ఆరోగ్యం : టెలీ మానస్‌తో కొత్త దారిలో ఆంధ్రప్రదేశ్"







**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ అక్టోబర్ 10 (రిపబ్లిక్ న్యూస్)**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వ సహకారంతో, మానసిక ఆరోగ్య సేవల విప్లవాన్ని తెచ్చేందుకు ముందు కొచ్చింది. టెలీ మానస్ కార్యక్రమం ద్వారా అత్యున్నత నాణ్యత గల మానసిక ఆరోగ్య సేవలను అందిస్తూ ప్రతి జిల్లాలో మెంటల్ హెల్త్ కేంద్రాలుఏర్పాటు చేస్తూ రాష్ట్రం దేశంలో ఎక్కడా లేని విధంగా అభివృద్ధి చెందుతోంది. మానసిక రుగ్మతలను తొలగించేందుకు సకాలంలో గుర్తింపు, సరైన చికిత్స అందించడం ముఖ్యమని, సమాజం మొత్తం భాగస్వామ్యంతో మానసిక ఆరోగ్య పట్ల అవగాహన పెంపొందించడం అత్యవసరం అని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ హైలైట్ చేశారు. ఇందులో ఇండ్లస్ హాస్పిటల్స్ ముఖ్య భాగస్వామి గా, టెలీ మానస్ సేవలను స్త్రీ, పురుషుల అందరికీ సులభంగా అందుబాటులో ఉంచేందుకు విశేషమైన సహాయం అందిస్తోంది.

# జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ రైస్ మిల్లర్లతో కీలక సమావేశం

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ అక్టోబర్ 10 (రిపబ్లిక్ న్యూస్)**



జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ జిల్లా పౌర సరఫరాల అధికారి, రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. రైస్ మిల్లర్లకు అక్టోబర్ 15వ తేది వరకు బ్యాంక్ గ్యారంటీలు సమర్పించాలని, ఖాళీ గన్నీ బస్తాలు కొనుగోలు కేంద్రాలకు పంపాలి, ధాన్యం ట్రక్కులను 24 గంటల్లో FIFO పద్ధతిలో అన్‌లోడ్ చేసి, ప్యాడీ ప్రొక్యూర్‌మెంట్ పోర్టల్‌లో వెంటనే ట్రక్ షీట్లు అక్నాలెడ్జ్ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో 2 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సమయానికి కొనుగోలు చేయడం ఈ సమావేశంలో ముఖ్యాంశం.

# నందిగామలో టపాకుల దుకాణాల భద్రతపై సమీక్షా సమావేశం - అక్టోబర్ 16 చివరి తేదీగా నిర్ణయం





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ అక్టోబర్ 10 (రిపబ్లిక్ న్యూస్)**నందిగామ: దీపావళి పండుగను దృష్టిలో ఉంచుకుని నందిగామ రెవెన్యూ డివిజనల్ అధికారి %ఖ%. బాలకృష్ణ ఆధ్వర్యంలో ఈరోజు టపాకుల తాత్కాలిక విక్రయ దుకాణాలపై సమీక్షా సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో, టపాకుల దుకాణాల లైసెన్సుల మంజూరు ప్రక్రియ, భద్రతా ప్రమాణాల అమలు మరియు ప్రజల రక్షణ చర్యలపై విపులంగా చర్చ జరిగింది. లైసెన్సు దరఖాస్తులు సమర్పించేందుకు చివరి తేదీని అక్టోబర్ 16, 2025గా నిర్ణయించారు. బాలకృష్ణ మాట్లాడుతూ, "పటాకుల విక్రయ కేంద్రాలు తప్పనిసరిగా ప్రభుత్వం జారీ చేసిన అగ్నిమాపక నిబంధనలు, విద్యుత్ భద్రతా ప్రమాణాలు, మరియు ప్రజల భద్రతకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలి," అని సూచించారు. లైసెన్సు లేకుండా దుకాణాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో నందిగామ ఏసీపీ తిలక్, తహసీల్దార్లు, పోలీస్ మరియు ఫైర్ సిబ్బంది, ఎలక్ట్రిసిటీ శాఖ అధికారులు, మరియు మున్సిపల్ కమీషనర్లు హాజరై సంబంధిత అంశాలపై మేథాస్పదంగా చర్చించారు.

# బీసీ రిజర్వేషన్ పై బీజేపీ, బీఆరెఎస్ కుట్ర

## ఇంప్లీడ్ పిటిషన్ దాఖలు చేయని బీజేపీ, బీఆర్ఎస్ -తీవ్రంగా ఖండించిన వెంకటేష్ మహారాజ్

**బషీరాబాద్ అక్టోబర్ 10( ప్రజా రిపబ్లిక్ )**

స్థానిక ఎన్నికలపై హైకోర్టు స్టే ఇవ్వడంతో శుక్రవారం వెంకటేష్ మహారాజ్ తన నివాసంలో పత్రిక సమావేశంలో తీవ్రంగా ఖండించారు, బీసీ రిజర్వేషన్లు పై బిజెపి బీఆర్ఎస్ కుట్రలు చేస్తున్నాయని బీసీ రిజర్వేషన్ పిటిషన్ లు దాదాపు 60 మంది దాకా అన్ని పార్టీలు, స్వచ్ఛంద సంఘాలు ఇంప్లీడ్ అయినా కేవలం బిజెపి బీఆర్ఎస్ లు పిటిషన్ దాఖలు చేయలేదని బీసీలను మోసం చేస్తున్న పార్టీలు బీఆర్ఎస్, బీజెపి లేనని.. రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక్కరే బీసీ రిజర్వేషన్ల పట్ల పట్టువదలని విక్రమార్కుడిల ప్రయత్నిస్తున్నారని ఈ సందర్భంగా తెలిపారురిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదన్నది సుప్రీంకోర్టు ఆదేశం మాత్రమే జీఓ కు మూలమైన చట్టాన్ని సవాల్ చేయకుండా జీవోను మాత్రమే ఛాలెంజ్ చేయడం కుదరదని రిజర్వేషన్ల గరిష్ట పరిమితి 50 శాతం దాటకూడదు అని సుప్రీంకోర్టు ఆదేశమే తప్పితే రాజ్యాంగంలో ఎక్కడా ఎలాంటి నిబంధన పరిమితి విధించలేదనిడేటా ఆధారంగా ప్రభుత్వానికి, శాసన వ్యవస్థకు తగిన నిర్ణయం తీసుకునే అధికారం ఉందని



2018లో తెలంగాణ పంచాయితీరాజ్ చట్టం పాసైన సమయంలో ఈ కసరత్తు జరగలేదని2019లో ఈడబ్లుఎస్ 10% రిజర్వేషన్లు దేశవ్యాప్తంగా అమల్లోకి వచ్చాయి. ఫలితంగా మొత్తం రిజర్వేషన్లు 50% దాటి అదనంగా 10 %.. అంటే మొత్తం రిజర్వేషన్ల శాతం 60 శాతానికి చేరుకుంది. గవర్నర్ కి పంపిన బిల్లును ఆమోదించలేదు, అలాగని వెనక్కి పంపనూ లేదు గవర్నర్ కి బిల్లును పంపి నెల కాదు, 6 నెలలు గడిచాయి చట్టాన్ని సవాల్ చేయకుండా.. కేవలం ఆ చట్టం ఆధారంగా జారీ చేసిన జీవోపై మాత్రమే అభ్యంతరాలు చెబుతూ పిటిషనర్ల వాదనలు జరిగాయిబిల్లులు పాస్ చేసే విషయంలో చట్ట సభల్లో భిన్నాభిప్రాయాలు, గొడవలు ఉంటాయి కానీ ఈ బిల్లును అన్ని పార్టీలు ఏకాభిప్రాయంతో ఆమోదించి పాస్ చేశాయి.ఎంతో మంది 42% రిజర్వేషన్లు కోసం ఎన్నో బీసీ సంఘాలు, స్వచ్ఛంద సంఘాలు, దాదాపు 60 మంది దాకా అన్ని పార్టీలు ఇంప్లిఎడ్ పిటీషన్ వేయగా కేవలం %దీ=ూ, దీజీూ% లు ఇంప్లీడ్ పిటిషన్ దాఖలు చేయలేరు ఇందులోనే వారి చిత్తశుద్ధి తెలుస్తుంది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్, తాండూర్ ఎమ్మెల్యే బి మనోహర్ రెడ్డి పై పూర్తి నమ్మకం ఉంది.బీసీ లకు న్యాయం కాంగ్రెస్ పార్టీతో నే అవుతుంది అని హైకోర్టు అడిగిన అన్ని రకాల వివరాలు అందించి కోర్ట్ ను ఒప్పించి వీలైతే సుప్రీం కోర్టు కి వెళ్లి న్యాయం జరిగేలా చర్యలు ప్రభుత్వం చేపడుతుందని నమ్మకం ఉందని ఈ సందర్భంగా తెలిపారు.

# తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

## - జగ్గయ్యపేట వసతి గృహంలో ఆర్వో ప్లాంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)





**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట అక్టోబర్ 10 (రిపబ్లిక్ న్యూస్)**

జగ్గయ్యపేట పట్టణంలోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమశాఖ సమీకృత బాలికల వసతి గృహాన్ని ఇటీవల ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) సందర్శించారు. ఈ సందర్శనలో విద్యార్థులతో ముఖాముఖి సంభాషిస్తూ, వారు ఎదుర్కొం టున్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ముఖ్యంగా తాగునీటి సమస్య ను ప్రస్తావించగా, ఎమ్మెల్యే తక్షణమే స్పందిస్తూ, ఆర్.కే. మెడిస్ లేబొరేటరీస్ %వీణ% ను సంప్రదించి హాస్టల్ కోసం ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేయమని అభ్యర్థించారు. ఆర్.కే.మెడిస్ లేబొరేటరీస్ వారి సౌజన్యంతో రూ.1,50,000/- విలువైన 500 లీటర్ల సామర్థ్యం గల ఆర్వో వాటర్ ప్లాంట్ హాస్టల్ లో ఏర్పాటు చేయబడింది. శుక్రవారం ఈ ప్లాంట్‌ను ఎమ్మెల్యే చేతుల మీదుగా అధికారికంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ: “విద్యార్థుల ఆరోగ్యం మరియు శ్రేయస్సు నాకు అత్యంత ప్రాధాన్యం. తాగునీరు వంటి మౌలిక అవసరాలు అందుబాటులో ఉండేలా ప్రభుత్వ తరపున అన్ని రకాల చర్యలు తీసుకుంటాము. విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటూ, బాగా చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలనే ఆశయంతో పని చేస్తున్నాను,” అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు: జగ్గయ్యపేట %హాజూ% చైర్మన్ ధూళిపాళ్ల లక్ష్మణరావు పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మైనేని రాధాకృష్ణ29వ వార్డు కౌన్సిలర్ కంచేటి గీతారాణి వేదాద్రి సర్పంచ్ గుడారు పేరయ్యబాయ్స్ హైస్కూల్ ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు %ూణ% శ్రీనివాసరావు, ఆర్.కే. మెడిస్ లేబొరేటరీస్ సభ్యులు, మరియు విద్యార్థులు

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేసిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య





**ఎన్టీఆర్ జిల్లా వత్సవాయి, అక్టోబర్ 10: (రిపబ్లిక్ న్యూస్)**

వత్సవాయి మండలం, వత్సవాయి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదోతరగతి చదువుతున్న 110 మంది విద్యార్థులకు గణిత సంబంధిత “గణిత దీప్తి” స్టడీ మెటీరియల్‌ను ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ముఖ్య అతిథిగా హాజరై అందజేశారు. ఈ మెటీరియల్‌ను పాఠశాల గణిత ఉపాధ్యాయులు కాకాని శ్రీనివాస్ రావు,వెంకట్ రెడ్డి మరియు పులి శ్రీనివాసరావులు సమకూర్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తాతయ్య మాట్లాడుతూ, “ప్రభుత్వ పాఠశాలలో పని చేసే ఉపాధ్యాయులు డీఎస్సీ వంటి కఠినమైన పోటీలలో విజయం సాధించిన వారై ఉండి, ప్రతిభా వంతులుగా ఉంటారని విద్యార్థులు వారి బోధనను శ్రద్ధగా వినాలని,” సూచించారు. “తాము కూడా ప్రభుత్వ బడిలో చదివి, కష్టపడి వృద్ధిలోకి వచ్చానని, ప్రభుత్వం అందిస్తున్న విద్యా సంక్షేమ పథకాల వలన మీరు కూడా మీ లక్ష్యాలను చేరుకోగలరని,” అన్నారు. విజ్ఞానాన్ని పెంపొందిం చుకునే దిశగా సెల్ ఫోన్లను ఉపయోగించాలనే సూచనతో పాటు, పాఠశాల కోసం త్వరలోనే డైనింగ్ హాలు మరియు సీసీ కెమెరాలను ఏర్పాటు చేయనున్నట్లు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు మార్కపుడి బాబురావును ఘనంగా సన్మానించారు. అనంతరం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (%ూ+ఫీ%) ఆధ్వర్యంలో జరుగుతున్న మండల స్థాయి క్రీడల పోటీలను ఎమ్మెల్యే ప్రారంభించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా చురుగ్గా పాల్గొనాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వడ్లమూడి రాంబాబు, చిట్టూరి రమేష్, నెల్లూరి శ్రీను, ఉప్పుగండ్ల రాధాకృష్ణ, చెన్న బాలకృష్ణ, సాగర్ల కృష్ణవేణి, నర్మనేని శ్రీను, కనతాల రామకృష్ణ, ఎంఈఓ నాగరాజు, గద్దం నాగరాజు, కంభంపాటి పుల్లారావు, దారిల్లి చిరంజీవి, జొన్నల రామ కోటేశ్వరరావు, వంకాయలపాటి శ్రీను, పాఠశాల ప్రధానోపాధ్యా యులు అనితశ్రీ, స్టాఫ్ సెక్రటరీ అద్దంకి సుధాకర్, గ్రామ పెద్దలు మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా విస్తృత స్థాయి సంస్థాగత సమావేశానికి

## ముఖ్య అతిధులుగా రీజినల్-కో- ఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

**ఓర్వకల్ ప్రతినిధి, అక్టోబర్ 10, (రిపబ్లిక్ న్యూస్)**

శుక్రవారం నంద్యాల లోని ఆర్కే కన్వెన్షన్ హాల్ నందు జిల్లా విస్తృత స్థాయి సంస్థాగత సమావేశం నిర్వహించడం జరిగింది.. వైఎస్ఆర్సిపి చేపట్టిన కోటి సంతకాల సేకరణ పోస్టర్ ను పార్టీ ముఖ్య నేతలు ఆవిష్కరించారు.కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ.స్థానిక గ్రామాల్లో ఏ విధంగా కమిటిలు ఏర్పాటు చేయాలి పార్టీ ఏ విధంగా బలోపేతం చేయాలనే ఉద్దేశంతోనే మా నాయకుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన ఆదేశం మేరకు రీజినల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి అధ్యక్షతన జిల్లా విస్తృత స్థాయి సంస్థగత సమావేశం నిర్వహించడం జరిగింది.మండల మరియు గ్రామలలో కమిటీలు ఏర్పాటు చేయడానికి ప్రతి ఒక్క నియోజకవర్గం ఇంచార్జి మరియు నాయకులు అందరూ కలిసి ప్రతి ఒక్క గ్రామానికి వెళ్ళి ఈ రోజు నుండి గ్రామాలకు వెళ్లి కమిటిలను ఏర్పాటు చేయాలి.దానితో పాటు తెలుగుదేశం పార్టీ వారు మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ, ఎక్సైస్ పాలసీలో మొత్తం ఎంత మంది నకిలీ మద్యం సేవించి ఆరోగ్యం చెడిపోయి ఎంత మంది చనిపోయి అన్యాయమైపోయారో అటువంటి విషయాన్ని





కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండి నకిలీ మద్యం తయారుచేసిన తెలుగుదేశం పార్టీ నాయకులు ముద్దాయిలు గా ఉన్నారు.దానిని కప్పి పుచ్చుకోవడానికి ఇంకోరిమీద చెప్పే పరిస్థితులలో తెలుగుదేశం నాయకులు,పచ్చ మీడియా ఉన్నాయి అంటే మనం ఒక్కసారి ఆలోచించాలి.కూటమి ప్రభుత్వం చేస్తున్న అన్యాయాలను ప్రజలకు తెలియజేయాలి.ఈరోజు మెడికల్ కాలేజీలు ప్రభుత్వంగా మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేస్తే. పేద ప్రజలఅందరికి కూడా ఉచిత వైద్యంతో పాటు పేద విద్యార్థులు కూడా చదవడానికి అవకాశం ఉంటుంది,కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేస్తే వారు డబ్బుల కోసం పేద ప్రజలు ఆస్తులను అమ్ముకొనే పరిస్థితి వస్తుంది అని వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజి ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో నంద్యాల పార్లమెంట్ పరిశీలకురాలు ఎమ్మెల్సీ కల్పలత రెడ్డి గారు,నంద్యాల మాజీ ఎంపీ పోచ బ్రహ్మానంద రెడ్డి కర్నూల్ పార్లమెంట్ పరిశీలకులు గంగుల ప్రభాకర్ రెడ్డి ఎమ్మెల్సీ ఇషాక్ భాషా మాజీ ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే శిల్ప చక్రపాణి రెడ్డి గారు, బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామి రెడ్డి గారు,నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్ప రవిరెడ్డి ,ఆళ్లగడ్డ మాజీ ఎమ్మెల్యే గంగుల నాని, నందికొట్కూరు ఇంచార్జి దార సుదీర్ మరియు నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలు ఏర్పాట్లపై సమీక్ష సమావేశం

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ అక్టోబర్ 10 (రిపబ్లిక్ న్యూస్)**



విజయవాడ డివిజన్ సబ్ కలెక్టర్ కావూరి చైతన్య శుక్రవారం తన కార్యాలయంలో ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల మేనేజర్, జిల్లా పౌర సరఫరాల అధికారి, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. సబ్ కలెక్టర్ గత రబీ సీజన్ లో ఎదురైన సమస్యలను ప్రస్తావిస్తూ, ఈసారి అటువంటి పొరపాట్లు పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రైతులకు ప్రభుత్వ విధానాలు, నిబంధనలను తెలియజేయ డానికి మండల స్థాయిలో సమావేశాలు నిర్వహించాలని తెలిపారు. అధికారులందరూ తమ విధుల్లో అప్రమత్తంగా ఉండి, ప్రజలకు ఎలాంటి అవగాహన లోపం కలుగకుండా చూసుకోవాలని ఆదేశించారు.ఇంకా, ధాన్యం ట్రక్కులు చేరిన 24 గంటల్లోపు %ఖీ×ఖీూ% విధానం లో అన్‌లోడ్ చేసి, వెంటనే ట్రక్ షీట్లను ప్యాడీ ప్రొక్యూర్‌మెంట్ పోర్టల్ లో అప్‌లోడ్ చేయాలని స్పష్టం చేశారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో 2 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం లక్ష్యంగా ఉన్నదని, అధికారులందరూ తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తించాలని సూచించారు.

## నందిగామ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కోటి సంతకాల ఉద్యమం ప్రారంభం



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ అక్టోబర్ 10 (రిపబ్లిక్ న్యూస్)**

ఎన్టీఆర్ జిల్లా నందిగామలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ప్రారంభమైంది. పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో డా.మొండితోక జగన్మోహనరావు పార్టీ నాయకు లతో కలిసి పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “ఈ ఉద్యమం నేటి నుంచి 45 రోజులపాటు కొనసాగుతుంది” అని తెలిపారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీ కరణ చేయాలన్న యత్నాలను వ్యతిరేకిస్తూ ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఈ ఉద్యమం ప్రారంభించామన్నారు. “ప్రజా ఉద్యమం ప్రారంభించి గవర్నర్ దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్తాం. మెడికల్ కాలేజీలపై చంద్రబాబు కుట్రలకు అడ్డుకట్ట వేయాలన్న బాధ్యతను వైఎస్సార్సీపీ భుజాలపై వేసుకుంది” అని అన్నారు.డా.జగన్మోహనరావు పేర్కొన్నట్లు, ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఈ ఉద్యమానికి మద్దతుగా నర్సీపట్నం పర్యటన నిర్వహించారని చెప్పారు.దేశవ్యాప్తంగా సూపర్ స్పెషాలిటీ వైద్యుల కొరత ఉన్న సమయం లో, పేదలకు మెరుగైన వైద్యం అందించాలన్న లక్ష్యంతో గత ఐదేళ్లలో ఎన్నో మెడికల్ కాలేజీ లు ఏర్పాటు చేశామనిఅన్నారు. కానీ చంద్రబాబు ఈ వ్యవస్థను వెనక్కి తిప్పేందుకు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. “ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేసే ఉపాయ కుట్రను చంద్రబాబు ముందుకు తీసుకెళ్తున్నాడు. ప్రతి ఒక్కరు ఈ కుట్రను ఖచ్చితంగా తిప్పి కొట్టాలి” అని ఆయన ప్రజలను కోరారు.

## ఐదవ సచివాలయంలో సూపర్ జీఎస్టీపై అవగాహన కార్యక్రమం



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ అక్టోబర్ 10 (రిపబ్లిక్ న్యూస్)**

నందిగామ ప్రభుత్వ విప్ మరియు స్థానిక శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య ఆదేశాల మేరకు నందిగామ పట్టణ ఐదవ సచివాలయ పరిధిలో సూపర్ జీఎస్టీ కార్యక్రమంపై అవగాహన కల్పించేందుకు కరపత్రాల పంపిణీ చేపట్టారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి స్వయంగా పాల్గొనికరపత్రాలను పంపిణీ చేశారు. ప్రజల్లో పన్నుల గురించి అవగాహన పెంపొందిం చాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ ప్రముఖ నాయకులు గోపు పూర్ణ, అన్నం బుచ్చి బాబు, రాటకొండ రమణ, వీసం జగదీష్ మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడిందని నిర్వాహకులు తెలిపారు.

## గుత్తిలో స్కాడ్వేస్ జలది ప్రాజెక్ట్ సందర్శించిన ఆస్ట్రేలియా వ్యాప్టెక్ వైస్ ప్రెసిడెంట్




**గుత్తి అక్టోబర్ 10 (రిపబ్లిక్ న్యూస్)**



అనంతపురం జిల్లా గుత్తి మండలంలో సేవలందిస్తున్న జలది ప్రాజెక్టు ద్వారా జరిగిన పనులన్నీ వ్యాప్టెక్ ఇండియన్ రైల్వేస్ మరియు స్కాడ్వేస్ ఎన్జీవో ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీ నారాయణ హెగ్డే పనుల తీరును మరియు చెక్ డ్యామ్లను మరియు పాండ్ల అన్ని సందర్శించి జరిగిన పనులపై వారు సంతృప్తిని వ్యక్తం పరిచారు ఆస్ట్రేలియా వ్యాప్టేక్ వైస్ ప్రెసిడెంట్ సందర్శించడం జరిగినది స్థానిక సిబ్బంది అయినా టీం లీడర్ బాలాజీ , ఫీల్డ్ అసోసియేట్లో జాకీర్ భాష ,కలందర్ భాష శివకుమార్ ,తన్వర్ , అరుణకుమారి, అరుణ మరియు స్థానిక రైతులతో వారు ముచ్చటించి పనులు త్వరితగతిన జరిగి నీరు నిల్వ ఉన్నందున వారు రైతులతో జరిపిన ముఖాముఖి కార్యక్రమంలో సిబ్బందికి అభినందలు తెలియజేశారు భవిష్యత్తులో కూడా వారి సహకారం అందిస్తామని తెలియపరిచారు ఈ కార్యక్రమంలో సుధాకర్ కొత్తపేట, సుంకన్న లచ్చన్న పల్లి , గోపి కొత్తపేట ఫీల్డ్ అసిస్టెంట్ కిరణ్ సూరి వన్నె దొడ్డి, ధర్మాపురం బస్నేపల్లి ప్రాజెక్టు గ్రామ రైతులు పాల్గొన్నారు

రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888



## వైయస్సార్ పార్టీ నాయకుడు మృతి కి ఆర్థిక సాయం



**రామకుప్పం మండలం రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 10**
రామకుప్పం మండలం వీర్నమల పంచాయతీ పుల్లెగానూరు గ్రామానికి చెందిన యువ నాయకుడు వార్డ్ సభ్యుడు మురళి గుండెపోటు వలన మరణించడం జరిగినది వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వీరన్, మల్లపెద్దతండ చిక్కులపల్లి తండా గుంటూరు తండా వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యులు %=హ%,30,000/రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగినది ఈ కార్యక్రమానికి మాజీ మండల కన్వీనర్ బాబు రెడ్డి గారు చంద్ర రెడ్డి గారు సర్పంచ్ మోహన్ నాయక్ ఇతర వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యులు కార్యకర్తలు అందరూ మాజీ ఎంపీపీ సుబ్రహ్మణ్యం యశ్వంత్ రెడ్డి యూత్ సర్పంచ్ ఆధ్వర్యంలో పాల్గొనడం జరిగినది

# డప్పు కళాకారుల ఐక్యమత్యమే శక్తి - కన్నన్

**కుప్పం రిపబ్లిక్ న్యూస్, అక్టోబరు 10 :**
కుప్పం నియోజకవర్గ పరిధిలోని డప్పు కళాకారుల సమస్యల పరిష్కారానికి వారి ఐక్యమత్యమే ప్రధాన మార్గమని దళిత నాయకులు, దళిత యువజన సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కన్నన్ తెలిపారు. శుక్రవారం కుప్పం పట్టణంలోని శ్రీ రాజావారి పార్కు లోని కమ్యూనిటీ భవనంలో మండల పరిధిలోని డప్పు కళాకారులు సమావేశమయ్యారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కన్నన్‌ను డప్పు కళాకారులు ఘనంగా సన్మానించారు. అనంతరం కళాకారులు తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. వారికి ప్రభుత్వం తరఫున అందవలసిన వివిధ రకాల ప్రయోజనాలు, పథకాలు ఇంకా చేరని విషయాన్ని వివరించి సహకరించాలని కోరారు. దీనిపై స్పందించిన కన్నన్ మాట్లాడుతూ "డప్పు కళాకారుల సమస్యలు ఎంతో కాలంగా విస్మృతిలో పడ్డాయి. ఇప్పుడు మీరు అందరూ



ఒక వేదికగా ఐక్యంగా నిలిస్తే ప్రభుత్వం దృష్టిని ఆకర్షించడం సులభం అవుతుంది. ప్రత్యేక డప్పు కళాకారుల సంఘం ఏర్పాటుకు నేను స్వయంగా ముందుండి కృషి చేస్తాను" అని తెలిపారు. అలాగే ఈ సమస్యలను ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ మునిరత్నం, పీకేఎం



అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు సహకారంతో ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.
డప్పు కళాకారుల కళాత్మక ప్రతిభను సంరక్షించడంతో పాటు వారి కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించే విధంగా పథకాలను అందించేందుకు కృషి చేస్తానని కన్నన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో డప్పు కళాకారులు, స్థానిక దళిత నాయకులు, యువజన సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

# నార్కోటిక్స్, యాంటీబయాటిక్స్ వినియోగంపై అవగాహన

### ఫార్మా ట్రేడర్స్‌కు జీఎస్టీ 2.0 మార్గదర్శకాలు

**కుప్పం, రిపబ్లిక్ న్యూస్అక్టోబరు 10**
కుప్పం పట్టణంలో కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫార్మా ట్రేడర్లు, మెడికల్ షాపులు, ఔషధ వ్యాపారుల కోసం అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో నార్కోటిక్స్, యాంటీబయాటిక్స్ సరైన వినియోగం, అలాగే ఔషధ వ్యాపార రంగంలో అమలు కానున్న జీఎస్టీ 2.0 మార్గదర్శకాలపై విస్తృత చర్చ జరిగింది.
కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ ఉపాధ్యక్షులు పి.ఎస్. మునిరత్నం, పీకేఎం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ సురేష్ బాబు, కుప్పం ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మరమ్మత్, టిటిడి బోర్డు సభ్యులు శాంతారామ్, మున్సిపల్ చైర్మన్ సెల్వరాజు తదితరులు పాల్గొన్నారు.
ముఖ్య అతిథులు మాట్లాడుతూ నార్కోటిక్ మరియు మానసిక ప్రభావం కలిగించే మందుల దుర్వినియోగం



సమాజానికి తీవ్ర ముప్పు అని తెలిపారు. ఇలాంటి మందుల విక్రయంలో ఫార్మసిస్టులు నిబంధనలు కచ్చితంగా పాటించాలని సూచించారు. వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు విక్రయించడం చట్టవిరుద్ధమని, ప్రజల ఆరోగ్య భద్రతను కాపాడడంలో ఇది కీలకమని పేర్కొన్నారు. యాంటీబయాటిక్స్ అధిక వినియోగం వల్ల ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న యాంటీబయాటిక్ రెసిస్టెన్స్ సమస్యపై ప్రత్యేక అవగాహన కల్పించారు. వైద్యులు సూచించిన విధంగానే యాంటీబయాటిక్స్



వాడాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.
జీఎస్టీ 2.0 అమలుతో ఫార్మా వ్యాపార రంగంలో జరగనున్న మార్పులు, డిజిటల్ ఇన్వాయిసింగ్, పన్ను పారదర్శకత, లైసెన్సింగ్ నిబంధనలపై వాణిజ్య పన్ను శాఖ అధికారులు వివరించారు. వ్యాపారులు కొత్త విధానాలను సక్రమంగా అమలు చేసేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఫార్మసిస్టులు, మెడికల్ ప్రతినిధులు, ఔషధ వ్యాపారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కుప్పం పోస్ట్ ఆఫీస్ ఎదుట పోస్టల్ ఉద్యోగుల నిరసన



**కుప్పం రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 10**
పోస్టల్ యూనియన్ నేషనల్ జనరల్ సెక్రటరీ మహదేవయ్యను సర్వీసు నుండి తొలగించడం దారుణమని, ప్రభుత్వం కక్షగట్టి అతన్ని తొలగించిందని ఆరోపించారు. వెంటనే మహదేవయ్యను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పోస్టల్ ఉద్యోగుల పని భారాన్ని తగ్గించి కనీస వేతనాలు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. మహదేవయ్యను విధుల్లోకి తీసుకునేంత వరకు నిరసన కార్యక్రమాలు దేశవ్యాప్తంగా జరుగుతాయని పోస్టల్ ఉద్యోగులు స్పష్టం చేశారు... ఈ కార్యక్రమంలో పలువురు ఏ. ఐ.జి.డి. ఎస్. యు యూనియన్ ప్రెసిడెంట్ నరసింహులు, బ్రాంచ్ సెక్రటరీ కార్తీక్, అసిస్టెంట్ సెక్రటరీ కోదండ, వైస్ ప్రెసిడెంట్ శివ సుబ్రహ్మణ్యం, లోకేష్, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

## వర్షంలోనే రోడ్డుపనులు
## - ప్రజల ఫిర్యాదుకు వెంటనే స్పందన



**కుప్పం, రిపబ్లిక్ న్యూస్ అక్టోబరు 10**
కుప్పం పట్టణంలో ప్రజల సూచనతో వెంటనే చర్య తీసుకుంటూ అధికారులు రోడ్డుపనులు చేపట్టారు. నిన్న రాత్రి కుప్పం ఎమ్మార్వో కార్యాలయం ముందు మరియు గర్ల్స్ హైస్కూల్ సమీపంలోని ఆర్ అండ్ బీ రోడ్డులో ఏర్పడిన గుంతలను ప్రజలు గుర్తించి సమస్యను తెలియజేశారు. వర్షం పడుతున్న సమయంలోనే ఆర్ అండ్ బీ శాఖ సహకారంతో డ్యామేజ్ అయిన గుంతలను పూడ్చే పనులు ప్రారంభమయ్యాయి. దీంతో అక్కడి వాహనదారులు, విద్యార్థులు, పాదచారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు కొంతవరకు తగ్గాయి. ఈ కార్యక్రమంలో కుప్పం మున్సిపల్ ఫ్లోర్ లీడర్ జిమ్ దాము, మైనారిటీ అధ్యక్షుడు జాకీర్, విస్తరణ కమిటీ సభ్యుడు మంజునాథ పాల్గొన్నారు. అధికారులు ప్రజలతో కలిసి రాత్రివేళలోనే చర్యలు తీసుకోవడం స్థానిక ప్రజల్లో ప్రశంసలు పొందింది. ప్రజలు తమ సమస్యలను వెంటనే పరిష్కరించిన మున్సిపల్ బృందానికి ధన్యవాదాలు తెలిపారు. కుప్పం పట్టణంలోని ఇతర ప్రాంతాల్లో కూడా ఇలాంటి గుంతలు పూడ్చే చర్యలు త్వరితగతిన చేపట్టాలని ప్రజలు అభిలషిస్తున్నారు.

# ఎలక్ట్రానిక్ వస్తువుల మేళలో ప్రజల ఉత్సాహం

## - జీఎస్టీ తగ్గింపుపై సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు







**కుప్పం, రిపబ్లిక్ న్యూస్అక్టోబరు 10 :**
రాష్ట్ర ముఖ్యమంత్రి, కుప్పం ముద్దుబిడ్డ నారా చంద్రబాబు నాయుడు సూచన మేరకు కుప్పం పట్టణంలో ఎలక్ట్రానిక్ వస్తువుల మేళ ఘనంగా నిర్వహించబడింది. కుప్పం మండల సమావేశ మందిరంలో జరిగిన ఈ మేళలో స్థానిక వ్యాపారులు, ప్రజలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎలక్ట్రానిక్ వస్తువుల ప్రదర్శనను వీక్షించారు. దేశంలో, రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎలక్ట్రానిక్ వస్తువులపై జీఎస్టీ తగ్గింపుతో ప్రజలకు ఆర్థికంగా ఉపశమనం కలిగిందని పాల్గొన్న వారు తెలిపారు. ఈ నిర్ణయం వల్ల సామాన్య కుటుంబాలు స్మార్ట్ టీవీలు, ఫ్రిజ్‌లు, వాషింగ్ మెషీన్లు, మొబైల్ పరికరాలు వంటి వస్తువులను సులభంగా కొనుగోలు చేయగలుగుతున్నారని వారు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా కుప్పం నియోజకవర్గ ప్రజలు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, దేశ ప్రధాని నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలిపారు. అభివృద్ధి, పారదర్శక పాలన, ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదల పట్ల ప్రభుత్వ కట్టుబాటును ప్రశంసించారు. కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్ మరియు ప్రభుత్వ విప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, నియోజకవర్గ ఇంచార్జ్, ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ ఉపాధ్యక్షులు పి.ఎస్. మునిరత్నం, కడ ప్రాజెక్ట్ డైరెక్టర్, టిటిడి బోర్డు సభ్యులు శాంతారామ్, కడ సభ్యులు రాజకుమార్, మున్సిపాలిటీ చైర్మన్ సెల్వరాజ్, పార్టీ మున్సిపాలిటీ టిడిపి అధ్యక్షులు కాణిపాకం వెంకటేష్, సత్యేంద్రశేఖర్, ఆర్.ఆర్. రవి, మున్సిపల్ కౌన్సిలర్లు, క్లస్టర్ ఇంచార్జీలు, యూనిట్ ఇంచార్జీలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. నాయకులు మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం తీసుకుంటున్న సంస్కరణాత్మక నిర్ణయాలు ప్రజల జీవనశైలిలో స్పష్టమైన మార్పులు తీసుకువస్తున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వంలో కుప్పం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ముగింపు సందర్భంగా పాల్గొన్న వారికి ధన్యవాదాలు తెలుపుతూ ఎలక్ట్రానిక్ వస్తువులపై ప్రత్యేక రాయితీల వివరాలను నిర్వాహకులు ప్రకటించారు.

## బహుజన ఉద్యోగుల సంఘం పలమనేర్
## అసెంబ్లీ కన్వీనర్ గా టీ మునప్ప నియామకం



**పలమనేరు రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 10**
అంబేద్కర్ ఆశయాలు బహుజన జాతిలో చైతన్యం నింపి మార్పు తీసుకురావడానికి మాన్యశ్రీ కాన్షిరాం గారు స్థాపించిన బంసెఫ్ బ్యాక్వర్డ్ అండ్ మైనారిటీ కమ్యూనిటీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ పలమనేర్ అసెంబ్లీ కన్వీనర్ బైరెడ్డిపల్లి మండలం కామినేపల్లి గ్రామానికి చెందిన రిటైర్డ్ హెడ్మాస్టర్ టీ మునెప్పను బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు బం దేల గౌతమ్ కుమార్ గారు మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రిటైర్డ్ జిల్లా జడ్జి పెనుమూరు గుర్రప్ప గారు ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు పి సురేంద్రబాబు గారు ఈరోజు నియమించడం జరిగినది

# కుప్పం ఇంజినీరింగ్ కళాశాలలో
# అంతర్జాతీయ సదస్సు ఘనంగా ప్రారంభం





**కుప్పం, రిపబ్లిక్ న్యూస్అక్టోబర్ 10:**
కుప్పం ఇంజినీరింగ్ కళాశాల (స్వయంప్రతిపత్తి)లో సుస్థిర అభివృద్ధి కోసం స్మార్ట్ సిస్టమ్స్ %-% ఆధునిక కంప్యూటేషనల్ పద్ధతుల వినియోగం అనే అంశంపై నిర్వహించిన మొదటి అంతర్జాతీయ సదస్సు (ఐసీఎస్ఎస్ఏ %-% 2025) శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ సదస్సు అక్టోబర్ 10 మరియు 11 తేదీలలో సర్ సి.వి. రమణ ఆడిటోరియం (అబ్దుల్ కలాం బ్లాక్)లో జరుగుతోంది. ఈ సదస్సు ఎకలవ్య ఇన్నోవేటివ్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సహకారంతో నిర్వహించబడింది. శాస్త్రవేత్తలు, పరిశోధకులు, పరిశ్రమ నిపుణులు, అధ్యాపకులు మరియు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని సదస్సును విజయవంతం చేశారు. సదస్సు ప్రారంభ కార్యక్రమానికి కళాశాల స్థాపక అధ్యక్షులు డాక్టర్ బి.సి. నాగరాజు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షులు డాక్టర్ ఎన్. సునీల్ రాజు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. సుధాకర్ బాబు, కార్యదర్శి ఎన్. సాగర్ రాజు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. బాస్కరన్, ఆర్ అండ్ డి డైరెక్టర్, ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ జి.ఎన్. కొడండరామయ్య, ఈఈఈ విభాగాధిపతి డాక్టర్ వి. శేఖర్, సిఎస్ఈ విభాగాధిపతి, కో కన్వీనర్ డాక్టర్ కె. లోగేష్, ఈసీఈ విభాగానికి చెందిన అసోసియేట్ ప్రొఫెసర్ మరియు కో కన్వీనర్ డాక్టర్ పి. అజయ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ప్రధాన అతిథిగా హాజరైన ఐఐటిఇఈ కంప్యూటర్ సొసైటీ హైదరాబాద్ ట్రెజరర్ డాక్టర్ కడియాల రమణ మాట్లాడుతూ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం సుస్థిర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోందని, ఈ తరహా సదస్సులు విద్యార్థులు మరియు పరిశోధకులలో కొత్త ఆవిష్కరణలకు ప్రేరణ కలిగిస్తాయని అన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, సుస్థిర అభివృద్ధి సాధనలో స్మార్ట్ సిస్టమ్స్ వినియోగం భవిష్యత్తుకు మార్గదర్శకమని, విద్యార్థులు పరిశోధనాత్మక ఆలోచనలతో ముందుకు సాగాలని సూచించారు.సదస్సు సందర్భంగా పలు దేశాల నుండి వచ్చిన పరిశోధకులు తమ పత్రాలను సమర్పించారు. రెండు రోజులపాటు నడిచే ఈ సదస్సులో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, సస్టైనబుల్ ఎనర్జీ సిస్టమ్స్, డేటా సైన్స్, రోబోటిక్స్ వంటి అంశాలపై వివిధ సెషన్లు జరగనున్నాయి. కళాశాల నిర్వహణ మండలి ప్రతినిధులు, విభాగాధిపతులు, అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు, సాంకేతిక నిపుణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నిర్వాహకులు మాట్లాడుతూ ఈ సదస్సు ద్వారా ఆధునిక కంప్యూటేషనల్ పద్ధతులను వినియోగించి సుస్థిర అభివృద్ధి సాధనలో వినూత్న పరిశోధనలకు మార్గం సుగమం అవుతుందని తెలిపారు.

## పీఈఎస్ వైద్య కళాశాలలో యాంటీ ర్యాగింగ్ కమిటీ సమావేశం
## -ర్యాగింగ్‌పై సున్నా సహనం






**కుప్పం, రిపబ్లిక్ న్యూస్ అక్టోబరు 10**కుప్పం పీఈఎస్ వైద్య కళాశాలలో యాంటీ ర్యాగింగ్ కమిటీ సమావేశం శుక్రవారం మధ్యాహ్నం నిర్వహించబడింది. ఈ సమావేశానికి కళాశాల ప్రిన్సిపాల్ మరియు డీన్ డాక్టర్ హెచ్ ఆర్ కృష్ణరావు అధ్యక్షత వహించారు. గుడుపల్లి పోలీస్ స్టేషన్ ఉప ఇన్‌స్పెక్టర్ డి శ్రీనివాసులు, అధ్యాపకులు, పరిపాలనా సిబ్బంది, కమిటీ సభ్యులు, సీనియర్ విద్యార్థి ప్రతినిధులు పాల్గొన్నారు. సమావేశాన్ని ప్రారంభించిన డాక్టర్ కృష్ణ రావు మాట్లాడుతూ కళాశాలలో ర్యాగింగ్‌పై సున్నా సహన విధానం అమలులో ఉందని స్పష్టం చేశారు. ర్యాగింగ్ ఏ రూపంలోనైనా మాటలతో, శారీరకంగా లేదా మానసికంగా అసలు సహించబడదని ఆయన తెలిపారు. సీనియర్ విద్యార్థులు కొత్త విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని, హాస్టళ్లలో, తరగతి గదుల్లో స్నేహపూర్వక వాతావరణాన్ని నెలకొల్పాలని సూచించారు.విద్యార్థుల మధ్య పరస్పర గౌరవం, వృత్తి నైతిక విలువలు, సమానత్వం పాటించడం వైద్య వృత్తిలో అత్యంత ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. తరువాత మాట్లాడిన డి శ్రీనివాసులు ర్యాగింగ్‌కు సంబంధించిన చట్టపరమైన పరిణామాలను వివరించారు. ర్యాగింగ్ నేరంగా పరిగణించబడుతుందని, దానికి పాల్పడిన వారికి జైలు శిక్ష, సస్పెన్షన్ లేదా బహిష్కరణ వంటి కఠిన చర్యలు తప్పవని తెలిపారు. ఎటువంటి వేధింపులు ఎదురైనా వెంటనే కాలేజీ యాంటీ ర్యాగింగ్ హెల్ప్‌లైన్ లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఫిర్యాదు చేసిన విద్యార్థుల గోప్యత పూర్తిగా కాపాడబడుతుందని హామీ ఇచ్చారు. సమావేశంలో కమిటీ సభ్యులు ర్యాగింగ్ నిరోధానికి చేపట్టిన చర్యలను సమీక్షించారు. వాటిలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు, శిక్షణ శిబిరాలు, క్యాంపస్ మొత్తం పోస్టర్లు, హెల్ప్‌లైన్ నంబర్ల ప్రదర్శన, హాస్టళ్లలో, ముఖ్య ప్రాంతాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు, 24 గంటల హెల్ప్‌లైన్ వంటి చర్యలు ఉన్నాయి. అధ్యాపకులు, విద్యార్థి ప్రతినిధులు మాట్లాడుతూ పీఈఎస్ వైద్య కళాశాల ర్యాగింగ్ రహిత క్యాంపస్‌గా కొనసాగేందుకు అందరూ కలిసి కృషి చేయాలని సంకల్పించారు. విద్యార్థుల భద్రత, గౌరవం, సౌహార్ద వాతావరణం కోసం కళాశాల అంకితభావంతో పనిచేస్తుందని పేర్కొన్నారు.సమావేశం ముగింపు సందర్భంగా అన్ని సభ్యులు విద్యార్థుల రక్షణ, గౌరవం, మరియు ర్యాగింగ్ నిర్మూలనకు కట్టుబడి ఉండేలా ప్రమాణం చేశారు.








# జొన్నగిరిలో బంగారు గనులు

- నవంబర్ నుండి బంగారం ఉత్పత్తి
- కొత్తగా నిర్మించిన కర్మాగారంలో శుద్ధి ప్రక్రియ
- ఏడాదికి 500 కిలోల బంగారం ఉత్పత్తి

**కర్నూలు బ్యూరో, అక్టోబర్ 10 (రిపబ్లిక్ న్యూస్) :** కర్నూలు జిల్లా తుగ్గలి మండలంలో జొన్నగిరి, పగడిరాయి, ఎర్రగుడి గ్రామాల పరిసర ప్రాంతాల్లో బంగారం గనులు ఉన్నాయి. నవంబర్ నుండి బంగారం ఉత్పత్తి చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. కొత్తగా తుగ్గలి మండలంబొల్లవాని పల్లె దగ్గర నిర్మించిన కర్మాగారం లో బంగారం ను శుద్ధి చేసే పనులు ప్రారంభం అవుతాయని త్రివేణి ఎర్త్ మూవర్స్ లాయ్ లాడ్స్ మెటల్ అండ్ ఎనర్జీ ఎండి ప్రభాకరన్ తెలిపారు. ఎలాదికి 500 కిలోల బంగారం ఉత్పత్తి చేసేందుకు అన్ని ఏర్పాటులో చేస్తున్నారు. జొన్నగిరి తుగ్గలి మండలానికి 13 కిలోమీటర్ల దూరంలో, డోన్ పట్టణానికి 20 కిలోమీటర్ల దూరంలో వుంది. బంగారు గని ప్రాజెక్ట్ మొత్తం 1477 ఎకరాలు, సుమారు 598 హెక్టార్లు విస్తీర్ణంలో ఉంది. ఈ ప్రాజెక్ట్‌లో 8%-%15 సంవత్సరాల వరకు మైనింగ్ కొనసాగే అవకాశం ఉంది. అడిగోపల్ల, ఎర్రగుడి, పగడిరాయి వంటి గ్రామాల పరిధిలోని కొండల్లో బంగారు మరియు ఇతర ఖనిజాలు ఉన్నాయని అధ్యయనాల ద్వారా తేలింది. ఇతరపనులు జొన్నగిరి ప్రాంతం వర్షాకాలంలో వజ్రాలు కూడా లభించే ప్రాంతంగా ప్రసిద్ధి చెందింది. మా ప్రాంతంలో దాదాపు

14 టన్నులు వరకు బంగారం వనరులు ఉన్నాయని అంచనా వేస్తున్నారు. జొన్నగిరి గనులు కర్నూలు జిల్లాలోని తుగ్గలి మండలం పరిధిలో 1477 ఎకరాల విస్తీర్ణంతో ఉన్నాయి. ఈ బంగారు గనులు గణనీయమైన వనరులతో భారతదేశంలో కీలక స్థానం సంపాదించాయి.

జొన్నగిరి గనికి సంబంధించిన ఖనిజ వనరుల మాపింగ్ ప్రక్రియను ఆధునిక శాస్త్రీయ పద్ధతుల ద్వారా నిర్వహించారు. ప్రాజెక్ట్ ప్రాంతంలో అధికారికంగా నిర్వహించిన వివరమైన డ్రిల్లింగ్, జియోఫిజికల్, జియోలాజికల్ అవలోకన ద్వారా గనిలో బంగారు సేద్య వనరుల పరిమాణాన్ని అంచనా వేశారు. ఇప్పటి వరకు జరిగిన మాపింగ్ ప్రక్రియ ఆధారంగా, మిగిలిన బ్లాక్స్‌లో ఇంకా డిటైల్డ్ డ్రిల్లింగ్ చేస్తే, మొత్తం తీసుకోవచ్చిన బంగారం లభ్యత 14 టన్నుల వరకు పెరిగే అవకాశం ఉంది. ఆరంభ అంచనాల ప్రకారం, మెయిన్ మైనబుల్ డిపాజిట్స్ ప్రధానంగా ఓపెన్-పిట్ మైనింగ్‌కు అనుగుణంగా గుర్తించబడ్డాయి. ప్రాజెక్ట్ మొత్తం గని జీవిత కాలం 8 నుండి 15 సంవత్సరాలుగా ఉంటుందని అభిప్రాయ పడుతున్నారు. మెటాలర్జీ ప్రక్రియ సాధారణంగా వీలుగా ఉండడంతో బంగారం పనులు మరింత వేగంగా జరుగనుంది. ఈ విధంగా, జొన్నగిరి గనిలో ఖనిజ వనరుల మాపింగ్, డిటైల్డ్ డ్రిల్లింగ్, మరియు శాస్త్రీయ ప్రక్రియలను



అనుసరించి, ఖనిజాల లభ్యత, మైదానం, మరియు మ్యాపింగ్ స్పష్టంగా సిద్ధం చేస్తున్నారు.

జొన్నగిరి గనుల్లో బంగారు ఉండే పొరలు భూమి ఉపరితలానికి సమీపంగా పొరుగువారి కొండల పైన ఉండి, ఓపెన్-పిట్ మైనింగ్‌కు అనువుగా ఉన్నట్లు గుర్తింపబడ్డాయి. ఈ వెలుతురు కారణంగా తవ్వకాలు సులభమవుతాయి. తక్కువ ఖర్చుతో బంగారం సేకరణ జరుగుతుంది. డీప్ట్ స్థాయి మట్టి పై నుండి లోతుగా, గంటల కొండల్లో పెనుమేరిన కొలతలలో బంగారుస్థాయిలను డ్రిల్లింగ్ ద్వారా పరిశీలించారు. ఈ డీప్ట్ స్థాయిలలో బంగారుతో పాటు ఇతర సహాయక ఖనిజాలు కూడా ఉండటం గుర్తించారు. ఈ వివరాల ఆధారంగా 8 నుంచి 15 సంవత్సరాల వరకు మైనింగ్ కొనసాగే అంచనాలు ఉన్నాయి. ఇది తవ్వకాలకు సౌకర్యంగా ఉండడంతో ఉత్పత్తి సామర్థ్యం పెరుగుతుంది. బంగారం పట్ల ప్రజలకు ఉన్న ఆసక్తి ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందినదిగా చెప్పుకోవచ్చు. పెళ్లిళ్లు, పండుగలు, పెట్టుబడులు ఇలా ప్రతి సందర్భంలో బంగారం కీలక పాత్ర పోషిస్తుంది. అయితే ఈ అవసరాలన్నింటినీ తీర్చుకోవడానికి దేశం బంగారం కోసం ఎక్కువగా దిగుమతులపై ఆధారపడుతోంది. ప్రతి సంవత్సరం భారతదేశం దాదాపు 1,000 టన్నుల విలువైన బంగారాన్ని విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటోంది. ఇది దేశ ఆర్థిక వ్యవస్థపై పెద్ద భారంగా ఉంది.

## కర్నూలు జిల్లా లోని జొన్నగిరి బంగారు గని చారిత్రక మలుపు

జిల్లా లోని బంగారం గని చరిత్రక మలుపు అని భావిస్తున్నారు. ఇప్పటి వరకు భారత్‌లో బంగారం తవ్వకాలు ప్రధానంగా ప్రభుత్వ ఆధ్వర్యంలోనే జరిగేవి. కానీ డెక్కన్ గోల్డ్ మైన్స్ లిమిటెడ్ అనే ప్రైవేట్ సంస్థ దేశంలో మొట్టమొదటిసారిగా పెద్ద ప్రైవేట్ బంగారు గనిని అభివృద్ధి చేయడానికి ముందుకు వచ్చింది. జియోమైసోర్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్ ఈ ప్రాజెక్ట్‌ను అమలు చేస్తోంది. ప్రారంభంలో ఈ గని సంవత్సరానికి సుమారు కిలోల బంగారం ఉత్పత్తి చేస్తుందని అంచనా వేస్తున్నారు. మరో రెండు మూడు సంవత్సరాల్లో ఈ ఉత్పత్తి 1,000 కిలోల వరకు పెరుగుతుందని అధికారులు చెబుతున్నారు. భారతదేశం ప్రస్తుతం సంవత్సరానికి కేవలం 1.5 టన్నుల బంగారం మాత్రమే ఉత్పత్తి చేస్తోంది. జొన్నగిరి ప్రాజెక్ట్ పూర్తిగా అమల్లోకి వస్తే, దేశీయ ఉత్పత్తి దాదాపు ఒక టన్ను మేర పెరగనుంది. అంటే ఇప్పటి ఉత్పత్తికి రెట్టింపు స్థాయిలో ఉంటుంది. ఈ ప్రాజెక్ట్ వల్ల స్థానికులకు ఉద్యోగావకాశాలు ఏర్పడతాయి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుంది. ప్రస్తుతం బంగారం ధరలు అంతర్జాతీయ మార్కెట్లో రికార్డు స్థాయిలో ఉన్నాయి. ఈ సందర్భంలో దేశీయంగా బంగారం ఉత్పత్తి చేయడం ద్వారా భారత్ ఆర్థికంగా కొంత స్థిరత సాధించే అవకాశం ఉంటుంది. డెక్కన్ గోల్డ్ మైన్స్ లిమిటెడ్ కేవలం భారత్‌లోనే కాకుండా కిర్గిజిస్తాన్, ఫిన్లాండ్, టాంజానియా వంటి దేశాల్లో కూడా మైనింగ్ ప్రాజెక్టులు కలిగి ఉంది. అంటే, భారత ప్రైవేట్ రంగం అంతర్జాతీయ బంగారం తవ్వకాల్లోనూ తమ ముద్ర వేస్తోంది.

!దీన్ని లీజుకు తీసుకున్న తర్వాత దేశంలో బంగారు గని నుంచి బంగారాన్ని వెలికి తీసే తొలి ప్రైవేట్ సంస్థ ఇదే కానుంది. అందుకు ఇప్పటికే కావాల్సిన పర్యావరణ అనుమతులు వచ్చేశాయని మైనింగ్ సంస్థ నిర్వాహకులు చెప్పారు. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వ అనుమతి కోసం ఎదురుచూస్తున్నామని ఆ అనుమతి రాగానే త్వరలోనే పూర్తిస్థాయిలో పనులు ప్రారంభిస్తామని డెక్కనే గోల్డ్ మైనింగ్ సంస్థ స్పష్టం చేసింది.

ప్రస్తుతం మన దేశంలో ఐదు బంగారు గనులు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లోనూ బంగారు గనులు ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించింది.

అందులోనూ జొన్నగిరి బంగారు గనిలో పూర్తిస్థాయి ఉత్పత్తి ప్రారంభమైనా ఏడాదికి కేవలం కనీసం 500 కిలోల బంగారం ఉత్పత్తి అవుతుందని తెలుస్తోంది. అయితే భారతదేశం ఏడాదికి సుమారుగా 1000 టన్నుల బంగారాన్ని దిగుమతి చేస్తుంది. దీంతో పోలిస్తే జొన్నగిరి గనిలో ఉత్పత్తి చేసే బంగారం చాలా తక్కువ అని చెప్పొచ్చు. ఈ ఉత్పత్తి వల్ల బంగారం దేశీయంగా సరఫరాను పెంచగలుగుతుంది తప్పధరలపై ప్రభావం చూపలేవు.

## బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ కొండంత అండ

### -ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.



**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 10,(రిపబ్లిక్ న్యూస్):**ఆర్థిక ఇబ్బంది లతో అనారోగ్యంతో భాధపడి ఆసుపత్రి లో చికిత్స తీసుకున్న బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి కొండంత అండగా నిలుస్తుందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.శుక్రవారం నంద్యాల బొమ్మలసత్రంలోని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కార్యాలయంలో ఆళ్లగడ్డ మండలం బత్తులూరు గ్రామానికి చెందిన గజ్జల నాగశేషులుకు మంజూరు అయిన సీఎం రిలీఫ్ ఫండ్ రూ. 8.50 లక్షల చెక్కును భాధితుడికి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అందజేశారు. ఈ సందర్బంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మనస్సున్న మారాజు అని, పేద రోగులకు ఆర్థిక ఇబ్బంది లేకుండా సీఎం రిలీఫ్ ఫండ్ విడుదల చేస్తూ అండగా ఉంటున్నారని, భాధితులు సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతులుగా ఉండాలని ఆమె కోరారు.

## ప్రధానమంత్రి శ్రీశైల పర్యటనను విజయవంతం చేయండి

### అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి

**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 10,(రిపబ్లిక్ న్యూస్):** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈనెల 16న శ్రీశైల పుణ్యక్షేత్రానికి విచ్చేయనున్న నేపథ్యంలో, ఆయన పర్యటనను ప్రతిష్ఠాత్మకంగా, ఎటువంటి లోపాలు లేకుండా విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ప్రధానమంత్రి పర్యటన ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, ప్రతి శాఖ సమన్వయంతో పనిచేసి, అప్పగించిన బాధ్యతలను సమయానికి పూర్తి చేయాలని సూచించారు. ప్రధానమంత్రి పర్యటనకు సంబంధించి సున్నిపెంటలో ఏర్పాటు చేస్తున్న హెలిప్యాడ్ పనులను అత్యవసరంగా పూర్తి చేయాలన్నారు. హెలిప్యాడ్ నుండి ప్రధానమంత్రి పర్యటించే ప్రదేశాల దాకా రహదారుల అభివృద్ధి, పారిశుద్ధ్యం, లైటింగ్, పార్కింగ్ వంటి అన్ని అంశాల్లో చిత్తశుద్ధితో పనిచేయాలని పేర్కొన్నారు. పర్యటన సమయంలో గ్రీన్ రూమ్‌లో



ప్రధానమంత్రి కార్యాలయంలో లభించే సదుపాయాలు సమానంగా ఉండేలా పంచాయతీరాజ్ ఇంజినీర్లు ఏర్పాట్లు చేయాలని ఆమె ఆదేశించారు. అత్యవసర వైద్య సేవలకు నిపుణులైన వైద్యుల బృందాలను నియమించి, అంబులెన్స్‌లు, అవసరమైన వైద్య పరికరాలు సిద్ధంగా ఉంచాలని జీజీహెచ్ సూపరింటెండెంట్, డీసీహెచ్ఎస్ అధికారులను ఆమె ఆదేశించారు. భ్రమరాంబ గెస్ట్ హౌస్ మరియు దేవస్థాన పరిధిలో ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఏపీ ఎస్పీడీసీఎల్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.అలాగే పర్యటన ప్రాంతం అంతటా పారిశుద్ధ్య చర్యలు ముమ్మరంగా చేపట్టి, శుభ్రతతో సుందరంగా తీర్చిదిద్దాలని శానిటేషన్ అధికారులను సూచించారు. పార్కింగ్ స్థలాలు, బారికేడింగ్, తాగునీటి సరఫరా, భద్రతా ఏర్పాట్లు, రవాణా సౌకర్యాల సమన్వయం వంటి అంశాలు అత్యంత ప్రాధాన్యతతో తీసుకొని పూర్తి చేయాలన్నారు. ప్రతి శాఖ నోడల్ అధికారిని నియమించి, రోజువారీ పురోగతి నివేదిక సమర్పించాలన్నారు. పర్యటన సమయంలో ఏ చిన్న లోపం చోటు చేసుకోకుండా, అధికారులు క్షేత్రస్థాయిలో ఉండి పర్యవేక్షణ చేయాలన్నారు. ఇది జిల్లాకు గౌరవకరమైన, ప్రతిష్ఠాత్మకమైన పర్యటన అని... శ్రీశైల దేవస్థాన పవిత్రతకు తగిన విధంగా అన్ని ఏర్పాట్లు చేయాలి" అని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డిఆర్ఓ రాము నాయక్, ఆర్డీఓ విశ్వనాధ్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నంద్యాల జిల్లా ఎస్ పిని మర్యాద పూర్వకంగా కలిసిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.

**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 10,(రిపబ్లిక్ న్యూస్):**ఈ నెల 16 వ తేదీ నంద్యాల జిల్లా శ్రీశైలం పుణ్య క్షేత్రంలో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పర్యటనపై నంద్యాల జిల్లా ఎస్ పి సునీల్ షేరాన్ తో నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి చర్చించారు.శుక్రవారం నంద్యాల జిల్లా ఎస్ పి కార్యాలయంలో నూతన బాధ్యతలు చేపట్టిన జిల్లా ఎస్ పి సునీల్ షేరాన్ ను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మర్యాదపూర్వకంగా కలిచారు. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ శ్రీశైలం పర్యటన విజయవంతం చేసేందుకు చర్చించారు. నంద్యాల జిల్లాలోని కొన్ని సమస్యలు కూడా జిల్లా ఎస్ పి దృష్టికీ ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి తీసుకెళ్లారు.



## ప్రజల నుంచి వినతులు స్వీకరించిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.

**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 10,(రిపబ్లిక్ న్యూస్):**ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామని, అన్ని శాఖల అధికారులు కూడా తన ద్వారా వెళ్లే ప్రజల వినతులు పరిష్కారిస్తున్నారని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.శుక్రవారం నంద్యాల పట్టణం బొమ్మలసత్రంలోని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కార్యాలయంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితుల అర్జీలు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి స్వీకరించారు.నందికొట్కూరు, పగిడ్యాల, పాములపాడు, పాణ్యం, ఆళ్లగడ్డ, నంద్యాల, గడివేముల, ఓర్వకల్లు, కల్లూరు తదితర మండలాల నుండి బాధితులు తమ సమస్యలు పరిష్కరించాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి వినతి పత్రాలు అందజేశారు. కొన్ని వినతి పత్రాలకు సంబందిత మండల స్థాయి అధికారులు ఎంపీ ఫోన్



ద్వారా పరిష్కారం చూపారు. రైల్వే, నేషనల్ హైవే వద్ద ఉన్న రైతుల సమస్యలు పరిష్కరించాలని ఆయా శాఖల ఉన్నతాధికారులకు ఎంపీ బైరెడ్డి శబరి ఫోన్ చేసి ఆదేశించారు. రైతులను ఇబ్బంది పెట్టవద్దని సమస్య పరిష్కారం త్వరగా చూపాలని కోరారు. నంద్యాల పదవీ విరమణ ఉద్యోగులు తమకు కార్యాలయం నిర్మాణంకు సహకరించాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి వినతి పత్రం ఇవ్వగా ఎంపీ నిధులు ఇచ్చేందుకు అంగీకారం తెలిపారు. కొందరి సమస్యలపై ఎంపీ ఆయా పోలీసు స్టేషన్లకు ఫోన్ చేసి పరిష్కారం చూపాలని కోరారు. కొన్ని సమస్యలు దశల వారిగా పరిష్కారం చూపుతామని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి బాధితులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నరహరి విశ్వనాధ్ రెడ్డి, నందికొట్కూరు మున్సిపల్ చైర్మన్ డి. సుధాకర్ రెడ్డి, రైల్వే జోనల్ యూజర్స్ కన్సల్టేట్ కమిటీ మెంబర్ ఎ. వెంకటరంగయ్య, బి ఎస్ ఎన్ ఎల్ సలహా కమిటీ సభ్యులు పెరుమాళ్ళ విజయకుమార్, టీడీపీ నాయకులు కోడూరు సంజీవరెడ్డి, పోలూరు నాగేశ్వరరెడ్డి, సీమ కృష్ణ , గోరుకల్లు ఎరుకలయ్య, అయ్యాలూరు ప్రణవనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

# స్వార్థ రాజకీయాల కోసం బీసీలను వాడుకుంటారు

### అగ్రవర్ణాల కుట్రలో భాగమే -బీసీ రిజర్వేషన్లు ఆగిపోయాయి

### జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్ కుమార్ -బిసి సంఘం ఆధ్వర్యంలో కోర్టు స్టే కు నిరసన





**తాండూరు అక్టోబర్ 10 (రిపబ్లిక్ న్యూస్)** అగ్రవర్ణాల చేతిలో రాజ్యాధికారం ఉన్నంతకాలం బీసీలు బానిసలు గాని ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్ కుమార్ అన్నారు. శుక్రవారం తాండూర్ పట్టణంలోని అంబేద్కర్ చౌక్ వద్ద బీసీ రిజర్వేషన్ల పై హైకోర్టు విధించిన స్టే కు వ్యతిరేకంగా బీసీ సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున బీసీ నాయకులు పాల్గొన్నారుఈ సందర్భంలో జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్ కుమార్ మాట్లాడుతూ..బీసీ రిజర్వేషన్లను అడ్డుకోవడం, హైకోర్టు ద్వారా స్టే ఇప్పించడం అగ్రవర్ణాల కుట్రలో భాగమని విమర్శించారు. రాజ్యాధికారాలు అగ్రవర్ణాల చేతుల్లో ఉన్నంతకాలం బహుజనులు బానిసలుగానే ఉంటారని అన్నారు.ఎమ్మెల్యే నుండి సీఎం వరకు ఎక్కువ శాతం అగ్రకులాలే పదవులు అనుభవిస్తుంటే కేవలం స్థానిక సంస్థల ఎన్నికలకు 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు కేటాయిస్తే ఓర్వలేక కోర్టులను ఆశ్రయించారని, ఇది ముమ్మాటికి కుట్ర అని అన్నారుఅన్ని రాజకీయ పార్టీలు బీసీలను కేవలం స్వార్థ రాజకీయాల కోసం వాడుకుంటున్నాయని బీసీలు గ్రహించాలని అన్నారు. బీసీల సమస్యలపై నిజమైన నిబద్ధత ఉంటే, బిజెపి మరియు బిఆర్ఎస్ పార్టీలు కోర్టులో ఇంప్లేడ్ పిటిషన్ ఎందుకు వేయలేదని ప్రశ్నించారు. బిజెపి పార్టీ 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు అమలు అయితే ముస్లింలు లబ్ధి పొందుతారని సాకుతో అడ్డుకుంటున్నారని గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం 34 ఉన్న బీసీల రిజర్వేషన్లను 23 శాతానికి తగ్గడానికి కారణమైందని ఆరోపించారు.
అలాగే కోర్టులో పిటిషన్ వేయకుండా మాధవరెడ్డిని అడ్డుకునే శక్తి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి లేదా?అని ప్రశ్నిస్తూ, ప్రభుత్వం బీసీల హక్కుల విషయంలో నిష్క్రియగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. బీసీ హక్కుల కోసం, రిజర్వేషన్ల రక్షణ కోసం, ప్రభుత్వం తక్షణమే సుప్రీంకోర్టులో విరోధ పిటిషన్ వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ కార్యదర్శి సయ్యద్ సుకుర్, జిల్లా బీసీ నాయకులు గడ్డం వెంకటేష్, మహిళా సంఘం అధ్యక్షురాలు అనిత, కార్యదర్శి విజయలక్ష్మి, జగదీశ్వరి, పెద్దముల్ మండల అధ్యక్షురాలు శివ లీల,బీసీ సంఘం సోషల్ మీడియా ఇంచార్జ్ బసవరాజ్,బీసీ సంఘం బషీరాబాద్ మండల అధ్యక్షులు నరేందర్,రజక సంఘం జిల్లా అధ్యక్షులు కృష్ణ,నాయి బ్రాహ్మణ సమాజ అధ్యక్షులు పరమేష్, ముద్రాజ్ సంఘం కార్యదర్శి రాము, బిసి యువ నాయకులు పరమేష్, మంతటి రాజు, బాబు మల్కాపూర్, యాసర్, టైలర్ రమేష్, జావీద్ జుంటుపల్లి వెంకట్, శివ, అరుణ్ రాజ్ సురేష్, అంజద్ అలీ భాష , సిబి వినోద్, నందు,పాండు తదితరులు పాల్గొన్నారు.

# ఎరక్క పోయి ఇరుక్క పోవడం అంటే ఇదే...

### 2 గంటల పాటు నీటి గుంతలో అంబులెన్స్ -సురక్షితంగా బయటపడ్డ సిస్టర్స్ డ్రైవర్









**వికారాబాద్ జిల్లా , అక్టోబర్ 10 (రిపబ్లిక్ న్యూస్)** పోవడానికి సరియైన దారి లేక పోయిన, పోవచ్చు అనుకోని ప్రయత్నం చేసి నీటికుంటలో ఇరుక్క పోయింది ఓ ప్రైవేటు సంస్థ అంబులెన్స్.. తీర ట్రాక్టర్ సహాయంతో బయటికి లాగడంతో అంబులెన్స్ డ్రైవర్ , అందులో ఉన్న సిస్టర్లు బయటపడ్డారు.. సంబంధించిన వివరాలలోకి వెళ్తే...వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గంలో పలు గ్రామాలలో ప్రజలను వ్యాధులపై చైతన్యం పరిచే ఆశ్రయ్ అనే ప్రైవేటు సంస్థ గ్రామాలలో ఉన్న గర్భిణులకు శిశువులకు ప్రథమ చికిత్సలు అందిస్తూ, ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుంది. ఈ క్రమంలో ఆశ్రయ్ అంబులెన్స్ యాలాల మండలం కోకట్ గ్రామం కు శుక్రవారం వెళ్లాల్సి ఉంది. అయితే అంబులెన్స్ డ్రైవర్ కోకట్ గ్రామానికి వెళ్లేందుకు వేరే మార్గం అయినా రైల్వే అండర్ బ్రిడ్జి నుంచి వెళ్దామని నిర్ణయించుకున్నాడు. ఆ మార్గంలో ఇటీవల కురిసిన వర్షానికి అండర్ రైల్వే బ్రిడ్జి మార్గం నీటి గుంట తో నిండుకుంది. ఇదే మార్గం వెంబడి వెళ్లిన ఆశ్రయ్ అంబులెన్స్ నీటి మడుగులో ఇరుక్కపోయింది. దాదాపు మూడు గంటల పాటు ఇరుక్క పోవడంతో .. ఫోన్ ద్వారా ప్రవేట్ సంస్థకు సమాచారం ఇవ్వడంతో ఆ గ్రామంలో ఉన్న ఓ ట్రాక్టర్ సహాయంతో అంబులెన్స్ ను బయటికి లాగారు. దీంతో అంబులెన్స్ లో ఉన్న సిస్టర్, డ్రైవర్ బయటపడ్డారు. వెళ్లలేని రోడ్డు మార్గంలో వెళ్లి ఇరుక్క పోవడం అంటే ఇదే అని ఈ సంఘటన పై పలువురు విమర్శించారు.

# రాయికల్ మండలం స్థానిక సంస్థల ఎన్నికల్లో
# సత్తా చాటనున్న భారతీయ జనతా పార్టీ







**రాయికల్ పట్టణం,అక్టోబర్ 10, ( రిపబ్లిక్ న్యూస్)** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో రాయికల్ మండలం లో బిజెపి పార్టీ సత్తా చూపించి మండలం పీఠం వశం చేసుకోవడానికి అటు జెడ్ పిటిసి స్థానాన్ని చేజిక్కించుకుని జగిత్యాల జిల్లా పరిషత్ స్థానాన్ని పొందడానికి సన్నాహాలు ప్రారంభించింది.
బోర్నపెల్లి, ఒడ్డెలింగాపూర్ దావన్ పెల్లి చింతలూరు, భూపతి పూర్,రామాజీపేట, కట్కాపూర్, తాట్లవాయి తదితర గ్రామాల నుంచి యువత బిజెపి వైపు ఆకర్షితువుతున్నారు., చాలా మంది బిజెపి విధానాలు నచ్చి ఆ పార్టీ కండువా కప్పుకుంటున్నారు.గత శాసనసభ ఎన్నికల్లో జగిత్యాల నియోజకవర్గం నుంచి పోటీ చేసిన బిజెపి అభ్యర్థి భోగ శ్రావణి రాయికల్ మండలంలో రాజకీయ ఉద్దండులైన జీవన్ రెడ్డి, సంజయ్ కుమార్ లకు ధీటుగా ఓట్లు సాధించారు.ఆ తర్వాత జరిగిన యం.పి.ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి ధర్మపురి అరవింద్ మెజారిటీ ఓట్లు పొందారు.అయితే భారాస పార్టీ అభ్యర్థిగా బరిలో నిలిచి యంయల్ ఏ గా ఎన్నికైన డాక్టర్ సంజయ్ కుమార్ అభివృద్ధి పనుల కోసం కాంగ్రెస్ పార్టీ లో చేరగా, జీవన్ రెడ్డి తీవ్రంగా వ్యతిరేకించారు. దాంతో రాయికల్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు జీవన్ రెడ్డి వర్గం సంజయ్ కుమార్ వర్గంగా చీలి పోయారు.తానూ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నప్పటికి భారాస పార్టీ అభ్యర్థి నే అని సంజయ్ కుమార్ తెలుపడం తో అటు ఇటు భారాస పార్టీ కార్యకర్తలు నాయకులలో కలవరం మొదలైంది. భారాస పార్టీకి స్థానికంగా పట్టు ఉన్న నాయకులు వారు కాంగ్రెస్ పార్టీ వారో భారాస పార్టీ వారో తెలియక ప్రజల్లో అయోమయం నెలకొంది.ఈ పరిస్థితుల్లో బిజెపి బలంగా పుంజుకుంది.అటు యం.పి.డి.అర్వింద్ ఇటు బోగ శ్రావణి బిజెపి కార్యకర్తలు నాయకులలో ధైర్యాన్ని కల్గిస్తున్నారు.స్థానికంగా రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ పరివారం నిర్వహించిన పథసంచలనం మండలం వ్యాప్తంగా బిజెపి కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపింది. దాంతో రాయికల్ లోని 14 యంపిటిసి స్థానాల్లో మెజారిటీ స్థానాలను కైవసం చేసుకోవడానికి సన్నాహాలు చేస్తున్నారు.యస్.సి. యస్.టి వర్గానికి చెందిన వారు ఎక్కువగా బిజెపి వైపు మొగ్గు చూపుతున్నారు.ఇక బిసిలు చూపు కూడా బిజెపి వైపు ఉండడం తో బిజెపి రాయికల్ మండలాన్ని చేజిక్కించుకునే అవకాశం అధికంగా ఉందని పలువురు భావిస్తున్నారు.బిజెపి టికెట్ పొందిన నాయకులు కొద్దిగా శ్రమిస్తే గెలుపు సులభతరం కానుందని తెలుస్తోంది

# మాదక ద్రవ్యాల యువత వాడకూడదు భవిష్యత్తు చెడిపోతుంది..

### ఆన్‌లైన్‌లో వ్యక్తిగత సమాచారం ఎవరితో పంచుకోకుడదు జాగ్రత్త.. జిల్లా ఎస్పి పరితోష్ పంకజ



**సంగారెడ్డి జిల్లా స్టాపర్,**
**అక్టోబర్ 11 ప్రజా రిపబ్లిక్ న్యూస్**
సంగారెడ్డి జిల్లా.పోలీస్ కార్యాలయం, సైబర్ క్రైమ్స్, మాదక ద్రవ్యాల దుర్వినియోగంపై ఈనాడు, ఈటీవీ ఆద్వర్యంలో జేఎన్‌టీయూ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం : జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్, ఐపిఎస్. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. గంజాయి, మాదక ద్రవ్యాల వల్ల కలిగే శారీరక, మానసిక, సామాజిక దుష్ప్రభావాలను గురించి విద్యార్థులకు వివరించడం జరిగింది. మాదక ద్రవ్యాల దుర్వినియోగం యువత భవిష్యత్తుకు అడ్డంకిగా మారకూడదని, తల్లిదండ్రులు మీ పై పెట్టికున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా భవిష్యత్తు నిర్మాణంలో దృష్టి సారించాలని ఎస్పీ అన్నారు.
ఆన్‌లైన్‌లో వ్యక్తిగత సమాచారం పంచుకోవడంలో జాగ్రత్తలు తీసుకోవాలని, మోసపూరిత లింకులు, కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. బాధ్యతగా గల పౌరులుగా ట్రాఫిక్ నిబంధులను పాటిస్తూ.. విధిగా హెల్మెట్, సీటుబెల్ట్ తప్పనిసరిగా ఉపయోగించాలని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపిఎస్ పిలుపునిచ్చారు.




## రాయికల్ పట్టణం10 వార్డ్ లో తాగునీటి పైపులైన్ లీకేజీలతో నిత్యం బురద....

### - ప్రభుత్వ విద్యార్థుల ఆరోపణ



**రాయికల్ పట్టణం,అక్టోబర్ 10,( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని పదవ వార్డులో తాగునీటి సరఫరా పైపులు లీకు అవుతుండటంతో వార్డులోని రోడ్లన్నీ నిత్యం బురదతో నిండి ఉంటున్నాయి, వార్డులోని ఒకే రోడ్డులో వరసగా మూడు చోట్ల లీకేజీలు ఉండటం వల్ల దాని దగ్గరలో స్కూల్ విద్యార్థిని విద్యార్థులు మార్కెట్కు వెళ్లేవారు ప్రజలు ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థుల ఆరోపణ లీకేజీల వల్ల ఇండ్లలోకి నీటి సరఫరా జరగక,,, తాగు నీటి కోసం ప్రజలు నానా తండాలు పడుతున్నారు, రోజుల తరబడి ఇదే పరిస్థితి ఉన్నా కూడా మునిసిపల్ అధికారులు నిర్లక్ష్య ధోరణి వీడటం లేదు, నీటి సరఫరా కంటే వృధా ఎక్కువ అవుతుందని మునిసిపల్ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవటం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఈ పదో వార్డులో నీటి సరఫరా కొరకై పైప్ లైన్ దవ్వడం జరిగింది పూడ్చడం మాత్రం మార్చారు ఈ విషయంలో కాంట్రాక్టర్ తప్ప అధికారులు తప్ప అనేది ఎవరు చెప్పాలి ఎవరు చేయాలి అని విశ్వమాయము చెందుతున్న ప్రజలు

## విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంచుకోవాలి.

### -వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్





**వికారాబాద్ జిల్లా, అక్టోబర్ 10 (రిపబ్లిక్ న్యూస్)** విద్యార్థుల్లో సాంకేతిక స్ఫూర్తికి రోబోటిక్స్ శిక్షణ బీజం వేసిందని, ఈ సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని పాఠశాల విద్యార్థులకు సాంకేతిక నైపుణ్యాలను అందించేందుకు సోహం అకాడమీ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్స్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న "రోబోటిక్స్ ఇన్ అకాడెమిక్స్ కార్యక్రమం ను శుక్రవారం వికారాబాద్ జిల్లాలో శ్రీకారం చుట్టారు.శుక్రవారము వికారాబాద్ జిల్లాలోని సంగం లక్ష్మి బాయి , (బాలికలు) ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తూన్న ఈ కార్యక్రమం ను జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ సందర్శించారు. విద్యార్థులతో స్నేహపూర్వకంగా మాట్లాడి, వారి ప్రదర్శనలను వీక్షించారు. విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి వారిలో సాంకేతికత పట్ల ఆసక్తిని పెంపొందించారు. విద్యార్థుల ఉత్సాహాన్ని చూసి కలెక్టర్ విద్యార్థులను అభినందించారు. శిక్షణ ప్రగతిని సమీక్షించి వారిని మరిన్ని ఆవిష్కరణల దిశగా ముందుకు సాగమని ప్రోత్సహించారు.ఈ కార్యక్రమము లో సోహం అకాడమీ వ్యవస్థాపకులు కొమరగిరి సహదేవ్ , ప్రోగ్రాం కోఆర్డినేటర్ జేశ్వంత్ పాఠశాల ప్రిన్సిపల్ ,మేనేజ్‌మెంట్ సభ్యులు పాల్గొన్నారు.

## బిసి రిజర్వేషన్ల పై సవితి ప్రేమలు ఆ రెండు పార్టీలు

### - బీసీల రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్న పార్టీ కాంగ్రెస్



**తాండూరు అక్టోబర్ 10 (రిపబ్లిక్ న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పై హైకోర్టులో స్టే రావడానికి కారుకులు బీఆర్ఎస్, బీజేపీ పార్టీలే అని, సవితి తల్లి ప్రేమను చూపిస్తూ నాటకాలు ఆడుతున్నారని కాంగ్రెస్ సీనియర్ నాయకులు లొంక నర్సింహులు అన్నారు.శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే ఉత్తర్వులు జారీ చేయడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ బీసీల రిజర్వేషన్లకు కట్టుబడి ఉందని అన్నారు. ప్రభుత్వం బిసిల కోసం ఢిల్లీలో సైతం పెద్ద ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారనీ గుర్తు చేశారు. బీఆర్ఎస్, బీజేపీలు హైకోర్టులో వేసిన కేసులో ఎందుకు ఇంప్లీడ్ కాలేదో బీసీలకు జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు. ఆ రెండు పార్టీలు కలిసి బీసీ రిజర్వేషన్లను అడ్డుకున్నాయన్నారు. సవితి తల్లి ప్రేమను చూపిస్తున్నాయని అన్నారు. బీసీ రిజర్వేషన్ల బిల్లును గవర్నర్ ఆమోదించకపోవడానికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వమే కారణమని విమర్శించారు.10 ఏళ్లలో ఏ ఒక్క రోజు కూడా బీసీ రిజర్వేషన్ల పై బీఆర్ఎస్ నోరు మెదపద లేదని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన మాటకు కట్టుబడిందని, 42 రిజర్వేషన్ల కాంగ్రెస్తోనే సాధ్యమవుతుందని అన్నారు.

## రాయికల్ కేశవ్ నగర్ లో
## పెద్దమురికే కాల్వ నిర్మించాండి.

### -7 వార్డ్ కేశవ నగర్ ప్రజలు



**రాయికల్ పట్టణం, అక్టోబర్ 10, ( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల్ జిల్లా రాయికల్ పట్టణంలోని ఏడో వార్డు మురికి కాలువ కూలిపోయి నేలలు నడుస్తున్న మున్సిపల్ సిబ్బంది ఇంతవరకు దానికి మరమ్మత్తులు చేయక కనికరపు రాజనర్సయ్య ఇంటి వద్ద మురికి కాలువ పూర్తి కూలిపోయి ఇంట్లోకి నీళ్లు ప్రవేసిస్తున్నాయి ఈ విషయమై పలుమార్లు మున్సిపల్ అధికారులకు పారిశుధ్య సిబ్బందికి ఎన్నో మర్లు చెప్పిన పట్టించుకునే మున్సిపల్ అధికారులు లేరు ఈ మురికి కాలువ నిర్మించి45 సంవత్సరాలు గడుస్తున్నా కొత్తగా నిర్మించలేదు మురికి కాలువ పడిగెల రవీందర్ ఇంటి నుండి అంగడి బజార్ ద్వారా అయిత లక్ష్మీనారాయణ ఇంటి వద్ద అలాగే మహేశ్వర్ టాకీస్ నుండి వెంకటేశ్వర ఫోటో స్టూడియో నుండి మేకల జనార్ధన్ షాపు కటికే వాడ నుండి బుడికే పెద్ద గంగన్న ఇంటి వద్ద అలాగే మున్సిపల్ చైర్మన్ మొర హన్మాండ్ల ఇంటి నుండీ కాకర మారుతి రెడ్డి కొట్టాము వద్ద మురికి కాలువ కలిసి అక్కడ నీళ్లు అధికం మై హొంగార్డ్ స్వామి ఇంట్లోకి నీళ్లు పోవడం వర్షాలు వస్తున్నాయి అంటే అటు మురికి కాలువ సరిపోక స్వామి ఇంట్లోకి నీళ్లు పోవడంతో రోడ్ సముద్రములగా ఏర్పడి దువ్వ నవీన్ ఇంట్లకు నీరు ప్రవేశిస్తుంది అందుకే హొంగార్ స్వామి ఇంటినుండి కనికరపు రాజనర్సయ్య ఇంటి వరకు అండర్ డ్రైన్ ఏర్పాటు చేయాలని ఏడవ ఎనిమిదవ వార్ధలా ప్రజలు కోరుతున్నారు 15 కోట్ల నిధులనుండి అండర్ గ్రౌండ్ మురుకి కాలువ ఏర్పాటు చేయ్యాలని కోరారు తాత్కాలిక మరమత్తుగా చెడిపోయిన మురికి కాలువలు ముందుగా మరవత్తులు చేయాలని ప్రజలు కోరుతున్నారు

## బాణా సంచ విక్రయాలకు అనుమతులు తప్పనిసరి

### నిబంధనలకు విరుద్ధంగా ఉంటే చర్యలు తప్పవు -యాలాల ఎస్.ఐ. విట్టల్ రెడ్డి




**యాలాల అక్టోబర్ 10, (రిపబ్లిక్ న్యూస్)** దీపావళి పండుగ సందర్భంగా ఏర్పాటు చేసే బాణా సంచ విక్రయాల దుకాణాలకు అనుమతులు తప్పనిసరిగా ఉండాలని యాలాల ఎస్. ఐ. విట్టల్ రెడ్డి పేర్కొన్నారు. యాలాల మండలంలో ఏర్పాటు చేసే టపాకాయల వ్యాపారస్తులు అనుమతులు లేకుండా టపాసులు విక్రయిస్తే చర్యలు తీసుకోవడం తో పాటు కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఎస్సై విట్టల్ రెడ్డి పేర్కొన్నారు.అన్నారు. నిబంధనల ప్రకారం బహిరంగ ప్రదేశంలో బాణాసంచా దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలని అలాగే టపాసులు నిల్వచేసే సమయం లో ప్రమాదం జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించాలని తెలిపారు.

## వివాహ వేడుకలో జనసేన నేత సామినేని ఉదయభాను



**ఎన్టీఆర్ జిల్లా మంగళగిరి అక్టోబర్ 10 (రిపబ్లిక్ న్యూస్)**
మంగళగిరి లోని %CK% కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన వివాహ మహోత్సవంలో, కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ తనయుడు మరియు బాపట్లకు చెందిన గోపాళం రామస్వామి (బాబ్జీ) కుమార్తె వివాహానికి హాజరైన ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను, నూతన వధూవరులు సందీప్ కు - శ్రీలేఖ కుహృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసి, వారిని ఆశీర్వదించారు.

### జగిత్యాల్ జిల్లా కొడిమ్యాల లో మేట ఫావుండ్ ప్రో యాప్ ద్వారా

# క్రిప్టోకరెన్సీ కేసులో ముగ్గురు నిందితుల అరెస్ట్

### - - -విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐ పి స్

**రాయికల్ పట్టణం,అక్టోబర్ 10, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా కొడిమ్యాలా పోలీస్ స్టేషన్లో మేట ఫౌండ్ ప్రో యాప్ ద్వారా క్రిస్టో కరెన్సీ కేసులో ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశామని జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్ వెల్లడించారుకస్తూరి రాకేష్ కుమార్ 50, జగిత్యాల్సింగిరెడ్డి తిరుపతి రెడ్డి 49 కొడిమ్యాల గ్రామం.వీరబత్తిని రాజు 45 కొడిమ్యాల గ్రామం నిందితులు మెట ఫాండ్ ప్రో యాప్ ను క్రేయేట్ చేసి ఒక లక్ష రూపాయలు పెట్టుబడి పెడితే మూడు లక్షల రూపాయలు వస్తాయని అదేవిదంగా ఎక్కువ మందిని జాయిన్ చేపిస్తే ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చు మరియు విధేశీ యాత్రలు ఉచితంగా చేయవచ్చు అని గొలుసుకట్టు వ్యాపారం పేరుతో జగిత్యాలకు చెందిన కస్తూరి రాకేష్ కుమార్ అమాయక ప్రజల నుండి డబ్బులు వసూల్ చేసినారు ఇట్టి డబ్బులను క్రిప్టో కరెన్సీ లో ఇన్వెస్ట్ చేసి పెద్ద మొత్తం లో లాబాలను ఆశించవచ్చు అని కస్తూరి రాకేష్ కుమార్ కొడిమ్యాలకు చెందిన సింగిరెడ్డి తిరుపతి రెడ్డి,వీరబత్తిని రాజు లతో కలిసి మూకుమ్మడిగా కొడిమ్యాలకు చేంధిన ముగ్గురు వద్ద నుండి సుమారు 20




లక్షల రూపాయలు వసూలు చేసి వారికి మూడింతల లాభం వస్తుందని మరియు గోవా, సింగపూర్, దుబాయ్ వంటి దేశాలకు ఉచితంగా టూర్ పంపిస్తామని ఆశ చూపి ఎటువంటి డబ్బులు వారికి ఇవ్వకుండ మోసం చేసినారు మరియు మేట ఫావు%శీ%డ్ ప్రో యాప్ ని కూడ క్లోజ్ చేయగా, పెట్టుబడి పెట్టిన అనేక మంది బాధితులు నష్టపోయినారు. ఇందుకు గాను కొడిమ్యాల కు చెందిన బాధితురాలు పిర్యాదు మేరకు కొడిమ్యాల పోలీస్ స్టేషన్ నందు 318(4), 316(2), ర్ ఓ 3(5) సెక్షన్ 5 అఫ్ తెలంగాణ ప్రొటెక్షన్ ఆఫ్ డిపాజిటర్స్ అండ్ ఫైనాన్స్ఇల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ 1999 సెక్షన్ 3 అండ్ 4 ప్రైస్ షీట్స్ అండ్ మనీ సర్కులేషన్స్ స్కీమ్స్ బానింగ్ యాక్ట్ 1978 కేసు నమోదు చేసి ఎ -2 తిరుపతిరెడ్డి మరియు ఎ -3 వీరబత్తిని రాజు లను తేదీ 08-10-2025 రోజున అరెస్ట్ చేసి కోర్ట్ కు పంపించనైనది, ఇన్వెస్టిగేషన్ లో భాగంగా ఎ -1 రాకేష్ కుమార్ ను ఈరోజు అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించడం జరిగింది.

ఎ -1 రాకేష్ కుమార్ ను అరెస్ట్ చేసే సమయం లో ఈ క్రింద తెలిపిన తోషిబా లాప్టాప్ 1,00,000 రూపాయలు బ్యాంక్ అకౌంట్ పాస్ బుక్స్ ఏటీఎం కార్డ్స్ క్రెడిట్ కార్డ్స్ వస్తువులను సీజ్ చేసినాము

కావున ప్రజలేవరు గొలుసు కట్టు వ్యాపారం పేరుతో క్రిప్టో కరెన్సీ లో ఇన్వెస్ట్ చేసి అధిక మొత్తంలో లాబాలను అందిస్తామని మరియు విదేశీ టూర్లకు పంపిస్తామని చెప్పే వారి మాటలు నమ్మి మోసపోవద్దు అని జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్ సూచించారు

మీడియా సమావేశంలో డిఎస్పి రఘు చందర్, మల్యాల సి.ఐ రవి, కోడిమ్యల ఎస్సై సందీప్ పాల్గొన్నారు.

### “”స్థానిక ఎన్నికల బి సీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే ఇవ్వడంపట్ల””

### రాయికల్ మండల ఎంపీటీసీలు జడ్పిటిసి గా పోటీచేస్తున్న

# అభ్యర్థులకు గుండె ఆగినంత పని అయింది !!!!!

**రాయికల్ పట్టణం, అక్టోబర్ 10, ( రిపబ్లిక్ న్యూస్)**
స్థానిక ఎన్నికల బి సీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే ఇవ్వడం పట్ల ఎన్నికల కమిషన్ కోర్టు చెప్పిన విధంగానే నడుస్తామని ఎన్నికల వాయిదా వేస్తున్నట్టు ఒక ప్రకటనలో తెలిపారు

గ్రామాలలో మండలాలలో ఆశవాహులకు బ్రేక్ పడినట్టయి%శీ%ది ఇప్పటికే గ్రామాల వారిగా ప్రచారాలు కూడా మొదలు చేశారు కొన్ని గ్రామాలలో గ్రూపులుగా ఏర్పడి వారిని మద్యంతో ముంచేత్తుతున్నారు ఈ వార్త తెలియగానే ఆశావాహులు పూర్తి గా విస్మయం చెందారు హైకోర్టు తీర్పు వల్ల కొ%శీ%త మంది అభ్యర్థులకు గుండెపోటు వచ్చినంత పని అయిపోయింది అని అనుకున్నారు ఇక పార్టీల విషయానికొస్తే కాంగ్రెస్ పార్టీ 42 శాతం బి సీ రిజర్వేషన్ అమలు చేస్తూ ఎన్నికల కమిషన్కులేఖ రాశారు ఎన్నికల కమిషన్ కూడా 42% బీసీ రిజర్వేషన్ ఒప్పుకొని అదే పద్ధతిలో రిజర్వేషన్లకు వెళ్లారు పార్టీల విషయానికొస్తే బిఆర్ఎస్ పార్టీ బిజెపి పార్టీ రెండు కలిపి ఆడుతున్న డ్రామా అని బహిరంగంగానే తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ ఆరోపించారు మేము బీసీలకూ న్యాయం చేస్తామని తప్పనిసరి 42 శాతం రిజర్వేషన్లు వచ్చిన తర్వాతనే స్థానిక ఎన్నికలు జరుపుతామని ఆయన చెబుతున్నారు

ఈ విషయమై కాంగ్రెస్ పార్టీలో మల్ల గుల్లాలు నడుపుతున్నారు ఏమి చేయాలి సుప్రీంకోర్టుకు వెళదామా లేక హైకోర్టుకే సమాధానం చెబుదామా అని ప్రభుత్వా




వర్గాలు అంటున్నాయి అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ చెప్పిన విదంగా నే ప్రభుత్వ వర్గాలు వు%శీ%టాయి కదా!!ఇక బిజెపి మాత్రం కాంగ్రెస్ పార్టీ బీసీలను తప్పుదోవ పట్టిస్తుందని కావాలని ప్రజలతో కాంగ్రెస్ పార్టీ నాటకాలు ఆడుతున్నారు మా పార్టీ ఎప్పుడు స్థానిక ఎన్నికల్లో వస్తాయో అప్పుడే పోటీలో సిద్ధంగా ఉన్నామని కోర్టు తీర్పు మాత్రం గౌరవిస్తామని దానిపై మేము మాట్లాడలేకపోతున్నామని ఈ సందర్భంగా అంటున్నారు తెలంగాణలో బలమైన పార్టీ క్యాడర్ కలిగిన భారతీయ రాష్ట్ర సమితి మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను మోసము చేయడానికి ఇలాంటి ప్రయత్నాలు చేస్తుందని ఎన్నో వాగ్దానాలు చేసి అందులో ఇదొక వాగ్దానం అని బి ఆర్ స్ పార్టీవారు బహిరంగానే అంటున్నారు

ఏది ఏమైనా బీసీలకు అన్యాయం జరగద్దని పార్టీల వారు మీరు ఎలా ఉన్నా మాకు నష్టం చేయొద్దని బీసీ సంఘాల నేతలు అంటున్నారు

పలువురు పార్టీల అభ్యర్థులు అధికారంలో వున్నా కాంగ్రెస్పార్టీ అభ్యర్థిగా పార్టీపాండ్కా పూర్తి చేసుకున్న వారు ఇప్పటికే పార్టీ నాయకులకు ముడుపులు ముట్టినట్టు తెలుసుతుంది అని రాజకీయావిస్లాసకులు అంటున్నారు

వారు మళ్లీ ఎన్నికల తేదీ ఎప్పుడు వస్తది అప్పుడు మరిన్ని పార్టీకిపాండ్ ఇవ్వడం ఉంటుందో అని పోటీ చేసె అభ్యర్థులు భయపడుతున్నారు కొంత మంది అభ్యర్థులు ఏమోఅని పార్టీ మాకు టికెట్ ఇస్తుందో లేదో అని అభ్యర్థులు బాయపడుతున్నరు

జగిత్యాల్ జిల్లా రాయికల్ మండల కేంద్రాల్లో ఎన్నికలు వాయిదా పట్ల పలు పార్టీల వారు కలిసి సమూహంగా ఏర్పడి మళ్లీ ఎప్పుడు ఎన్నికలు వస్తాయో అని ఎదురు చూస్తున్నారు

# ఏటీసీలో శిక్షణతో విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాట

### మెదక్ జిల్లా హవేలీ ఘన్పూర్ మండలం కేంద్రంలోని అడ్వాన్స్డ్ టెక్నాలజీ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





**మెదక్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 10 ( రిపబ్లిక్ న్యూస్ )** శుక్రవారం జిల్లా కేంద్రంలోని హవేలి ఘనపూర్ మండలం లో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ ను లిజిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఐటిఐ ప్రిన్సిపల్ శ్రీనివాస్ తో కలిసి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఏ. టి. సి సెంటర్ మొత్తం కలియ తిరిగి సౌకర్యాలను జరుగుతున్న వివిధ పనులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు, పెండింగ్లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. వివిధ కోర్సుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఏటీసీలో ఉన్న అధునాతన మిషనరీ గురించి వివరాలను సంబందిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఏటీసీ శిక్షణ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తును అందిస్తుందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు.ఈ సందర్భనలో కలెక్టర్ వెంట ఏ టి సి సెంటర్ నిర్వాహకులు. సిబ్బంది పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై మెరుపు దాడి

### : నలుగురు అరెస్ట్, నగదు, సెల్ ఫోన్లు సీజ్ చేసిన సిర్గాపూర్ పోలీసులు

**సంగారెడ్డి జిల్లా స్టాపర్, అక్టోబర్ 11 ప్రజా రిపబ్లిక్ న్యూస్**
సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండలంలోని అంతర్గాం తండాలో పేకాట ఆడుతున్నారనే సమాచారంతో శుక్రవారం అర్ధరాత్రి పోలీసులు మెరుపు దాడి నిర్వహించారు. ఈ దాడిలో నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి పేక ముక్కలు, రూ.3250 నగదు, మూడు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై మహేష్ మాట్లాడుతూ, మూడు ముక్కల పేకాట ఆడుతున్నారనే కచ్చితమైన సమాచారంతో ఈ దాడి జరిగిందని తెలిపారు. ప్రజలు పేకాట వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని, లేకపోతే జీవితాలు నాశనం చేసుకోవడమే కాకుండా కుటుంబాలను వీధి పాలు చేసుకుంటారని ఆయన హెచ్చరించారు. ఈ ఆపరేషన్లో సీతారం, విష్ణు వర్ధన్ రెడ్డి



# ఈ నెల 14న తెలంగాణ రాష్ట్ర బంద్

### సబ్బండ బీసీ కులాలు అన్నీ కలిసి తెలంగాణ రాష్ట్రం బంద్ ను విజయవంతం చేద్దాం...

### మేమెంతో మా వాటా అంతా కావాల్సిందే, బీసీలం అంటే అంత చిన్న చూపా, ధర్మాసనంపై నమ్మకం ఉంది..

**జగిత్యాల అక్టోబర్ 10, రిపబ్లిక్ న్యూస్**

ఈ రోజు తేది: 10-10-2025 శుక్రవారం రోజున జగిత్యాల జిల్లా కేంద్రంలో జరిగిన బిసి సంక్షేమ సంఘం సమావేశంలో బిసి నాయకులు మాట్లాడుతూ ఈనెల 14న రాష్ట్ర బంద్ విజయవంతం చేద్దామని అన్నారు. హైకోర్టులో జరిగిన పరిణామాలపై స్థానిక సంస్థల ఎన్నికల్లో 9 జీవో బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడంపై బీసీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యాంగం ద్వారా మా హక్కులను కోరుతున్నాం, ధర్మాసనం పై మాకు నమ్మకం ఉంది, మేం ఎంతో మా వాటా అంత రావాల్సిందే అని 58% శాతం ఉన్న మేము 42% రిజర్వేషన్ రాష్ట్ర ప్రభుత్వం జీవో తీసుకువస్తే కొంతమంది కుట్రదారులు దీనిని సవాల్ చేస్తూ హైకోర్టులో వేయడం దురదృష్టకరమని ఆయన అన్నారు. ఈ నెల 14 న రాష్ట్రవ్యాప్తంగా బందుకు బీసీ సంఘాలు పిలుపునిచ్చాయి. రిజర్వేషన్ల సమస్యను బీసీ సంఘాలకు జరుగుతున్న అవమానాల మీద తిరుగుబాటుగా భావించి రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనకు దిగుతున్నట్లు తెలిపారు. వ్యవస్థలు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న నేపథ్యంలో రాష్ట్ర బంద్కు పిలుపునిస్తున్నట్లు తెలిపారు అన్ని రాజకీయ పార్టీలు ఈ బందుకు మద్దతు ప్రకటించాలని కోరుతున్నాము. రిజర్వేషన్ల చరిత్రలో ఇది మరువలేని సంఘటన అని తెలిపారు. దేశ చరిత్రలో నోటిఫికేషన్ ఇచ్చిన తర్వాత స్టే ఇచ్చినది ఇదే మొదటిసారి అని పేర్కొన్నారు. ఎన్నికల



నోటిఫికేషన్ వేసిన తర్వాత స్టే ఇవ్వడమనేది బీసీల నోటి దగ్గర ముద్దను లాక్కొన్నట్టేనని అన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాలు కూడా ఉన్నాయి. ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసిన తర్వాత స్టే ఇవ్వకూడదని 9 జీవో యొక్క బలమైన, హేతుబద్ధమైన, చట్టబద్ధమైన నియమాలు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.సి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కొక్కు గంగాధర్, బి.సి యువజన సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ తిరుపురం రాంచందర్, బి.సి మహిళా సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ దాసరి రజని, బి.సి న్యాయవాదుల సంఘం జిల్లా అధ్యక్షులు కూర్మాచలం ఉమా మహేష్, బి.సి మహిళా సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి రాచకొండ రోజా (న్యాయవాది), బి.సి సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు రాపర్తి రవి, బి.సి సంక్షేమ సంఘం సాంస్కృతిక కార్యదర్శి బొమ్మిడి నరేష్ కుమార్, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి ఎలుక భగవాన్ యాదవ్, బి.సి యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అనుమల్ల సంజయ్ సామ్రాట్, బి.సి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు దండుగుల వంశీ, బి.సి సంక్షేమ సంఘం జగిత్యాల మండలాధ్యక్షుడు గుంటి గంగారాం, బి.సి సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షురాలు బండపెల్లి మల్లీశ్వరి, బి.సి సంక్షేమ సంఘం జగిత్యాల మండలాధ్యక్షుడు బందెల మల్లయ్య, బి.సి సంక్షేమ సంఘం సారంగాపూర్ మండలాధ్యక్షుడు బాస నాగేందర్, యూత్ కో-ఆర్డినేటర్ హృషికేష్, బండపెల్లి నర్సయ్య, బి.సి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ యువజన దినోత్సవ వేడుకలు

**అనంతపురం సాహిత్యం, అక్టోబర్ 10,(రిపబ్లిక్ న్యూస్):**
న్యూఢిల్లీలో జరిగే జాతీయ యువజన దినోత్సవంలో పాల్గొనేందుకు యువతకు గొప్ప అవకాశం కేంద్ర ప్రభుత్వం కల్పించింది.భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ జనవరి 12న స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని జాతీయ యువజన దినోత్సవం నిర్వహించబోతోంది. ఈ దినోత్సవం వివిధ సాంస్కృతిక, సామాజిక నేపథ్యాల నుండి యువతను ఏకం చేసి, జాతీయ సమైక్యత, సాధికారతను పెంపొందించే కీలక వేదికగా మారుతోంది. 2026 జనవరిలో న్యూఢిల్లీలో జరగనున్న జాతీయ యువజన దినోత్సవం కార్యక్రమంలో పాల్గొనాలనుకునే యువత కోసం వివిధ పోటీలను నిర్వహించనున్నారు. ఈ పోటీలు వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ కార్యక్రమం కింద యువతను నిమగ్నం చేసే లక్ష్యంతో భారత యువజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రత్యేక కార్యాచరణ రూపొందించినది. వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ వికసిత్ భారత్ యంగ్ ఛాలెంజ్ క్రింద, సెప్టెంబర్ 1, 2025 నుండి అక్టోబర్ 15, 2025 వరకు ఆన్‌లైన్‌లో వికసిత్ భారత్ క్విజ్ నిర్వహించబడుతుంది. ఈ క్విజ్, మై భారత్ పోర్టల్ లో హోస్ట్ చేయబడినది. ఎంపికైన యువతకు ప్రధానమంత్రి, కేంద్ర మంత్రులు, సీనియర్ అధికారులు, పరిశ్రమ నేతలు, విధాన తయారీదారుల ముందు తమ ఆలోచనలు సమర్పించే అరుదైన అవకాశం లభిస్తుంది. ఈ క్విజ్‌లో పాల్గొనడానికి 15-29 సంవత్సరాల వయస్సు గల యువత అర్హులు. క్విజ్ ప్రశ్నలు బహుళ ఎంపికల రూపంలో ఉంటాయి, ప్రతి ప్రశ్నకు 2-4 ఎంపికలు ఉంటాయి, వాటిలో ఒకే ఒక సమాధానం సరైనది. ఈ క్విజ్ 12 భాషలలో (తెలుగు సహా) నిర్వహిస్తారు. గడువు తేదీ అక్టోబర్ 15, 2025ఉంది. క్విజ్ లో పాల్గొనడానికి, యువత ఈ వెబ్సైట్ **https://mybharat.gov.in** మొబైల్ ద్వారా రిజిస్టర్ చేసుకొని ఈ లింక్ **https://mybharat.gov.in/pages/vbyld_2026** ద్వారా క్విజ్ నందు పాల్గొనవలసిందిగా యన్. రవి శంకర్ రెడ్డి, ముఖ్య కార్యనిర్వాహణాధికారి, ఆన్ సెట్, జిల్లా యువజన సర్వీసుల శాఖ,, అనంతపురము వారు ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

# ఉచిత వైద్య శిబిరాలు పేదలకు వరం డాక్టర్ బెజ్జరపు మురళి







**మెట్టుపల్లి, అక్టోబర్ 10, రిపబ్లిక్ న్యూస్.**
జగిత్యాల జిల్లా మెట్పల్లిలోని సాయి శ్రీనివాస హాస్పిటల్ 26 వార్షికోత్సవం సందర్భంగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని బెజ్జారపు మురళి గారు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదలకు కార్పొరేట్ వైద్యం అందించడానికి ఈ శిబిరాన్ని నిర్వహించామని సికింద్రాబాద్ యశోద హాస్పిటల్ డాక్టర్స్ ఇక్కడికి విచ్చేసి తమ ఉచిత సేవలను పేదలకు అందించారు. మునుముందు ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో చేసి పేదలకు సేవ చేయాలనే ఉద్దేశంతో ముందుకు వచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో సాయి శ్రీనివాస హాస్పిటల్ ఫౌండర్ అండ్ చైర్మన్ డాక్టర్ బెజ్జోరం డాక్టర్ బెజ్జోరపు శ్రీనివాస్, మేనేజ్మెంట్ ఇంచార్జ్ అవుట్ల లక్ష్మణ్, ప్రముఖ వ్యాపారవేత్త మైలారపు లింబాద్రి, అబ్దుల్ హాఫీజ్, యమ రాజయ్య జెట్టి లింగం కంబ సురేష్ శంకర్, ఎలగందుల లక్ష్మీ నరసయ్య, జలంధర్, మాడిశెట్టి నవీన్, డాక్టర్ వివేక్, డాక్టర్ రఫీ, డాక్టర్ మౌనిక రెడ్డి, యశోద హాస్పిటల్ కిరణ్ అఖిల్, హాస్పటల్ సిబ్బంది మనిషా దీపిక, సుజాత, సింధు, నితిన్,కార్తీక్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# బోధ నేతర కార్యక్రమాలను బహిష్కరిస్తున్నాం : ఫ్యాప్టో



**చౌడేపల్లి అక్టోబర్ 10 రిపబ్లిక్ న్యూస్** బోధ నేతల కార్యక్రమాలను బహిష్కరిస్తున్నట్లు మండల ఫ్యాప్టో నాయకుడు లింగమూర్తి అన్నారు బోధనేతర పనులకు స్వస్తి పలుకుతామంటూ శుక్రవారం వారు స్థానిక ఎంఈఓ కు వినతి పత్రాన్ని అందించారు ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ ఉపాధ్యాయుల హాజరు విద్యార్థుల హాజరు మధ్యాహ్న భోజన పథకం నకు సంబంధించిన పనులు మాత్రమే ఉపాధ్యాయులు చేపడుతారన్నారు మూల్యాంకనానికి సంబంధించిన పరీక్షల నిర్వహణకు తప్ప ఏ ఇతర బోధనేతర పనులకు తాము స్వస్తి పలుకుతున్నట్లు వివరించారు అవసరమైన గూగుల్ సీట్లు నింపడం విద్యా శక్తి జీఎస్టీ 2.0 లాంటి సీజనల్ ప్రచార కార్యక్రమాలను చేపట్టబోమని తెలియజేశారు అనంతరం ఎంఈఓ కు వినతి పత్రాన్ని అందించారు ఈ కార్యక్రమంలో మండల టాప్ టు నాయకులు జగన్మోహన్ రెడ్డి, సుధాకర్ నాయుడు, మునిరాజా, బాబు రమేష్, నాగరత్నమ్మ ,సుమిత్ర, మోహన్, శివ శంకర్ రెడ్డి, రాధాకృష్ణ ,రమణప్ప, హరినాథ్, రమేష్ ,అర్జున్ నాయక్ ,రాజేష్ ,మనోహర్, రాణి ,శంకర్ నాయక్ ,లక్ష్మీపతి, వెంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# వోట్ చోరీ సంతకల సేకరణ కార్యక్రమం ప్రారంభించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి







**సంగారెడ్డి జిల్లా స్టాపర్, అక్టోబర్ 11 ప్రజా రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ నియోజకవర్గంనారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని ఎమ్మెల్యే స్వగృహం లో భారతదేశంలో బీజేపీ పార్టీ అధికారాన్ని అడ్డం పెట్టుకొని ఎన్నికల అధికారులతో కుమ్మకై కాంగ్రెస్ పార్టీ ఎక్కడ అయితే బలంగా ఉందో ఆ ప్రాంతాల్లో బీజేపీ పార్టీ ఓట్ చోరీ కి పాల్పడి అధికారం గద్దెనెక్కిందని ఈ సందర్భంగా బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పార్టీ అగ్ర నాయకు రాహుల్ గాంధీ గారు బీజేపీ ప్రభుత్వం పై ఓట్ చోరీ పై పోరాటం బిజెపి పార్టీ చేస్తున్న మోసాలు గ్రామ గ్రామానికి చేరాలని ఉద్దేశంలో భాగంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రదేశ్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారి ఆదేశాల మేరకు నారాయణఖేడ్ నియోజకవర్గంలో ఓట్ చోరీ పై సంతకాల సేకరణకు ప్రారంభించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం మాట్లాడుతూ,కేంద్రంలోని బిజెపి పార్టీ అధికారం అడ్డం పెట్టుకొని కేంద్ర ఎన్నికల అధికారులతో కుమ్మక్కై కాంగ్రెస్ పార్టీ ఇక్కడైతే బలంగా ఉందో బడుగు బలహీన వర్గాల ఓట్లను తొలగించి బహు బలహీన వర్గాల ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటారని భావించిన బిజెపి పార్టీ వాళ్ల ఓట్లను తొలగించి అధికార గద్దెనెక్కిందని ఎమ్మెల్యే అన్నారు.కర్ణాటక రాష్ట్రంలో ఒకే ఇంటి నంబర్ తో ఒకే ఇంట్లో 80 నకిలీ ఓట్లను తయారు చేశారని ఇలాంటివి కేవలం కర్ణాటక రాష్ట్రంలోనే కాకుండా దేశం మొత్తంలో బిజెపి పార్టీ ఇలానే చేసిందని ఎమ్మెల్యే అన్నారు
నారాయణఖేడ్ ఉప ఎన్నికల్లో %ఎతీం% ప్రభుత్వం మాజీ మంత్రి హరీష్ రావు ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని ప్రభుత్వాన్ని అడ్డం పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ యొక్క పదివేల ఓట్లను తొలగించి వికారం అడ్డుపెట్టుకొని ఉప ఎన్నికల్లో విజయం సాధించారని ఎమ్మెల్యే గారు ఆరోపించారు
ఈ సంతకాలను అక్టోబర్ 15 లోపల ఏఐసీసీ కేంద్రానికి పంపాలని కావున గ్రామ గ్రామంలో ప్రతి వార్డులలో సంతక సేకరణ చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎమ్మెల్యే పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు మున్సిపల్ పట్టణ ముఖ్య నాయకులు, పార్టీ ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు, బీసీ సెల్ ఎస్సీ సెల్ ఎస్సీ సెల్ మైనార్టీ నాయకులు పెద్ద ఎత్తున సంతక సేకరణ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ పై అవగాహన



**చౌడేపల్లి అక్టోబర్ 10 రిపబ్లిక్ న్యూస్**సూపర్ జీఎస్టి సూపర్ సేవింగ్స్పై స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన జీఎస్టీ 2.0 లో ధరలను గురించి వివరించారు ఈ సందర్భంగా ఇన్చార్జ్ ఎంపీడీవో షబ్బీర్ అహ్మద్ ప్రసంగిస్తూ ప్రభుత్వం ప్రకటించిన జీఎస్టీ 2.0 వల్ల సామాన్యులకు లాభదాయకమన్నారు నిత్యవసర సరుకుల నుంచి ఎలక్ట్రానిక్ ఎలక్ట్రికల్స్ వంటి వస్తువుల మందులు వంటివి నూతనంగా ప్రవేశపెట్టిన జిఎస్టి 2.0 ద్వారా తగ్గింపు ధరలకు విక్రయిస్తున్నట్లు వివరించారు. అదేవిధంగా ఎండి ఎలక్ట్రానిక్స్ ఆధ్వర్యంలో స్టాల్స్ ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ అధికారులు, కార్యదర్శులు, ఏఎన్ఎంలు ,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ మోసం: గీతారెడ్డి తీవ్ర విమర్శలు



**సంగారెడ్డి జిల్లా స్టాపర్, అక్టోబర్ 11 ప్రజా రిపబ్లిక్ న్యూస్**
సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకురాలు చింతల గీతారెడ్డి, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి, ఇప్పుడు మాట తప్పి కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోందని ఆరోపించారు. 50% పరిమితి, రాజ్యాంగ సవరణ అవసరాన్ని తెలిసి కూడా ప్రజలను మోసం చేశారని ఆమె మండిపడ్డారు.

## 12న జిల్లాలో పల్స్ పోలియో కార్యక్రమం డీఎంహెచ్ఓ నాగ నిర్మల



**సంగారెడ్డి జిల్లా స్టాపర్, అక్టోబర్ 11 ప్రజా రిపబ్లిక్ న్యూస్**
సంగారెడ్డి జిల్లాలో ఈనెల 12 నుంచి 14 వరకు పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డీఎంహెచ్ఓ నాగ నిర్మల తెలిపారు. ఆమె మాట్లాడుతూ.. జిల్లాలో 1,137 పోలియో బూత్ కేంద్రాలను ఏర్పాటు చేశామని చెప్పారు. జిల్లాలో ఐదేళ్లలోపు పిల్లలు 1,91,668 మంది ఉన్నారు. చిన్నారులందరికీ తల్లిదండ్రులు పోలియో చుక్కలు వేయించాలని ఆమె సూచించారు.

## బీజేపీ ఆధ్వర్యంలో కందిలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం



**సంగారెడ్డి జిల్లా స్టాపర్, అక్టోబర్ 11 ప్రజా రిపబ్లిక్ న్యూస్**
బీసీ రిజర్వేషన్లను అడ్డుకున్నారని ఆరోపిస్తూ, కంది చౌరస్తా వద్ద బీజేపీ ఆధ్వర్యంలో శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. జిల్లా ఉపాధ్యక్షుడు పోచారం రాములు మాట్లాడుతూ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. బీసీలను మభ్య పెట్టేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులకు 42% పిట్ మెంట్ తో పి.ఆర్. సి. ని అమలు చేయాలి


**తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ యూనియన్ అధ్యక్షులు రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఏలూరి శ్రీనివాసరావు**





**మెదక్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 10 ( రిపబ్లిక్ న్యూస్ )**
తెలంగాణ గెజిటెడ్ అధికారుల కేంద్ర సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం తేది: 10-10-2025 నాడు ఉ:10.30గం.లకు ఏడుపాయల, పాపన్నపేట్ మండలం, మెదక్ జిల్లా నందురాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఏలూరి శ్రీనివాసరావు గారి అధ్యక్షతన జరిగింది, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ ఏ. సత్యనారాయణ గారు సమావేశాన్ని ప్రారంభించారు.
ఈ సమావేశంలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల కేంద్ర సంఘం కార్యవర్గం, తెలంగాణ (33) జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు మరియు సచివాలయం, హైదరాబాద్ సిటీ అధ్యక్ష కార్యదర్శులతో పాటు తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం (106) శాఖల ఫోరమ్స్ అధ్యక్ష కార్యదర్శులు మహిళా విభాగం కార్యవర్గం పాల్గొన్నారు.
పలు ముఖ్యమైన విషయాలపై విస్తృత మైన చర్చ అనంతరం ఈ క్రింది తీర్మానాలను సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది.
1. 01-07-2023 . 8 (%ఖఎ =ఐఇఐంఖఈఇ ఙఈఎఐఆఇంఖఈఇ =ఙఞ=ఈశ%) 2 వెంటనే తెప్పించుకొని ఉద్యోగులకు 42% పిట్ మెంట్ ను ఇచ్చి తెలంగాణ రెండవ పి.ఆర్.సి. (%ఞ=ఙ%) ని వెంటనే అమలు చేయాలని తీర్మానించనైనది%ఠ
%2.1 (5) 4. 2 (01-07-2023, 01-01-2024, 01-07-2024, 01-2025, 01-07-2025) పెండింగ్ ఐదు డీఏలను వెంటనే విడుదల చేయాలని తీర్మానించనైనదిఎఎ
3. ప్రభుత్వం ప్రకటించిన మేరకుబీ ప్రభుత్వం మరియు ఉద్యోగుల కాంట్రిబ్యూషన్ సమాన నిష్పత్తి లో చేసి ఉద్యోగుల ఆరోగ్య పథకం (%ఙఆ=ఞఞఐఆఙ%శ్రీఎఏవం ఎమ్రుశ్రీస్త వాఏఖ్యవఆ%) విధి విధానాలను ను వెంటనే అమలు పరచాలి.
4. రాష్ట్రంలో కాంట్రిబ్యూషన్ పెన్షన్ (%ఞఙాా%)ను రద్దుచేసి పాత పెన్షన్ స్కీమ్ (%ఠఙాా%)ను పునరుద్ధరణ చేయాలని తీర్మానించనైనది!
5. ఉద్యోగ గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్స్ (64) సమస్యల పై సానుకూలంగా స్పందించి (25 డిమాండ్లను కొంత మేరకు పరిష్కరించినందుకు) రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ, ఏకగ్రీవంగా ఆమోదించి తీర్మానించనైనది.
6. ఇంకను కొన్ని శాఖలలో పెండింగ్ లో ఉన్న అద్దె వాహనాల బకాయిలను వెంటనే విడుదల చేయాలిబీ అద్దె వాహనాలకు ప్రస్తుతం చెల్లిస్తున్న రూ.34 వేలను 2012లో నిర్ధారించిన విధంగా ఇప్పటికి చెల్లిస్తున్నారు. డీజిల్ ధరలు రెట్టింపు అయినందున కనీసం రూ.50 వేలకు పెంచాలని తీర్మానించనైనది
7. జిల్లాల శాఖలు మరియు ఫోరమ్స్ ల ఆఫీసు భవనాలకు సంబంధించి ల్యాండ్ అలాట్ మెంట్ నిర్మాణం తదితర విషయాలపై సత్వరం ప్రొసెస్ చేయవలసిందిగా ఏకగ్రీవంగా ఆమోదించి తీర్మానించనైనది
8. 2025 సభ్యత్వ నమోదు కార్యక్రమం డిసెంబర్ లోపుగా పూర్తి స్థాయిలో చేయవలెనని ఏకగ్రీవంగా తీర్మానించనైనది.
9. సెంట్రల్ అసోసియేషన్ కు సంబంధించిన ఈ రోజు వరకు జరిగిన ఆర్థిక ఆర్థిక లావాదేవీలు, జమ, ఖర్చులు బ్యాంక్ స్టేట్ మెంట్ ఆధారంగా ఈ రోజు వరకు నిశితంగా పరిశీలించి, చదివి వినిపించినందున అన్నింటిని ఏకగ్రీవంగా ఆమోదించి తీర్మానించనైనది
పై తీర్మానాలను రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించనైనది.
ఈ కార్యవర్గ సమావేశంలో అసోసియేట్ అధ్యక్షులు: బి.శ్యామ్, కోశాధికారి, ఎం.ఉపేందర్ రెడ్డి , ఉపాధ్యక్షులు: ఏ. జగన్మోహన్ రావు, ఎస్. సహదేవ్, ఎం. రామకృష్ణ గౌడ్, ఎస్.నరహరి రావు, ప్రొ. జి. మల్లేశం, సెక్రటరీస్: ఏ పరమేశ్వర్ రెడ్డి 2 (శ్రీమతి శిరీష, కె. శ్రీనివాస్ రెడ్డి, డా.టి.హరికృష్ణ, పి శ్రీధర్, ఆర్గనైజింగ్ సెక్రటరీస్: కె. కిరణ్ కుమార్, వి. సురేశ్, పబ్లిసిటీ సెక్రెటరీ: అన్నెల శ్రీనివాస్, సంతోష్ కుమార్, ఆఫీస్ సెక్రెటరీస్ : ఆర్. శ్రీనివాస్ మూర్తి, టి.వి. ప్రసాద్, శ్రీమతి. కిరణ్మయి, కల్చరల్ సెక్రెటరీస్: ఆర్. కోటాజీ, రాజేష్ కుమార్, స్పోర్ట్స్ %౮% గేమ్స్ సెక్రెటరీస్ : బట్టు గోపి, గంప శ్రీనివాస్, కార్యనిర్వాహక సభ్యులు: పి.యాదగిరి, శ్రీమతి. పూనమ్, శ్రీమతి నవీన్ జ్యోతి, మొహమ్మద్ మొహియుద్దీన్, బత్తు శ్రీనివాస్, టి. లక్ష్మణ్ గౌడ్, మహిళా చైర్మన్: డా. జి. దీపారెడ్డి కన్వీనర్: శ్రీమతి, జె. సుజాత, కోశాధికారి: శ్రీమతి, శాంతి శ్రీ. మెదక్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు, ఏ. విఠల్, సి. హెచ్. నాగభూషణం మరియు 33 జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు డిపార్ట్మెంట్ ఫోరమ్స్ అధ్యక్ష కార్యదర్శులు మరియు మహిళా విభాగాల కార్యవర్గం తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రక్రియ తాత్కాలికంగా నిలిపివేత : కలెక్టర్ ప్రావీణ్య




సంగారెడ్డి జిల్లా స్టాపర్, అక్టోబర్ 11 ప్రజా రిపబ్లిక్ న్యూస్
సంగారెడ్డి జిల్లాలోకలెక్టర్ హైకోర్ట్ ఆదేశాల మేరకు జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియను తాత్కాలికంగా నిలిపివేసినట్లు కలెక్టర్ ప్రావీణ్య శుక్రవారం తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ.. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ నిలిపి వేస్తున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్ తదుపరి ఆదేశాల వరకు ఎన్నికల ప్రక్రియ నిలిపివేస్తున్నామన్నారు.

# కౌమార దశ పిల్లలకు సన్మార్గం చూపాలి



**అనంతపురం ఆత్మకూరు, అక్టోబర్ 10,(రిపబ్లిక్ న్యూస్):**
మండలంలోని 11 సచివాలయాల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శిలు, మహిళా పోలీసులు అంతర్జాతీయ బాలికా దినోత్సవం నిర్వహించారు, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం పాఠశాలలో "బాలికగా నాతోనే మార్పు" అనే అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్, ఐ.ఏ.ఎస్. ఆదేశాల మేరకు, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ అరుణకుమారి మార్గదర్శకత్వంలో, శిశు సంక్షేమ అధికారి (రూరల్) ఉమాశంకరమ్మ ఆధ్వర్యంలో జరిగింది. బాలికల ఆరోగ్యం, శుభ్రత, పోషణ ప్రాధాన్యతలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే హెల్త్ ఎడ్యుకేటర్లు కృష్ణారెడ్డి , ప్రితి ఏఎన్ఎం ఏఎన్ఎం, చైల్డ్‌లైన్ 1098 సిబ్బంధి ఇర్ఫాన్ , ప్రథమ్ జిల్లా సమన్వయకర్త, జి ఎం ఎస్ కె సభ్యులు అనురాధా, రేష్మా, ఆర్ డి టి కౌన్సిలర్ నారాయణమ్మ , ఐ సి డి ఎస్ సూపర్వైజర్లు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమంలో "నర్మదా" అనే బాల్యవివాహాలపై అవగాహన కల్పించే చిన్న సినిమా ప్రదర్శించబడింది. ఈ చిత్రంలో బాల్యవివాహాల దుష్పరిణామాలు, బాలికల విద్యా ప్రాధాన్యత, స్వీయ అభివృద్ధి, ఆత్మరక్షణ అంశాలపై స్పష్టమైన సందేశం అందించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్స్ శ్రీవాణి మాట్లాడుతూ "బాలికలు మన సమాజానికి పునాది. వారికి సమాన హక్కులు, రక్షణ, విద్య, ఆరోగ్యం అందించడమే మన కర్తవ్యం," అని గ్రామాల లో పిలుపునిచ్చారు. అలాగే జెండర్ ఈక్వాలిటీ , గుడ్ టచ్%-%బ్యాడ్ టచ్ అవగాహన, చైల్డ్ మ్యారేజ్ నివారణ, హైజిన్, సేఫ్టీ వంటి అంశాలపై విద్యార్థులకు వివరించారు. చైల్డ్‌లైన్ సిబ్బంధి ఇర్ఫాన్ మాట్లాడుతూ "బాలలు లేదా బాలికలు ఏదైనా కష్టంలో ఉన్నప్పుడు 1098, 100, 181 టోల్ ఫ్రీ నంబర్లకు ఫోన్ చేస్తే వెంటనే సహాయం అందించబడుతుంది," అని తెలిపారు. కార్యక్రమం ముగింపులో విద్యార్థుల నుండి ఫీడ్‌బ్యాక్ తీసుకోవడం జరిగింది. విద్యార్థులు ఇలాంటి కార్యక్రమాలు తమ ఆత్మవిశ్వాసం పెంపొందించడంతో పాటు, అవగాహనను పెంచుతున్నాయని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఐసిడిఎస్ సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది, మరియు స్థానిక మహిళా సంఘాలు పాల్గొన్నారు.

# ఘనంగా ఎస్ కే ఆర్ జన్మదిన వేడుకలు





**చౌడేపల్లి అక్టోబర్ 10 రిపబ్లిక్ న్యూస్** మండలంలోని పంచాయతీ కేంద్రం ఏ కొత్తకోటలో హరిహర హనుమదీశ్వర అయ్యప్ప సాయిరాం చారిటబుల్ ట్రస్ట్3 వ్యవస్థాపక అధ్యక్షుడు బోయకొండ మాజీ చైర్మన్ ఎస్.కె వెంకటరమణారెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ఏ కొత్తకోటలో నిర్మాణంలో ఉన్న పలు ఆలయాల ఆవరణంలో కూటమి పార్టీల నాయకులు సన్నిహితుల సమక్షంలో జన్మదిన వేడుకలు జరిగాయి భారీ కేక్ ను కట్ చేసి అందరికీ పంచి పెట్టారు ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఎస్.కె వెంకటరమణారెడ్డి ప్రసంగిస్తూ తన జీవితకాలం ఆలయాల పునర్నిర్మాణానికి ప్రజాసేవకు అంకితం చేస్తానని అన్నారు ఏ కొత్తకోటలో ఆలయాలతో పాటు పేద ప్రజల వివాహ మహోత్సవాలకు కళ్యాణ మండపాన్ని సైతం నిర్మిస్తున్నట్లు వివరించారు కళ్యాణ మండపంలో నిత్య అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తామన్నారు కూటమి ప్రభుత్వ హయాంలో శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు ఈ సందర్భంగా ఆయన బోయకొండ గంగమ్మ ఆశీస్సులు కోసం అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన సతీమణి మాజీ బోయకొండ చైర్మన్ రతీ దేవి సోమల మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాసులు నాయుడు, కూటమి పార్టీల నాయకులు జల్లి మనోహర ,ఏటవాకిలి సోమశేఖర్ రెడ్డి ,పుంగనూరు నియోజకవర్గ బిజెపి నాయకుడు అయుబ్ ఖాన్, వివిధ పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు, ఎస్కేఆర్ సన్నిహితులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలకు మీరు అందించిన సేవలు ఎనలేనివి

## -మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి



**శ్రీ సత్యసాయి పుట్టపర్తి, అక్టోబర్ 10,(రిపబ్లిక్ న్యూస్):**
ఏపీ మారిటైమ్ బోర్డు సీఈవో గా బదిలీపై వెళ్తున్న శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ గారిని శుక్రవారం మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. సత్యసాయి కలెక్టరేట్ లో జేసీ అభిషేక్ కుమార్ ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందించి శాలువాతో సన్మానించారు. సత్యసాయి జిల్లాకు జేసీ గా పనిచేసిన అభిషేక్ కుమార్ అత్యుత్తమ స్థాయిలో ప్రజలకు సేవలు అందించారని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కొనియాడారు. భవిష్యత్ లో సత్యసాయి జిల్లాకు అభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. మాజీ మంత్రి వెంట పుట్టపర్తి నియోజకవర్గం కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# జీఎస్టీ 2.0తో వస్త్ర పరిశ్రమలకు మరింత ప్రోత్సహం

## ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు

## జీఎస్టీతో పేద,మధ్య తరగతి వారికి ప్రతి నెల రూ. 15 వేల ఆదా -జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్




**అనంతపురం సంక్షేమం, అక్టోబర్ 10,(రిపబ్లిక్ న్యూస్):**
జీఎస్టీ 2.0తో వస్త్ర పరిశ్రమలకు మరింత ప్రోత్సహం లభిస్తుందని ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం రాయదుర్గం పట్టణంలోని శ్రీ సీతారామాంజనేయ కళ్యాణ మండపంలో సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్ లో భాగంగా కమర్షియల్ టాక్స్ డిపార్ట్మెంట్, కళ్యాణదుర్గం అసిస్టెంట్ కమీషనర్ సుజిత ఆధ్వర్యంలో నిర్వహించిన ఎలక్ట్రానిక్ వస్తువులు మరియు గృహోపకరణాల ప్రదర్శనకు ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్ లో భాగంగా రెడీమేడ్ గార్మెంట్స్ కి 5 శాతం రేట్ అఫ్ ట్యాక్స్ లో ఉంచడం ఒక వరంగా కొనియాడారు. ప్రజలకు మేలు చేయాలనే తపనతో తమ ఎన్డీఏ ప్రభుత్వం జీఎస్టీ సంస్కరణలను అమలు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన జీఎస్టీ 2.0 సంస్కరణలతో పేద, మధ్య తరగతి వారికి ప్రతి నెల రూ. 15 వేలు ఆదా అవుతుందన్నారు. చిన్న కుటీర పరిశ్రమలకు పెట్టుబడి భారం తగ్గుతోందన్నారు. సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్ పై అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నా మన్నారు. ఈ సందర్భంగా సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్ పై పోస్టర్లను విప్, కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిసిటీఓ సురేష్ కుమార్, తహసీల్దార్ నాగరాజు, ఎంపిడిఓ కొండన్న, మున్సిపల్ కమిషనర్ దివాకర్ రెడ్డి, మున్సిపల్ డిఈ బి.సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# "ఓట్ చోర్ - గద్ది చోడ్" సంతకాల సేకరణ

## యం.యం.డి.ఇమామ్



**అనంతపురం ప్రతినిధి, అక్టోబర్ 10,(రిపబ్లిక్ న్యూస్):**సేవ్ డెమోక్రసీ – సేవ్ ఇండియా నినాదంతో "ఓట్ చోర్ – గద్ది చోడ్" పై అన్ని వర్గాల ప్రజలకు అవగాహన కల్పిస్తూ సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఏఐసిసి, కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ గాంధీ , ఆంధ్రప్రదేశ్ ఏపిసిసి అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిలా రెడ్డి పిలుపు మేరకు అనంతపురం జిల్లా డిసిసి అధ్యక్షులు వై.మధుసూధన్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు ఏపీసీసీ (కేకేసి) రాష్ట్ర కార్యదర్శి యం.యం.డి.ఇమామ్ ఆధ్వర్యంలో శుక్రవారం అనంతపురం అర్బన్ నియోజక వర్గం నుండి శుక్రవారం సేవ్ డెమోక్రసీ, సేవ్ ఇండియా అని పిలుపునిస్తూ "ఓట్ చోర్ – గద్ది చోడ్" అనే నినాదంతో పలు చోట్ల నగరంలో ప్రజల నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ ద్వారా సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గత ఎన్నికలలో దేశవ్యాప్తంగా జరిగిన ఓటర్ల జాబితా అవకతవకలపై, కేంద్రంలో ఉన్న యన్.డి.ఏ వ్యవహరిస్తున్న తీరు పై రాహుల్ గాంధీ వెలుగులోకి తెచ్చిన పలు విషయాలను ప్రజలకు ఓట్ చోరి పై అవగాహన కల్పిస్తూ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంతకాల సేకరణ కార్యక్రమానికి అన్ని వర్గాల ప్రజలు మద్దతుగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మసీదుల వద్ద ప్రజల నుండి విశేష స్పందన లభించింది. అదేవిధంగా అర్బన్ నియోజక వర్గం నుండి 15వేల సంతకాలు, అనంతపురం జిల్లా వ్యాప్తంగా 1లక్ష సంతకాలు సేకరిస్తున్నట్లు తెలిపారు. దేశంలో ప్రజా స్వామ్యాన్ని నాశనం చేస్తూ ఫేక్ ఓట్లతో ఓట్ చోరి చేస్తూ మన జీవితాలతో ఆడుకుంటున్న (బిజెపి) కేంద్ర ప్రభుత్వానికి గెట్టిగా బుద్ధి చెప్పే విధంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంతకాల సేకరణ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు మద్దతుగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్



పార్టీ నాయకులు యన్.జాకీర్ హుస్సేన్, సుభహాన్, మహబూబ్ భాష, అబ్దుల్ రహ్మాన్, ఎస్.యం.భాష, సేక్షా, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేట్ పరం చేయడాన్ని నిరసిస్తూ...!

# నియోజకవర్గంలో కోటి సంతకాల సేకరణకు శ్రీకారం..!

## -మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి





**అనంతపురం రాప్తాడు, అక్టోబర్ 10,(రిపబ్లిక్ న్యూస్):**
పేదలకు ఉచిత వైద్యంతోపాటు ఏటా 5 వేలమంది పేద విద్యార్థులు ఉచితంగా వైద్యవిద్య పొందాలనే ఉద్దేశంతో గత ప్రభుత్వంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకొచ్చిన 17 మెడికల్ కళాశాలలను కూటమి ప్రభుత్వం ప్రైవేట్‌పరం చేయడాన్ని నిరసిస్తూ వైఎస్సార్‌సిపి అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన పిలుపులో భాగంగా శుక్రవారం సాయంత్రం అనంతపురం రూరల్ మండలం ఆకుతోటపల్లి గ్రామంలో రాప్తాడు నియోజకవర్గానికి సంబంధించిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మాజి ఎమ్మెల్యే, నియోజకవర్గం సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి తొలిసంతకం చేశారు. వైఎస్సార్‌సిపి హిందూపురం పార్లమెంట్ పరిశీలకులు రెడ్డిగారి రమేష్ కుమార్ రెడ్డి, రాప్తాడు నియోజకవర్గ పరిశీలకులు తాడిపత్రి రమేష్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. రమేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేసిన జగన్‌మోహన్‌రెడ్డిని కాదని చంద్రబాబును అధికారంలోకి తీసుకురావడం వల్ల రాష్ట్రంలో దృతరాష్ట్రుడి పాలన సాగిస్తున్నారన్నారు టీడీపీ ఎమ్మెల్యేలు విపరీతమైన ధనదాహంతో ఉన్నారనీ ఎక్కడ చూసినా అక్రమ వసూళ్లు, అరాచకాలు, దోపిడీ చేస్తున్నారు. 16 నెలల్లో ఇంత చెడ్డపేరు తెచ్చుకున్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం. ఇసుక రీచుల్లో విపరీతమై దోపిడీ జరుగుతోందన్నారు.

**మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ...**
సూపర్ సిక్స్‌తో పాటు 200 హామీలు ఇచ్చిన చంద్రబాబు కేవలం 2%-%3 పథకాలు పాక్షికంగా అమలు చేశారన్నారు. కళ్లు ఆర్పకుండా అపద్ధాలు చెప్పడంతో చంద్రబాబు తనకు తానే సాటి అని మరోమారు నిరూపించుకున్నాడు. మహిళలకు నెలకు రూ. 1500 ఇస్తానని చెప్పి ఇవ్వలేదనీ గత ప్రభుత్వంలో అమలు చేసిన అసరా, సున్నావడ్డీ పథకాలకు కూడా మంగళం పాడారన్నారు. నిరుద్యోగ యువతకు నెలకు రూ. 3 వేలు ఇస్తామన్న హామీ అమలు చేయలేదు కానీ 50 ఏళ్ల దాటిన బీసీ,ఎస్సీ,ఎస్టీ, మైనార్టీలకు పింఛన్లు ఇస్తామని చెప్పికూడా ఇవ్వలేదని ఎద్దేవాచేశారు. 175 నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జీలు దోచుకుంటున్నారన్నారు. ముఖ్యంగా రాప్తాడు ఎమ్మెల్యే ఆల్‌టైం రికార్డ్ సృష్టిస్తోంది. ఒక్క పాపంపేటలోనే 500 ఎకరాలకు పైగా శోత్రియం భూములను తన బంధువుల పేరుమీద అక్రమంగా జీపీఏ చేయించుకున్నారు. వేల కోట్ల దోపిడీకి సిద్ధం చేశారు. ఇప్పటికే 20 ఇళ్లను కూల్చేశారు. దీనిపై హైకోర్టు నుంచి స్టే తెచ్చాం. ప్రజలు వేసిన ఓటును వీరు లూఠీకి ఉపయోగించుకుంటున్నారు. హంద్రీనీవా కాలువకు లైనింగ్ వేయడం వల్ల నియోజకవర్గంలో 2 లక్షల ఎకరాల్లో భూగర్భజలాలు అడుగంటుతున్నాయి. రైతులు ఊళ్లు వదిలే పరిస్థితి నెలకొంది. పరిటాల సునీత ఇచ్చిన లేఖ వల్ల 50 వేల ఇళ్ల నిర్మాణాలు ఆగిపోయాయి. కురుబ మజ్జిగ లింగమయ్యను పరిటాల సునీత సోదరుడు, ఆయన కుమారులు హత్య చేశారు. ఆస్తి విషయంలో రాప్తాడులో నారాయణరెడ్డి దంపతులను హత్య చేశారు. జగనన్న రాకముందు కేవలం 11 ప్రభుత్వ మెడికల్ కళాశాలలుండేవి. జగనన్న వచ్చిన తర్వాత 17 కొత్త కళాశాలలను తీసుకొచ్చారు. పేదలకు ఉచితంగా కార్పొరేట్ వైద్యం అందించాలన్నది రాజశేఖర్‌రెడ్డి కల. ఆయనే ఆరోగ్యశ్రీ పథకానికి శ్రీకారం చుట్టారు. ఈ క్రమంలో ఏటా 5 వేలమంది పేద విద్యార్థులు ఉచితంగా వైద్యవిద్య చదువుకునే అవకాశాన్ని జగన్‌మోహన్‌రెడ్డి కల్పించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కొత్త మెడికల్ కళాశాలల నిర్మాణాలను ఆపేశారు. ఇప్పుడు ప్రైవేట్‌పరం చేసేందుకు పూనుకున్నారు. ప్రజలు పెద్ద ఎత్తున వ్యతిరేకించాల్సి ఉంది. ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ప్రతి ఒక్కరూ సంతకాలు చేయాలి. రానున్న రోజుల్లో పార్టీకి సంబంధించిన అన్ని అనుబంధ విభాగాలకు గ్రామకమిటీలు పూర్తి చేయాలి.

# నిలిపివేసిన ఎన్టీఆర్ వైద్యసేవలు వెంటనే పునరుద్దరించాలి

## పెండింగ్లో ఉన్న 3 వేల కోట్లు బకాయిలు విడుదల చేయాలి -జిల్లా కార్యదర్శి పాల్యం నారాయణస్వామి

## సిపిఐ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయం వద్ద ధర్నా







**అనంతపురం కలెక్టరేట్, అక్టోబర్ 10,(రిపబ్లిక్ న్యూస్):**
రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ ఆసుపత్రులలో నిలిచిపోయిన ఆరోగ్య సేవలను కొనసాగించి, ప్రైవేట్ ఆసుపత్రులలో ఆరోగ్యశ్రీ సంబంధించి పెండింగ్లో ఉన్న బకాయిలు విడుదల చేయాలని ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆర్డిఓ గారికి వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పాల్యం నారాయణస్వామి మాట్లాడుతూ పేద ప్రజలకు ఉచితంగా వైద్య సేవలందించే ఆరోగ్యశ్రీ పథకం విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందినీ మండిపడ్డారు. ఏడాది నుంచి బిల్లులు చెల్లించకపోవడంతో ఈ పథకం కింద వైద్య సేవలను ఎన్‌టిఆర్ వైద్యసేవల నెట్‌వర్క్ ఆస్పత్రులు శుక్రవారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా నిలిపివేస్తున్నామని ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చినా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని పేర్కొన్నారు. ఇప్పటికే వైద్య ఖర్చుల ధరలు భారీగా పెరిగాయని, ప్రభుత్వం పాత ధరలే ఇస్తోందని, నెలవారీ బిల్లులు సకాలంలో చెల్లించడం లేదని, దీంతో, ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎపి స్పెషాలిటీ ఆస్పత్రి అసోసియేషన్ (ఆషా) ఇదివరకే ప్రకటించింది. ప్రతి నెలా రూ.380 కోట్ల బిల్లులు అవుతున్నా ఏడాది నుంచి బకాయిలు పేరుకుపోయినా బకాయిల చెల్లింపు విషయంలో ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోలేదు. 2005 నుంచి రాష్ట్రంలో ఆరోగ్య శ్రీ పథకం అమలవుతోంది. ఎన్‌టిఆర్ వైద్యసేవల నెట్‌వర్క్ పరిధిలోని ఆస్పత్రుల ద్వారా 2,446 వైద్యసేవలు అందుతున్నాయి. చేసిన వైద్యానికి ప్రభుత్వం నుంచి డబ్బులు సక్రమంగా విడుదల కాకపోవడంతో అనేక ఆస్పత్రులు వైద్యసేవల నుంచి తప్పుకున్నాయి. జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రూ.5 లక్షలు ఉన్న వైద్య సేవల ఖర్చు పరిమితి ఉంది. టిడిపి కూటమి ప్రభుత్వం ఈ పరిమితిని రూ.25 లక్షలకు పెంచింది. ఇందులో రూ.2.50 లక్షల వరకు ఇన్సూరెన్స్ కంపెనీలు కవర్ చేస్తుండగా, రూ.25 లక్షల వరకు ఆరోగ్య ట్రస్ట్ ద్వారా ఇస్తుందని ప్రభుత్వం ప్రకటించింది. రాష్ట్రంలో ఎన్‌టిఆర్ వైద్యసేవలందిస్తున్న ఆస్పత్రులకు ప్రభుత్వం సమారు రూ.2,700 కోట్లు బకాయిలు ఉన్నట్లు సమాచారం. కరువుకు నిలయంగా పేరు పొందిన అనంత పురం జిల్లాలో ఎక్కువ సంఖ్యలో నిరుపేదలు,రైతులు, కార్మికులు ఈ పథకం నిలిపివేత తో ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు దాపురిస్తాయి. ఇప్పటికే ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సిబ్బంది కొరత, సౌకర్యాల లేమి, వైద్య పరికరాల కొరత, పడకల లేమి తో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ నేపథ్యలో ప్రయివేట్ నెట్వర్క్ ఆసుపత్రులను ఎక్కువ మంది ఆశ్రయించే పరిస్థితి వచ్చింది. కనుక తమరు వెంటనే జోక్యం చేసుకొని సమస్య పరిష్కారం అయ్యేంతవరకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి ప్రజల ప్రాణాలు కాపాడాలని డిమాండ్ చేశారు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్యశ్రీ అసోసియేషన్ సభ్యులతో మాట్లాడి వాటిని పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున,రాజారెడ్డి, నగర కార్యదర్శి శ్రీరాములు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రామకృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు లింగమయ్య, రమణ, రమేష్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి హనుమంత్ నాయుడు, కుల్లాయిస్వామి, నగర సహాయ కార్యదర్శి కృష్ణుడు, చాంద్ బాషా గాదిలింగ రాజు దుర్గాప్రసాద్ లక్ష్మీదేవి మంజునాథ్ శ్రీనివాసులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు